వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం 5, మే 2026 | 16 పేజీలు





అకాల వర్షాల పట్ల జిల్లా యంత్రాంగం

# అప్రమత్తంగా ఉండాలి..

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

ప్రతి రైతుకు న్యాయం జరిగేలా కలెక్టర్లు కృషి చేయాలి : పొంగులేటి

రవాణాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలి,

టార్పాలియన్లు, గన్ని సంచులు అందుబాటులో ఉంచాలి...

రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

క్రిటికల్ ప్రాంతాల్లో కలెక్టర్ లు పర్యటించాలి.

మిల్లర్లు రైతులను ఇబ్బంది పెట్టకుండా చూడాలి : మంత్రి దుద్దిళ్ల

2లో

## అధికారుల కనుసైగల్లోనే అక్రమ

# ఇసుక దందా..!



ప్రజాప్రతినిధుల అండదండలతో అక్రమ ఇసుక రవాణా..?

అడ్డుఅదుపు లేకుండా రెచ్చిపోతున్న ఇసుక బకాసురులు

ఆకేరువాగులో ఇసుకను తరలిస్తున్న అక్రమార్కులు

2లో

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లాలో ఇసుక మాఫియాకు అడ్డుఅదుపు లేకుండా పోతుంది. ఎన్ని ప్రభుత్వాలు మారినా అక్రమ ఇసుక రవాణా మాత్రం ఆగడం లేదు. స్వాత్తు ప్రజా ప్రతినిధుల అండదండలతోనే అక్రమ ఇసుక రవాణా జరుగడం విస్మయానికి గురిచేస్తుంది. అధికారుల కనుసైగల్లోనే అక్రమ ఇసుక దందా కొనసాగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు.















# అధికారుల కనుసైగల్లోనే అక్రమ ఇసుక దందా..!



### ప్రజాప్రతినిధుల అండదండలతో అక్రమ ఇసుక రవాణా..?
### అడ్డుఅదుపు లేకుండా రెచ్చిపోతున్న ఇసుక బకాసురులు
### ఆకేరువాగులో ఇసుకను తరలిస్తున్న అక్రమార్కులు



**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**
మహబూబాబాద్ జిల్లాలో ఇసుక మాఫియాకు అడ్డుఅదుపు లేకుండా పోతుంది. ఎన్ని ప్రభుత్వాలు మారినా అక్రమ ఇసుక రవాణా మాత్రం ఆగడం లేదు. సాక్షాత్తు ప్రజా ప్రతినిధుల అండదండలతోనే అక్రమ ఇసుక రవాణా జరుగడం విస్మయానికి గురిచేస్తుంది. అధికారుల కనుసైగల్లోనే అక్రమ ఇసుక దందా కొనసాగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. జిల్లాలోని చిన్నగూడూరు మండలం పరిధిలోని ఆకేరు వాగు, నర్సింహులపేట, నెల్లికుదురు, మరిపెడ, బయ్యారం, కేసముద్రం మండలాల జోరుగా అక్రమ ఇసుక రవాణా జరుగుతుంది. ప్రజలందరు నిద్రపోయాక రాత్రి సమయాల్లో అక్రమ ఇసుక దందా జోరుగా సాగుతుందని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.

**-సంబందిత అధికారుల చేతివాటం:**

అక్రమ ఇసుక రవాణాదారులు ఇసుక రవాణా సమయంలో తమను ఎవరు అడ్డుకోకుండా సంబందిత మండలాల, జిల్లా అధికారులకు కొంత ముట్టచెబుతున్నట్లు సమాచారం. అక్రమార్కులు నెలవారిగా ఒక్కో ట్రాక్టర్‌కు సుమారు రూ.6వేల నుండి 10వేల వరకు ముట్టచెబుతున్నట్లు గుసగుసలు వినబడుతున్నాయి. డబ్బులు ముట్టచెప్పని ట్రాక్టర్‌లను అదే రోజు పట్టుకొని సీజ్ చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అక్రమార్కుల నుండి సంబందిత అధికారులు సొమ్ము వసూలు చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని పలువురు చర్చించుకుంటున్నారు.

**-నర్సింహులపేట మండలంలో..**

జిల్లాలోని నర్సింహులపేట మండలంలోని కొములవంచ, రామన్నగూడెం, ముంగిమడుగు, కౌసల్యాదేవి పల్లి గ్రామాల ఇసుక ర్యాంపుల నుండి ప్రతి రోజు 30నుండి 40ట్రాక్టర్ల అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని ఒక్కో ట్రాక్టర్‌కు సుమారు 5 నుండి 6వేల వరకు విక్రయించి సొమ్ముచేసుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**-మరిపెడలో..**

మరిపెడ మండలంలోని తానంచెర్ల, మూలమర్రితండా, అజ్మీరతండా, రాంపురం, పీర్యతండా, ఉల్లెపల్లి గ్రామాల ర్యాంపుల నుండి రోజుకు 40నుండి50ట్రిప్పుల ట్రాక్టర్ల అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని ప్రజాప్రతినిధుల అండతోనే ఈ అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు.

**-చిన్నగూడూరులో..**

చిన్నగూడూరు మండల పరిధిలోని ఆకేరు వాగు నుండి అక్రమంగా ఇసుకను యదేచ్ఛగా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. మండలంలోని ఉగ్గంపల్లి, చిన్నగూడూరు, మన్నెగూడెం గ్రామాల్లోని ఇసుక ర్యాంపుల నుండి అక్రమంగా ఇసుకను త్రవ్వి రోజుకు 30 నుండి 40ట్రాక్టర్లలో అక్రమ ఇసుక రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**-కేసముద్రంలో..**

కేసముద్రం మండలంలోని అర్పణపల్లి, వెంకటగిరి, కాట్రపల్లి, గోప్యతండా గ్రామాల్లో ఉన్న ఇసుక ర్యాంపుల నుండి రోజుకు 20నుండి30 ట్రాక్టర్ల అక్రమ ఇసుక రవాణా చేసి సామాన్యుని జెబు గుల్ల చేస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు.

**-నెల్లికుదురులో..**

మండలంలోని బ్రహ్మణకొత్తపల్లి, మునిగలవీడు, మేచరాజుపల్లి గ్రామాల ర్యాంపుల నుండి ఇసుకను అక్రమంగా తరలించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని పలువురు అంటున్నారు. అధికారుల అండదండలతోనే ఇసుక రవాణా చేస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇసుక అక్రమార్కులతో ప్రజలు హడలెత్తిపోతున్నారు. రాత్రిళ్ల సమయంలో ట్రాక్టర్‌ల శబ్ధానికి నిద్ర కూడా పట్టడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ర్యాంపు నుండి ఇసుకను తరలించి దగ్గర ప్రాంతాల్లో డంప్‌లుగా ఏర్పాటు చేసుకొని రాత్రి సమయంలో వాటిని విక్రయిస్తున్నట్లు సమాచారం. అక్రమ ఇసుక రవాణా చేసే ట్రాక్టర్లు అతివేగంగా వెళ్తున్నాయని ఆ సమయంలో రోడ్డుమీదకు వస్తే మరల తిరిగే వెళ్లేది కష్టమేనని ప్రజలు బహిరంగంగానే చెబుతున్నారు. గతంలో అతివేగంగా ఇసుక ట్రాక్టర్లు వెల్లడంతో ప్రమాదాలు జరిగిన సంఘటనలు కూడా అనేకం ఉన్నాయి. కొన్నిచోట్ల మరణాలు సంభవించినట్లు చెబుతున్నారు. గతంలో ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అధికారుల అండతో అక్రమార్కులు యదేచ్ఛగా ఇసుకను తరలించి భారీమొత్తంలో సొమ్ముచేసుకున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. అదే అదునుగా చేసుకొని ప్రస్తుతం కూడా జిల్లా అంతటా అక్రమార్కులు ఇసుకను తరలిస్తున్నారు. జిల్లాలో ఇంతా జరుగుతున్నా సంబందిత జిల్లా అధికారులు మాత్రం నిమ్మకునీరెత్తనట్లు వ్యవహరించడం వెనుక ఆంతర్యం ఏంటని జిల్లా ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకోకపోతే జిల్లాలో ప్రభుత్వ ఆధాయానికి భారీగా గండికొట్టే అవకాశం ఉందని ప్రజలు అంటున్నారు.

## అకాల వర్షాల పట్ల జిల్లా యంత్రాంగం
# అప్రమత్తంగా ఉండాలి..

### రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి
### ప్రతి రైతుకు న్యాయం జరిగేలా కలెక్టర్లు కృషి చేయాలి
### పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..
### రవాణాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలి,
### టార్పాలియన్లు, గన్ని సంచులు అందుబాటులో ఉంచాలి...
### రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
### క్రిటికల్ ప్రాంతాల్లో కలెక్టర్ లు పర్యటించాలి.
### రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బంది పెట్టకుండా చూడాలి...
### రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు.
### ధాన్యం అధికంగా పండిందని అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలి..
### ఎస్సి, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్. ..
### ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మంత్రులు.




**భూపాలపల్లి టౌన్, మే 04, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియపై హైదరాబాద్ నుండి మంత్రులు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రిపొన్నం ప్రభాకర్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, క్రీడలు మరియు యువజన సర్వీసుల శాఖల మంత్రి వాకాటి శ్రీహరి, ఐటీ, పరిశ్రమలు శాఖల మంత్రి శ్రీధర్ బాబు, గృహ నిర్మాణం, రెవెన్యూ మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ, వృద్ధుల సంక్షేమ, మరియు ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖల మంత్రి అట్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాల ప్రభావంతో ధాన్యం తడిచే పరిస్థితులు ఏర్పడుతున్నందున రైతులు నష్టపోకుండా ముందస్తు జాగ్రత్తలు అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని సూచించారు. వాతావరణ సూచనలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, వర్ష సూచనలు ఉన్నప్పుడల్లా వెంటనే రైతులకు సమాచారం చేరవేయాలని అన్నారు. గ్రామ స్థాయి వరకు వ్యవసాయ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండి రైతులకు సమాచారం ఇచ్చి జాగ్రత్తలు పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా టార్పాలిన్లు, గన్నిలు, స్టాకు పాయింట్లు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వర్షం వచ్చే సూచనలు ఉన్నప్పుడు ధాన్యాన్ని సురక్షిత ప్రదేశాలకు తరలించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి గింజను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, చిట్టచివరి రైతు నుండి ధాన్యం కొనుగోలు జరిగేలా అధికారులు కృషి చేయాలని స్పష్టం చేశారు. గత 2 సంవత్సరాల కాలం నుండి ఎలాంటి ఇబ్బందులు రకుండా కోనుగోలు చేశామని, అలాగే ఈ సంవత్సరం కొనుగోలు చేయాలని తెలిపారు. రాబోయే నాలుగు రోజుల పాటు అకాల వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున ధాన్యం తడవకుండా అన్ని జిల్లాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం, మొక్కజొన్న సహా ప్రతి రైతు నుండి ధాన్యం కొనుగోలు చేసి రైతుకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. మే నెల ధాన్యం కొనుగోలుకు అత్యంత కీలకమని, అధికారులందరూ సమన్వయంతో ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ జిల్లాల కలెక్టర్లు ధాన్యం కొనుగోలు ప్రక్రియను అత్యంత బాధ్యతతో, సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. ఈ సీజన్‌లో గత రెండు సీజన్లతో పోలిస్తే అధికంగా ధాన్యం ఉత్పత్తి జరిగిందని, కొనుగోలు ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. అకాల వర్షాల నేపథ్యంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని, ప్రతి అంశాన్ని నిరంతరం సమీక్షిస్తూ పరిస్థితిని అదుపులో ఉంచాలని అన్నారు .కొనుగోలు కేంద్రాల్లో సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించేలా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే సంబంధిత ఇంచార్జి మంత్రులకు తెలియజేసి తక్షణ చర్యలు తీసుకునేలా చూడాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఎటువంటి ఆటంకాలు లేకుండా సజావుగా కొనసాగాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ధాన్యం రవాణాలో ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే స్పందించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా ముందస్తుగా చేయాలని ఆదేశించారు.మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని, టార్పాలిన్ల కొరత లేకుండా చూసుకోవాలని, రైస్ మిల్లర్లతో సమన్వయం పెంచాలని అన్నారు. గోదాములు లేదా మార్కెట్ యార్డ్ షెడ్స్ లో ధాన్యం తడవకుండా భద్రపరచాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఐడీఓసీ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, వరి మరియు మొక్కజొన్న కొనుగోళ్లు పూర్తి స్థాయిలో నిర్వహించాలని సూచించారు. కొనుగొలుకు సమగ్ర కార్యాచరణ తయారు చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు పూర్తైన 24 గంటల్లోపే ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని, ఎక్కడైనా సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, పౌర సరఫరాలు, సంస్థ, వ్యవసాయ, సహకార డిఆర్డీఓ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు...

## రైతు వారోత్సవాల్లో
# భాగంగా అవగాహన సదస్సు



**రాయపర్తి ప్రభాతవార్త మే 4**
రాయపర్తి మండలంలోనీ కాట్ర పల్లె లో రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రొఫెసర్ జయ శంకర్ అగ్రికల్చర్ యూని వర్సిటీ తెలంగాణ, మరియు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. డి. వీరన్న, శాస్త్రవేత్త, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, వరంగల్ రైతులకు యూరియా వినియోగం తగ్గింపు, నేల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. అవసరం మేరకు మాత్రమే రసాయనాలను వినియోగించడం ద్వారా పర్యావరణాన్ని రక్షించాల్సిన అవసరాన్ని వివరించారు. అలాగే పంటల మార్పిడి విధానం, సమతుల్య ఎరువుల వినియోగం, నీటి ఆదా పద్ధతుల గురించి రైతులకు సవివరంగా తెలియజేశారు. మార్కెట్‌కు అనుగుణంగా పంటల రకాల ఎంపిక చేసి అధిక ఆదాయం పొందే విధానాలపై సూచనలు ఇచ్చారు. వ్యవసాయంలో శాస్త్రీయ పద్ధతులను అనుసరించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని వివరించారు. సేంద్రీయ వ్యవసాయం వైపు రైతులు ఆలోచించాలి అని, అలాగే చీడపీడలను సమగ్ర పద్ధతుల ద్వారా నివారించాల్సిన అవసరాన్ని రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా గ్రామ సర్పంచ్, రాపాక పద్మ వ్యవసాయ కళాశాల విద్యార్థులు వినయ్, శివానంద, వ్యవసాయ విస్తరణ అధికారి పి. మనస్విని , ఏఎంసీ డైరెక్టర్ కాజామీయా , ఉప సర్పంచ్ మధు,మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని వ్యవసాయానికి సంబంధించిన వివిధ అంశాలపై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## ఆర్డీవో కార్యాలయంలో సౌకర్యవంతంగా ప్రజావాణి

### - చెట్లనీడ ప్రజలకు ఉపశమనం

*జనగామ, మే 4 ప్రభాతవార్త :*

మండుతున్న ఎండలతీవ్రత మధ్య కూడా జనగామ ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ప్రశాంతంగా, సజావుగా కొనసాగింది. కార్యాలయ ప్రాంగణంలో ఉన్న విస్తారమైన వృక్షసంపద ప్రజలకు సహజ శీతల వాతావరణాన్ని అందిస్తూ,





వేడిని తగ్గించేలా నిలిచింది. ప్రజావాణి సందర్భంగా వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలు చెట్లనీడలో సౌకర్యంగా కూర్చొని తమ వినతిపత్రాలు సిద్ధం చేసుకున్నారు. అధికారులు ప్రజలసమస్యలను ఓర్పుతో వింటూ, వాటి పరిష్కారానికి తగిన సూచనలు, చర్యలు తీసుకోవడం విశేషంగా నిలిచింది. ఎండల ప్రభావం ఉన్నప్పటికీ ప్రాంగణంలో చెట్లనీడ కారణంగా ప్రజలు ఎలాంటి అసౌకర్యం లేకుండా కార్యక్రమంలో పాల్గొన్నారు. కొందరు బెంచీలపై, మరికొందరు చెట్లచుట్టూ ఏర్పాటైన వేదికలపై కూర్చొని సౌకర్యంగా వేచిఉండడం కనిపించింది. ఈ సందర్భంగా ప్రజలుకూడా కార్యాలయ ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తంచేశారు. సహజ వాతావరణంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం అందరికీ అనుకూలంగా ఉండడంతో, అధికారులు తీసుకున్న ఏర్పాట్లు ప్రశంసలు అందుకున్నాయి. మొత్తంగా, మండుతున్న వేసవిఎండల మధ్య కూడా జనగామ ఆర్డీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించబడుతూ, ప్రజలకు చేరువగా పరిపాలన కొనసాగుతుందనడానికి ఇది నిదర్శనంగా నిలిచింది.

## మూడురాష్ట్రాలలో బీజేపీ ఘన విజయంపట్ల సంబరాలు

*జనగామ టౌన్, మే 4 ప్రభాతవార్త :*

బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భంగా జనగామ జిల్లాకేంద్రంలో జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో సోమవారం టపాకాయలు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. సంబరాల కార్యక్రమంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే వేది సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కూడా భారతీయ జనతాపార్టీ తప్పక అధికారం చేపడుతుందన్నారు. భారతీయ జనతాపార్టీకి బలమైన నాయకత్వం ఉన్నందున ప్రజలు భారతీయ జనతాపార్టీ పైన విశ్వాసంతో తెలంగాణలో అధికారం ఖాయం అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పేదవర్గాలకు అనేకమైన సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. దేశంలో కాంగ్రెస్‌పార్టీకి నూకలు చెల్లినాయని, ఏ ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీని రాహుల్ గాంధీని ప్రజలు చీదరించుకుంటున్నారని, తప్పకుండా తెలంగాణలో భారతీయ జనతా పార్టీదే అధికారం అని ఆశాభావం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉడుగుల రమేష్, సరికొండ విద్యాసాగర్‌రెడ్డి, లేగ రామ్మోహన్‌రెడ్డి, తోకల ఉమారాణి, ఐలోని అంజిరెడ్డి, భాగాల నవీన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు బొమ్మకంటి అనిల్, పెద్దోజు జగదీష్, గంటే ఉపేందర్, శశిధర్, గంధం రాములు, దూసరి శివకృష్ణ, తుడుముల అనిల్, శివ తదితరులు పాల్గొన్నారు.




## భూసార ఆరోగ్యం సుస్థిర వ్యవసాయానికి పునాది

### -మండల వ్యవసాయ అధికారి విక్రమ్ మనోహిత్

*తరిగొప్పుల, మే 4 ప్రభాతవార్త :*

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో రైతువారం సందర్భంగా మొదటిరోజు తరిగొప్పుల మండలంలోని రైతువేదికలలో మండల అగ్రికల్చర్ ఆఫీసర్ మనోహిత్ ఆయా క్లస్టర్ల ఏఈవోలు, సర్పంచ్‌ల ఆధ్వర్యంలో రైతులతో వ్యవసాయంలో అనుసరించవలసిన ముఖ్యఅంశాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ తక్కువ యూరియా వినియోగంతో రైతుసాగు ఖర్చులను తగ్గించుకోవడం,



భూసారాన్ని కాపాడుకొని సుస్థిర వ్యవసాయాన్ని పొందవచ్చని తెలిపారు. అలాగే అవసరమైన మేరకే రసాయనాలను వాడుకొని ప్రకృతిని సంరక్షించాలని తెలిపారు. సేంద్రీయ వ్యవసాయం ద్వారా ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తి సాధ్యమవుతుందన్నారు. సహజ సేంద్రీయ వ్యవసాయం నేర్చుకునే రైతులకు శిక్షణ అందజేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు అర్జుల జ్యోతిరెడ్డి, ఏరువా సుజాత, దండం శ్రీనివాస్, కావటి సుధాకర్, కుర్రె మల్లయ్య, సభావట్ అల్పతినాయక్, కొండ్ర తార, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

### - జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ప్రజావాణిలో వివిధ సమస్యలతో ప్రజలనుంచి వచ్చిన అర్జీలను పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపుకలెక్టర్ బెన్షాలోమ్ తోకలిసి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా 151అర్జీలను కలెక్టర్ స్వీకరిం



చారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందించి ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలుతీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి అర్జీల పరిష్కారంలో వేగంపెంచి త్వరితగతిన పూర్తిచేయాలని స్పష్టంచేశారు. ప్రజావాణి అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా మాట్లాడుతూ అన్నిశాఖల జిల్లా అధికారులు, వారిపరిధిలో ఉండే సిబ్బంది స్వీయగణన నమోదును చేపట్టాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో జెడ్పీ సిఈఓ రంగారావు, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, గృహనిర్మాణ శాఖ పీడీ మాతృనాయక్, డీఎంహెచ్‌ఓ మల్లికార్జునరావు, డీడబ్ల్యూఓ కోదండరాములు, వివిధ శాఖల జిల్లాఅధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## అక్రమంగా తరలిస్తున్న మూగజీవాల పట్టివేత

**వాహనం స్వాధీనం చేసు కొని కేసు నమోదు చేసిన పోలీసులు**

**అక్రమంగా పశువులను తరలిస్తే కఠిన చర్యలుఎస్సై మహేష్**

*ఏటూర్ నాగారం మే 4: ప్రభాతవార్త*



బొలెరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న పశువులను పట్టుకొని బొలెరో వాహనం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసిన సంఘట సోమవారం చోటు చేసుకుంది. ఎస్సై మహేష్ తెలిపిన వివరాల ప్రకారం సోమవారం ఉదయం ఆరు గంటల సమయంలో వాహనాల తనిఖీల్లో భాగంగా తమ సిబ్బంది ముల్లకట్ట బ్రిడ్జి సమీపంలో వాహనాలు తనిఖీలు చేయుచుండగా ఏటూర్ నాగారం వైపు అనుమానాస్పదంగా వస్తున్న బొలోరో వాహనం టీఎస్ 24 టి 9408 నెంబర్ గల వాహనంలో 15 పశువులను ఒకదానిపై ఒకటి దీనంగా కట్టివేసి ఎలాంటి రహదారి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా తరలిస్తుండడంతో వాహనాన్ని స్వాధీనం చేసుకొని డ్రైవర్ ముద్దేరబోయిన అశోక్, మరియు పశువుల ఓనర్ గుగులోత్ బాలాజీ లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఎవరైనా పశువులను అక్రమంగా తరలిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని ఎస్సై మహేష్ ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సంపత్, కానిస్టేబుళ్ల ధ్రువ, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం డీ :ఒకరు మృతి

*భీమదేవరపల్లి: మే 4 (ప్రభాతవార్త)*

వాకింగ్ చేస్తున్న వ్యక్తిని గుర్తు తెలియని వాహనం వెనుక నుండి ఢీకొన్న ఘటన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరులో చోటుచేసుకుంది. ముల్కనూర్ ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం ముల్కనూర్ గ్రామానికి చెందిన గంప రమేష్ (56) వృత్తి కిరాణా షాప్ అతను ముల్కనూర్ నుండి కొత్తపల్లి హైవే మీదుగా ఉదయం ఐదు గంటల సమయంలో వాకింగ్ చేస్తూ ఉండగా వెనుక నుండి గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో రమేష్ తలకి గాయం కాళ్లు చేతులు విరిగి అక్కడికక్కడే మృతి చెందాడని తన కొడుకు గంప రోహిత్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముల్కనూర్ ఎస్సై రాజు తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో విషయఛాయలు నెలకొన్నాయి.

## కుంటలోపడి వృద్ధురాలు మృతి

*కొడకండ్ల, మే 4 ప్రభాతవార్త :*

కొడకండ్ల మండలకేంద్రంలో కుంటలోపడి వృద్ధురాలు మృతి చెందిన సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. స్థానిక ఎస్ఐ చింతా రాజు తెలిపిన కథనం ప్రకారం... మండలకేంద్రానికి చెందిన అనంతోజు గోవిందమ్మ (70) బహిర్భూమికి అని ఇంట్లో నుండి ఆదివారంరాత్రి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఎంతసేపైనా రాకపోవడంతో రాత్రంతా కుటుంబ సభ్యులు వెతికారు. సోమవారం ఉదయం మాలకుంటవద్ద వృద్ధురాలి మృతదేహం పడిఉందని స్థానికులు కుటుంబ సభ్యులకు తెలియ జేయడంతో వారు వెళ్లి చూడగా నీటిలోపడి మృతి చెందింది అనంతోజు గోవిందమ్మగా గుర్తించారు. వృద్ధురాలు మృతిపై ఎలాంటి అనుమానం లేదని కుటుంబ సభ్యులు తెలిపినట్లు ఎస్ఐ తెలిపారు. మృతురాలి కూతురు దురుసోజు జ్యోతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి పంచనామా నిర్వహించి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## పూటికతీత పనులు ప్రారంభించిన సర్పంచ్ ఎలేంద్ర

*దేవరుప్పుల, మే 4 ప్రభాతవార్త :*

దేవరుప్పుల మండలంలోని సీతారాంపురంలో గ్రామీణ ఉపాధిహామీ పనుల్లో భాగంగా సోమవారం గ్రామసర్పంచ్ బస్వ ఎలేంద్ర చెరువు పూటికతీత పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఉపాధిహామీ కూలీలద్వారా కేంద్రప్రభుత్వం రైతుసంక్షేమం కోసం పూడికతీత పనులు చేపట్టిందన్నారు. ట్రాక్టర్ల సహాయంతో కానీ, ఎద్దుల బండ్లతోకానీ మట్టిని రైతులు తమపంట పొలాలకు వాడుకోవచ్చు అన్నారు. రైతులు చెరువుమట్టిని పంట పొలాల్లో పోసుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బస్వ వెంకన్న, ఫీల్డ్ అసిస్టెంట్ బస్వశ్రీను, రైతులు, ఉపాధికూలీలు పాల్గొన్నారు.






## సరస్వతి అంత్య పుష్కరాలకు వన్ వే....!

**భక్తుల భద్రతకే మొదటి ప్రాధాన్యత**

**పుష్కరాలకు 2500 పోలీసులతో బందోబస్తు**

**250 ఎకరాల్లో పార్కింగ్ స్థలాలు ఏర్పాటు**

**కాళేశ్వరం పోలీస్ స్టేషన్ లో**

**జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ సమీక్షా**

**కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి పర్యవేక్షణ..**

మహాదేవపూర్, మే 4, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం మే 21 నుండి జూన్ 1 వరకు కాళేశ్వరంలో నిర్వహించనున్న సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా భద్రతా ఏర్పాట్లపై కాళేశ్వరం పోలీస్ స్టేషన్ లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, అదనపు ఎస్పీ నరేష్ కుమార్, కాటారం డిఎస్పి సూర్య నారాయణతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. మే 21 నుండి జూన్ 1 వరకు నిర్వహించనున్న సరస్వతి అంత్య పుష్కరాల నేపథ్యంలో, ఘాట్‌ల వద్ద భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని, సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని, కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నియంత్రించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పుష్కరాల నిర్వహణ కోసం సుమారు 2500 మంది పోలీసు సిబ్బందిని వినియోగించనున్నట్లు తెలిపారు.

**250 ఎకరాల్లో పార్కింగ్ స్థలాలు ఏర్పాటు...**

వాహనాల పార్కింగ్ కోసం సుమారు 250 ఎకరాల్లో పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో పార్కింగ్ స్థలాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. వన్‌వే ట్రాఫిక్ అమలు చేయడం ద్వారా రద్దీని తగ్గించే చర్యలు చేపడుతు న్నామని అన్నారు. హైదరాబాద్, వరంగల్, ఖమ్మం ప్రాంతాల నుండి పుష్కరాలకు వచ్చే వాహన దారులు బస్వాపూర్ నుండి రుద్రారం కొయ్యూరు గంగారం అన్నారం మీదుగా కాళేశ్వరం చేరుకోవాలని సూచించారు. అదేవిధంగా భక్తులకు సులభంగా రాకపోకలు జరిగేలా రహదారుల అభివృద్ధి, తాగునీటి సదుపాయాలు చేపడుతున్నామని, భక్తుల భద్రత దృష్ట్యా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు.



**భక్తులకు అత్యవసర వైద్య సదుపాయాలు...**

సరస్వతి అంత్య పుష్కరాలలో భక్తులకు అత్యవసర సేవలు, వైద్య సదుపాయాలు, లైటింగ్, శానిటేషన్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పుష్కరాలను విజయవంతం చేయాలని ఎస్పీ పేర్కొన్నారు.కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, మహాదేవపూర్, కాటారం సీఐలు వెంకటేశ్వర్లు, నాగార్జున రావు, కాళేశ్వరం, మహాదేవపూర్, మహాముత్తారం, పలిమెల, కొయ్యూరు ఎస్సై లు గన్ రెడ్డి తమాషా రెడ్డి, పవన్ కుమార్, మహేందర్ కుమార్, జే. రమేష్, వడ్లకొండ నరేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పలిమెల మండలంలో రైతు వారోత్సవాలు

**వేసవి దుక్కులు, సాయిల్ హెల్త్**

**కార్డులతో పెట్టుబడి తగ్గింపు**

**మండల వ్యవసాయాధికారి ఎ. సంపత్**

**పలిమెల, మే 04, ప్రభాత వార్త :**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పలిమెల మండలంలో రైతు వారోత్సవాలను మే 04 నుంచి మే 09 వరకు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వారోత్సవాల మొదటి రోజైన మే 04వ తేదీన పలిమెల గ్రామం నందు నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ జవ్వాజి పుష్పలత, మండల వ్యవసాయాధికారి ఎ. సంపత్ పాల్గొని రైతులకు కీలక సూచనలు చేశారు.

**పెట్టుబడి తగ్గింపు, ఆదాయం పెంపే లక్ష్యం.......**

ఈ సందర్భంగా మాట్లాడిన ఎ. సంపత్,



వేసవి దుక్కులు, సాయిల్ హెల్త్ కార్డుల వినియోగం, సమగ్ర పోషక నిర్వహణ, 4 ఆర్ సూత్రం వంటి శాస్త్రీయ పద్ధతులను రైతులు ఆచరించాలని సూచించారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడడం ద్వారా అనవసర పెట్టుబడిని తగ్గించుకోవడంతోపాటు పంట దిగుబడిని, ఆదాయాన్ని గణనీయంగా పెంచుకోవచ్చని ఆయన తెలిపారు.

**మొదటి రోజు కార్యక్రమ వివరాలు.....**

రైతు వారోత్సవాల మొదటి రోజు రైతులకు భూమి సార పరీక్షల ప్రాధాన్యతను వివరించి సాయిల్ హెల్త్ కార్డులను అందజేశారు. అలాగే 4 ఆర్ సూత్రం అంటే సరైన ఎరువు, సరైన సమయం, సరైన మోతాదు, సరైన విధానం ద్వారా ఎరువుల వినియోగాన్ని నియంత్రించి దిగుబడిని పెంచే విధానాలపై అవగాహన కల్పించారు. వేసవి దుక్కులు దున్నడం వల్ల నేలలోని తెగుళ్ళు, కలుపు మొక్కల నివారణ సాధ్యమవుతుందని, నేల సారం మెరుగుపడుతుందని వ్యవసాయాధికారి వివరించారు.

**సమగ్ర పోషక నిర్వహణపై అవగాహన......**

పంటలకు అవసరమైన పోషకాలను సరైన నిష్పత్తిలో అందించే సమగ్ర పోషక నిర్వహణ పద్ధతులు, నాణ్యమైన విత్తనాల ఎంపిక, బీజశుద్ధి ప్రాముఖ్యతపై కూడా రైతులకు వివరించారు. తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, తినివీ జి. శరత్ , గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పంకెనలో రామాలయానికి భూదానం

**పట్టా భూమిని విరాళంగా అందించిన**

**రామక్క-మల్లయ్య దంపతులు**

**పలిమెల, మే 04, ప్రభాత వార్త :**

ధర్మ సంరక్షణ, గ్రామీణ అభివృద్ధి అనే మహా సంకల్పంతో పలిమెల మండలం పంకెన గ్రామానికి చెందిన బొచ్చు రామక్కమల్లయ్య దంపతులు రామాలయ నిర్మాణం కోసం 4 గుంటల విలువైన పట్టా భూమిని ఉదారంగా విరాళంగా అందించి ఆదర్శంగా నిలిచారు. వ్యక్తిగత స్వార్థం కంటే సమాజ సేవ, ధార్మిక చింతన గొప్పదని చాటి చెప్పిన ఈ దంపతుల దానగుణం గ్రామ ప్రజల హృదయాలను కదిలించింది.

**దాతల సేవ గ్రామానికి ఆదర్శం.....**

బొచ్చు రామక్కమల్లయ్య దంపతుల ఈ మహా భూదానం పంకెన గ్రామానికి ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిపోనుంది. స్వార్థరహితంగా, నిస్వార్థంగా గ్రామ ఆధ్యాత్మిక అభివృద్ధి కోసం తమ సొంత భూమిని దానం చేయడం నిజంగా అభినందనీయమని గ్రామ పెద్దలు కొనియాడారు. వారి ఈ త్యాగం భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని, ఇలాంటి దాతలు ఉన్నందువల్లనే మన సంస్కృతి, సంప్రదాయాలు సజీవంగా ఉన్నాయని



ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

**దాతలకు కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్, ప్రజాప్రతినిధులు......**

ఈ సందర్భంగా సర్పంచ్ పాగె వైకుంఠం మాట్లాడుతూ, "గ్రామ అభివృద్ధి కోసం బొచ్చు రామక్కమల్లయ్య దంపతులు చేసిన ఈ మహా దానం మరువలేనిది. వారి సేవా భావం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుంది. గ్రామ ప్రజల తరఫున దాతలకు హృదయపూర్వక కృతజ్ఞతలు" అని పేర్కొన్నారు.జిల్లా కాంగ్రెస్ నాయకులు మధుసూదన్ రావు మాట్లాడుతూ, "బొచ్చు రామక్కమల్లయ్య దంపతుల దానగుణం, త్యాగం పంకెన గ్రామానికి వరంగా మారింది. రామాలయ నిర్మాణంతో గ్రామం ఆధ్యాత్మిక కేంద్రంగా వెలుగొందడంతో పాటు ప్రజల్లో ఐక్యత పెరుగుతుంది" అని అన్నారు. ఇతర ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచులు కూడా దాతలను అభినందించి, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**ఆలయ కమిటీ పేరిట రిజిస్ట్రేషన్.....**

ఆలయ నిర్మాణం పారదర్శకంగా, క్రమబద్ధంగా జరిగేలా త్వరలోనే ఆలయ నిర్మాణ కమిటీని ఏర్పాటు చేసి, ఆ కమిటీ పేరిటనే ఈ భూమిని అధికారికంగా రిజిస్ట్రేషన్ చేయిస్తామని దాత దంపతులు ప్రకటించారు. ఆలయ నిర్మాణం పూర్తయ్యే వరకు ఆర్థికంగా, మానసికంగా తమ సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని వారు భరోసా ఇచ్చారు.

**వేద మంత్రాల మధ్య భూమి పూజ......**

ఆలయ నిర్మాణానికి శుభ ముహూర్తంగా ఈరోజు సర్పంచ్ పాగె వైకుంఠం ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. పూజారులు గణేష్ చారి, రాజేష్ చారి, ముక్తేశ్వర్ చారి వేద మంత్రోచ్చారణల మధ్య పవిత్రంగా పూజా కార్యక్రమాన్ని జరిపించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో బొచ్చు రామక్కమల్లయ్య దంపతులకుమారుడు బొచ్చు సమ్మయ్య, వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని దాతలను అభినందించారు. రామాలయ నిర్మాణంతో పంకెన గ్రామం ఆధ్యాత్మిక కేంద్రంగా వెలుగొందుతుందని, ఇది గ్రామ ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రతాపగిరి అభివృద్ధికి రూ. 15 లక్షల సిఆర్ఆర్ నిధులు

**మంత్రి శ్రీధర్ బాబుకు సర్పంచ్**

**వెంకటేశ్వర రావు కృతజ్ఞతలు**

**గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీ**

**పనులకు నిధుల వినియోగం**

**సహకరించిన మంత్రికి ప్రత్యేక**

**ధన్యవాదాలు తెలిపిన వూర**

**వెంకటేశ్వరరావు**

కాటారం, మే 4, ప్రభాతవార్త

మండలంలోని ప్రతాపగిరి గ్రామ పంచాయతీ అభివృద్ధికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు భారీగా నిధులను మంజూరు చేశారు. గ్రామంలో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించేందుకు రూ. 15 లక్షల సిఆర్ఆర్ నిధులను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిధుల మంజూరుపై ప్రతాపగిరి గ్రామ సర్పంచ్ వూర వెంకటేశ్వరరావు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో అంతర్గత రహదారుల నిర్మాణం,



డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచడం వంటి పనులకు ఈ నిధులను వెచ్చించను న్నట్లు పేర్కొన్నారు. వెనుకబడిన గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు మంత్రి శ్రీధర్ బాబు నిరంతరం శ్రమిస్తున్నారని, ప్రతాపగిరిపై ప్రత్యేక మమకారంతో నిధులు కేటాయించడం శుభపరిణామమని ఆయన కొనియాడారు. మంత్రి సహకారంతో రాబోయే రోజుల్లో గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని సర్పంచ్ ధీమా వ్యక్తం చేశారు.

## ఎల్లాయిగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

చెన్నారావుపేట, మే 4, ప్రభాతవార్త



మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభమైంది. చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ ఉపసర్పంచ్ పానుగంటి కొమురయ్య కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బాషబోయిన రమేష్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల ప్రయోజనాల కోసమే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలన్నారు. మధ్య దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. సొసైటి సిబ్బంది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల వద్ద మౌలిక వసతులు అందుబాటులో ఉంచాలి

**-జిల్లా అధికారి పద్మజ**

చెన్నారావుపేట, మే 4, ప్రభాతవార్త

ఉపాధిహామి పనులు జరిగే చోట కనీస వసతులు అందుబాటులో ఉంచాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిని పద్మజ అన్నారు. ఈ మేరకు మండలంలోని ఉప్పరపల్లి గ్రామాన్ని సోమవారం సందర్శించి జరుగుతున్న ఉపాధి పనులు ఎలా చేస్తున్నారో స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారిని వారికి పలు సలహాలు సూచనలు అందించారు. ముఖ్యంగా త్రాగునీటి సౌకర్యం ఎండ తీవ్రత కోసం టెంట్లు వేయాలన్నారు. అలాగే ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. కూలీలకు ఇబ్బందులు లేకుండా చూడటం మన బాధ్యతన్నారు. కాగా ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ కృషితో కూలీలకు 150 రోజుల హాజరు శాతం కల్పించడం పట్ల సంతోషం వ్యక్తం చేసి ఫీల్డ్ అసిస్టెంట్‌ను సన్మానించారు. అలాగే జిల్లా అధికారిని సైతం వారు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో వెంకట శివానంద్, గ్రామ సర్పంచ్ అనిత, ఈసీ కిషోర్, కార్యదర్శి ఖలీల్, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ తదితరులు ఉన్నారు.

## తిమ్మంపేట అంగన్‌వాడి కేంద్రంలో చిన్నపిల్లలకు వైద్య పరీక్షలు

దుగ్గొండి, మే 4, ప్రభాతవార్త



మండలంలోని తిమ్మంపేట అంగన్‌వాడి కేంద్రంలో సోమవారం బాలభరోసా ఆరోగ్య పరీక్షలు ఆర్‌బిఎస్‌కే ఆధ్వర్యంలో డా.గుండ రవీందర్ చిన్నపిల్లలకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వేసవిలో చిన్నపిల్లలకు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తెల్లటి దుస్తులు వేయించాలన్నారు. చల్లటి నీరు త్రాగించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం దివ్య, ఫార్మసిస్టు అన్నపూర్ణ, అంగన్‌వాడీ టీచర్ సోమ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## మక్కజొన్న రైతుల ధర్నా

నెక్కొండ, మే 4, ప్రభాతవార్త



మండల కేంద్రంలో మక్కజొన్న రైతులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఆదివారం పడిన వర్షానికి రైతులు మార్కెట్ ముందుకు వచ్చి ధర్నా చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం స్పష్టత లేదని, ఒకవైపు అకాల వర్షల ముప్పు పొంచి ఉన్న ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరైంది కాదన్నారు. వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాల వారు డిమాండ్ చేశారు. రైతులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# నాగరాజుపల్లి గ్రామంలో రైతుముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం

నల్లబెల్లి, మే 4, ప్రభాతవార్త



నల్లబెల్లి మండలంలోని నాగరాజుపల్లి గ్రామంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, వరంగల్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం, కీలక అంశాలు వ్యవసాయంలో యూరియా వాడకాన్ని తగ్గించాలని, సాగు ఖర్చు తగ్గించుకొని నేల ఆరోగ్యాన్ని కాపాడాలని ,ఒకే పంటపై ఆధారపడకుండా పంట మార్పిడి పాటించి సుస్థిర ఆదాయం పొందాలని, రసాయనం మందులకు ఎక్కువగా వినియోగించకుండా అవసరం మేరకే వాడి ప్రకృతిని కాపాడాలని, సాగునీటిని ఆదా చేసుకోవాలని, సేంద్రియ వ్యవసాయం అవలంబించాలని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వరంగల్ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఆర్. శ్రవణ్ కుమార్ రైతులకు సూచించారు. బయోటెక్నాలజీ శాస్త్రవేత్త డాక్టర్ వై. హరి మార్కెట్లో గిరాకీ ఉన్న వరి రకాలు వాటి లక్షణాల గురించి వివరించారు. మండల వ్యవసాయ అధికారి రజిత, వ్యవసాయ శాఖ ద్వారా అందించే వివిధ పథకాలు మొదలగు అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లలిత, ఉప సర్పంచ్ శోభన, పంచాయతీ సెక్రెటరీ విష్ణు, అభ్యుదయ రైతులు రైతులు వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులు భూసార పరీక్షలు చేసుకోవాలి

నల్లబెల్లి, మే 4, ప్రభాతవార్త



రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలని వ్యవసాయ అధికారి బి.రజిత అన్నారు. సోమవారం నల్లబెల్లి మండలంలోని నల్లబెల్లి,నారక్కపేట, కన్నారావుపేట, ముచ్చింపుల, మేడిపల్లి రైతు వేదికలలో 99 రోజుల ప్రజా పాలనలో భాగంగా రైతు వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూసార పరీక్ష కార్డులు రైతులకు అందజేశారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులతో నేల పరిరక్షణ ప్రమాణం చేయించారు. రైతులకు వానకాలంలో సాగు యాజమాన్య పద్ధతులు, వరి లో వంగడాలు, ఆయిల్ పామ్ విస్తరణ తదితర అంశాల పై రైతులకు అవగాహన కల్పించారు. . ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి బి.రజిత, ఏఈఓ లు విశ్వ భాను, శివ, శ్రీకాంత్, మహేందర్, వినూష, రైతులు పాల్గొన్నారు.

## నూతన వదూవరులను ఆశీర్వదించిన సర్పంచ్

దుగ్గొండి, మే 4, ప్రభాతవార్త



మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన ఇనుగాల లక్ష్మి దంపతుల కుమార్తె ప్రహల్య ప్రేమ్‌కుమార్ వివాహానికి సోమవారం స్థానిక సర్పంచ్ పెండ్యాల రాజు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి అక్షింతలు వేశారు. రూ.10116 అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి అశోక్, మంద నర్సయ్య, గోవిందు కల్పన రాజు, గోవిందు రవీందర్, రమేష్, మాదాసి బాబు తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌గౌడ్‌కు నివాళ్లర్పించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

నర్సంపేట, మే 4, ప్రభాతవార్త



ఆర్టీసీ కార్మికుడు కోలా శంకర్ గౌడ్ ఇటీవలే మృతిచెందగా వారి దశాదిన కర్మ కార్యక్రమానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడినడ హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ తక్కలపల్లి రవీందర్ రావు, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి నారాయణ గౌడ్, మాజీ ఎంపిటిసి రాంప్రసాద్, బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, కౌన్సిలర్ మండల శ్రీనివాస్, కంటెస్టెంట్ కౌన్సిలర్ మోతే తిరుపతిరెడ్డి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గోవుల అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలి

**గార్ల బయ్యారం సీఐ రవీందర్**

బయ్యారం, ప్రభాతవార్త, మే 4




గోవుల అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం, వ్యక్తిగత దాడులకు పాల్పడడం చట్టరీత్యా నేరమని గార్ల బయ్యారం సీఐ రవీందర్ అన్నారు. పశువుల రవాణాకు సంబంధించిన నిబంధనలు, చట్టపరమైన అంశాలపై గో రక్షణ కమిటీతో బయ్యారం సర్కిల్ కార్యాలయంలో సమావేశం నిర్వహంచారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ...గో రక్షకుల పేరుతో చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోని దాడులు చేయడం, వాహనాలను ధ్వంసం చేయడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు వుంటాయని అన్నారు. పశువుల అక్రమ రవాణాను గమనిస్తే, వెంటనే బయ్యారం ఎస్ఐ, సీఐలకు, డయల్ 100 కు సమాచారం అందించి సహకరించాలన్నారు. ఇప్పటికే జిల్లా సరిహద్దులో నామాలపాడు వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పశువుల అక్రమ రవాణాను నిరోధించి, పట్టుబడిన పశువులను దగ్గరలోని గోశాలలకు తరలించడం జరుగుతుందన్నారు. పశువుల రవాణాదారులు అందరూ పశువైద్యుల నుండి చెల్లుబాటు అయ్యే ధృవపత్రాలు, అధికారిక రవాణా రసీదులను కలిగి ఉండాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తును పటిష్టం చేస్తామన్నారు. ఎస్ఐ ప్రశాంత్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న ఐకెపి సెంటర్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్

మరిపెడ, మే 4:(ప్రభాత వార్త);

మరిపెడ మండలం బురాన్ పురం గ్రామంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ సోమవారం సందర్శించి విస్తృతంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో జరుగుతున్న మొక్కజొన్న కొనుగోలు విధానాన్ని పూర్తిగా పరిశీలించిన ఆయన, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కొనుగోలు ప్రక్రియలో ఉన్న లోపాలు, సవాళ్లపై అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, సూచనలు తెలుసుకున్నారు. తూకం విధానం, చెల్లింపుల ఆలస్యం, నిల్వ సౌకర్యాలు, రవాణా వంటి అంశాలపై రైతుల అభిప్రాయాలను సేకరించారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించిన ఎమ్మెల్యే, కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా మరియు పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. రైతులకు న్యాయమైన ధరలు అందేలా ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. రైతు సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారి పంటకు తగిన మద్దతు ప్రభుత్వం అందిస్తుందని హామీ ఇచ్చారు. రైతుల కష్టానికి తగిన గౌరవం లభించేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

.వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అధికారుల ఆదేశించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి.





**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త, మే 4:** పిపిసి కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. మంత్రులు వాకాటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ములుగు కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ సి.హెచ్. మహేందర్ పాల్గొన్నారు. రాష్ట్రంలో పిపిసి కేంద్రాలకు 21.34 లక్షల మెట్రిక్ టన్నుల వరి రాగా, ఇప్పటి వరకు 13.32 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసినట్లు తెలిపారు. మిగిలిన వరిని తక్షణమే కొనుగోలు చేయాలని, హమాలి, రవాణా ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండేలా చూడాలని సూచించారు. వర్షాలకు తడిసిన వరిని వెంటనే కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు.రైతులకు వాతావరణ హెచ్చరికలు అందించడంతో పాటు టార్పాలిన్లు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. పిపిసి కేంద్రాల్లో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీడ సౌకర్యాలు కల్పించి ఉదయం, సాయంత్రం వేళల్లో కొనుగోళ్లు వేగవంతం చేయాలని సూచించారు. మెరుపులు, వానల సమయంలో జాగ్రత్తలు పాటించాలని హెచ్చరించారు. అనంతరం అదనపు కలెక్టర్ మహేందర్ అధికారులతో సమీక్ష నిర్వహించి ఎఫ్ఏక్యూ వరి లిఫ్టింగ్ వేగవంతం చేయాలని ఆదేశించారు. రైతులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా చూడాలని, గన్నీ బ్యాగుల కొరత లేకుండా నిల్వలు ఉంచాలని సూచించారు. హమాలీల సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో సివిల్ సప్లై అధికారి ఫైజల్ హుస్సేన్, డీఆర్డీఓ చంద్రశేఖర్, డీఎం కృష్ణవేణి, అడిషనల్ డీఆర్డీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాల అప్రమత్తతపై అవగాహన కార్యక్రమం

.వెంకటాపురం ప్రభాత వార్త,







వెంకటాపురం మండలం, మరికాల గ్రామపంచాయతీలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ భద్రత ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుర్సం కన్నయ్య, ఉపసర్పంచ్ బాలసాని రాములు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలోని విద్యుత్ సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఉమారావు మాట్లాడుతూ, నాణ్యమైన వైర్లు, ఐఎస్ఐ ప్రమాణం కలిగిన పరికరాలు వినియోగించాలని సూచించారు.పొలాల వద్ద తెగిపోయిన విద్యుత్ తీగలు కనిపించిన వెంటనే సమాచారం ఇవ్వాలని, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద స్వయంగా మరమ్మత్తులు చేయవద్దని హెచ్చరించారు. విద్యుత్ అంతరాయాల సమయంలో ప్రజలు జోక్యం చేసుకోకుండా అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ హనుమాన్ దాస్, లైన్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్, అసిస్టెంట్ లైన్‌మెన్లు పాషా, ఫరీద్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు

# నిరుద్యోగ యువత అవకాశాలు వినియోగించుకోవాలి

.సిహెచ్ మహేందర్ జి, అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ.



**ములుగు జిల్లా బ్యూరో, ప్రభాత వార్త మే 4:** జిల్లాలోని నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సి.హెచ్. మహేందర్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో మే 8న ఉమ్మడి వరంగల్ జిల్లాలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ సిద్ధార్థ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డీఈఈటీ, టాస్క్, ఉపాధి కల్పన కార్యాలయాల సమన్వయంతో సుమారు 100 ప్రముఖ కంపెనీలు పాల్గొననున్నట్లు చెప్పారు. ములుగు జిల్లాకు చెందిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.జాబ్ మేళా వివరాలు అందరికీ చేరేలా వాట్సాప్, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాలని, టాస్క్‌లో నమోదు చేసుకున్న యువతకు సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యువజన క్రీడల శాఖ అధికారి బి. రామ్మోహన్, ఉపాధి కల్పన అధికారి కొమురయ్య, పౌర సంబంధాల అధికారి ఎండి రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు తక్షణ పరిష్కారం

సిహెచ్ మహేందర్ జి, అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త, మే 4:** ప్రజావాణి కార్యక్రమంలో అందిన ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సి.హెచ్. మహేందర్ సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన డివిజనల్ స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో ఆయనతో పాటు ఆర్డీవో వెంకటేష్ ఫిర్యాదుదారుల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మొత్తం 55 దరఖాస్తులు అందాయి. వాటిలో ఇందిరమ్మ ఇళ్లకు 12, పెన్షన్లకు 10, ఇతర శాఖలకు 10, భూ సమస్యలకు సంబంధించినవి 23 ఉన్నాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను అదనపు కలెక్టర్ స్వయంగా స్వీకరించి సంబంధిత శాఖలకు పంపించారు. భూ సమస్యల దరఖాస్తులను తక్షణమే మండల తహసీల్దార్లకు ఆన్‌లైన్ ద్వారా పంపినట్లు తెలిపారు.ప్రతి దరఖాస్తును ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేసి దరఖాస్తుదారులకు కంప్యూటర్ రశీదు అందజేయాలని అధికారులకు ఆదేశించారు. రశీదు ద్వారా తమ సమస్యల పురోగతిని తెలుసుకోవచ్చన్నారు. నిర్దిష్ట కాలపరిమితిలో ప్రతి అర్జీకి పరిష్కారం అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ములుగు వార్త

# ఎన్ఎఫ్‌డీపీ పోర్టల్‌లో నమోదు తప్పనిసరి

సల్మాన్ రాజ్, జిల్లా మత్స్య శాఖ అధికారి.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త, మే 4:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మత్స్య సంక్షేమ పథకాలు పొందాలంటే జాతీయ మత్స్య డిజిటల్ పోర్టల్ (ఎన్ఎఫ్‌డీపీ)లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని జిల్లా మత్స్య శాఖ అధికారి సాల్మన్ రాజు తెలిపారు.మత్స్య సహకార సంఘాలు, గిరిజన, మహిళా, మార్కెటింగ్ సంఘాలు, మత్స్య రైతులు ఈ పోర్టల్‌లో నమోదు చేసుకుంటే సంక్షేమ పథకాలు, గ్రూప్ ప్రమాద బీమా వంటి ప్రయోజనాలు పొందవచ్చన్నారు. నమోదు కోసం ఆన్‌లైన్ సర్వీస్ సెంటర్లు, కామన్ సర్వీస్ సెంటర్లు, మీసేవా కేంద్రాలను వినియోగించుకోవాలని సూచించారు .నమోదు కోసంhttps://nfdp.dof.gov.in వెబ్‌సైట్‌ను ఉపయోగించు కోవాలని తెలిపారు. నమోదు అనంతరం రిజిస్ట్రేషన్ పత్రాలను జిల్లా మత్స్య శాఖ కార్యాలయానికి సమర్పించాలని సూచించారు. పోర్టల్‌లో నమోదు చేయనివారు భవిష్యత్ పథకాల ప్రయోజనాలకు అర్హులు కాదని హెచ్చరించారు. నమోదుకు ఆధార్ కార్డు, మొబైల్ నంబర్, బ్యాంకు వివరాలు, సహకార సంఘాల రిజిస్ట్రేషన్ పత్రాలు, మత్స్య రైతులకు చెరువు రిజిస్ట్రేషన్ పత్రాలు అవసరమని తెలిపారు.

# నానో ఎరువులపై రైతులకు అవగాహన

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త, మే 4:



ములుగు మండలం ఇంచెర్ల రైతు వేదికలో ఆత్మ ఆధ్వర్యంలో సమగ్ర ఎరువుల నిర్వహణ, నానో ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి సర్పంచ్ కుమార్ గౌడ్ అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథులుగా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ పద్మావతి, ఆత్మ చైర్మన్ కొండం రవీందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి వి. సురేష్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆత్మ చైర్మన్ పంట మార్పిడి పద్ధతులను అనుసరించాలని సూచించారు. శాస్త్రవేత్త డా. విశ్వతేజ మాట్లాడుతూ అధిక ఎరువుల వాడకం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతింటుందని, పచ్చి ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాలని తెలిపారు. చీడపీడల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పరమేశ్వర్, కోఆర్డినేటర్ స్వామి, ఆత్మ డైరెక్టర్లు, సర్పంచులు, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ఎరువుల యాజమాన్యంపై రైతులకు అవగాహన

**వెంకటాపూర్(రామప్ప) ప్రభాతవార్త ::** వెంకటాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికనందు రైతు వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రత్యేక అధికారి పద్మావతి ప్రాంతీయ మార్కెటింగ్ డిప్యూటీ డైరెక్టర్, (వరంగల్) హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శైలజ మాట్లాడుతూ మట్టి పరీక్ష, సమగ్ర ఎరువుల యాజమాన్యం పై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ప్రత్యేక అధికారి పద్మావతి మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు చేసే సమయంలో పాటించవలసిన జాగ్రత్తలు తెలియజేశారు. నాణ్యమైన విత్తన ఎంపిక, సేంద్రియ వ్యవసాయం, యాంత్రీకరణ, గురించి జనార్ధన్, శెట్టి శ్రీధర్ రైతు రుణాలు వంటి అంశాలు చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల, ఏఈఓ నవీన్, జనార్దన్, శెట్టి శ్రీధర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం సాక్షిగా ఘనంగా టిబిజికెఎస్ ఆవిర్భావ వేడుక

వనదేవతల సన్నిధిలో సింగరేణి అస్తిత్వం కాపాడుతామని ప్రతిజ్ఞ

కార్మికుల్లో నూతనోత్తేజం నింపుతాం.

సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం సాగిస్తాం.

కెంగర్ల మల్ల య్యటిబిజికెఎస్ వ్యవస్థాపకులు.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,మే4:** మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల గద్దెల సాక్షిగా తెలంగాణ రాష్ట్రంలో సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం కొత్త కార్మిక సంఘం తెలంగాణ బొగ్గు గని కార్మిక సమాఖ్య (టి బి జి కె ఎస్) ఆవిర్భావ వేడుక ఘనంగా జరిగింది. సమాఖ్య వ్యవ స్థాపకులు కెంగర్ల మల్లయ్య సోమవారం తన ముఖ్య అనుచరులు, అభి మానులతో మేడారం చేరుకొని అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం టీబీజీకేఎస్ ఆవిర్భావం పురస్కరించుకొని అభిమానులు కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ దశాబ్ద కాలంగా సింగరేణి సంస్థలో కార్మిక సంక్షేమం సమస్యల పరిష్కారంలో తెలంగాణ ఉద్యమ పార్టీగా ఆవిర్భవించిన నాట్ టిఆర్ఎస్ నేటి పి ఆర్ ఎస్ పార్టీలకు అనుబంధంగా ఏర్పడిన తెలంగాణ బుగ్గల సంఘం పూర్తిగా విఫలం అయి పోయిందని ఆరోపించారు సింగరేణి తన అస్తిత్వాన్ని కోల్పోయే పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్న సందర్భంగా మరో కార్మిక సంఘం ఆవిర్భావం అనేది అనివార్యం అయిన నేపథ్యంలో సుదీర్ఘ కాలం పాటు సింగరేణి వ్యాప్తంగా ఉన్న తన అభిమానులు ముఖ్య కార్యకర్తలతో జరిపిన చర్చలు,వారి సూచనల మేరకు తెలంగాణ బొగ్గు గని కార్మిక సమాఖ్య పేరిట కొత్త సంఘాన్ని ఏర్పాటు చేసినట్లుగా ఈ సందర్భంగా టీబీజీకే ఎస్ ఏర్పాటు పై




స్పష్టతనిచ్చారు. భవిష్యత్తులో సింగరేణి కార్మిక సమస్యల పరిష్కారంతో పాటు జాతీయ స్థాయిలో కూడా కార్మికుల హక్కుల కోసం పోరాటం చేసే దిశగా తమ సమాఖ్య పనిచేస్తుందని టీబీజీ కె ఎస్ విధి విధానాలని ఆయన స్పష్టం చేశారు .బొగ్గు గనుల ఆవిర్భావానికి భారత దేశంలో బీహార్ రాష్ట్రంలో ఈస్ట్ ఇండియా కంపెనీ తొలి అడుగు వేసిన మే 4వ తేదీని తమ కార్మిక సంఘ ఆవిర్భావానికి మంచి రోజుగా నిర్ణయించడం జరిగిందని తెలిపిన మల్లన్న అందులో భాగంగానే టీబీజీకేఎస్ ను సోమవారం ప్రకటించడం జరిగింది అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన సుదీర్ఘ ఉద్యమంలో ప్రధానంగా బహుజన సమ్మె లో భాగంగా ఉద్యమ ఎగిసిపడుతున్న తరుణంలో యావత్ సింగరేణి కార్మిక వర్గాన్ని ఏకం చేయటంలో కీలక భూమిక పోషించిన నేతలు ఎందరో విస్మరణకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు . వారందరి ఆవేదనకు ప్రతిరూపంగా కొత్త కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేయడంతో పాటు భవిష్యత్తు ఉద్యమాలకు ప్రధాన వేదికగా టీబీజీకే ఎస్ పని చేస్తుందని స్పష్టతనిచ్చారు. ఈ కార్య క్రమంలో ఆయన వెంట పరుగులు సింగరేణి కార్మికులు పాల్గొన్నారు

# బాలవికాస సహకారంతో ఆదర్శవంత గ్రామంగా నిలబడతాం

## : బానోత్ ,నిర్మల వెంకన్న సర్పంచ్ గాంధీనగర్

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** మండలం గాంధీనగర్ గ్రామంలో 88 మంది సభ్యుల నాయకులతో ఆదర్శ గ్రామ నిర్మాణం పై గ్రామ సర్పంచ్ బానోతు, నిర్మల వెంకన్న అధ్యక్షతన మినీ గ్రామసభ ఏర్పాటు చేశారు. బాలవికాస గత 40 సంవత్సరాలుగా తెలంగాణలో కాక ఎనిమిది రాష్ట్రాల్లో పలు గ్రామాభివృద్ధి పథకాలు ప్రారంభించి వాటిని కొనసాగిస్తూ లక్షలాది మందికి లబ్దిని చేకూరుస్తుంది గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ఒక్కరితో సాధ్యం కాదని గ్రామ పౌరులందరూ గ్రామాలలో మార్పు సాధ్యమవుతుందని సూచించారు గ్రామాలలో స్థిరమైన మార్పు కొరకు నాయకులంతా కలిసి పనిచేయాలని ప్రజలను కలుపుకొని గ్రామాభివృద్ధి ని సాధించాలని ఒక్కరుగా చేయలేనిది అందరు కలిసి చేస్తే సాధ్యమవుతుంది గ్రామం ఆదర్శ గ్రామం మారాలంటే నాయకులంతా ఐక్యమత్యంతో పార్టీలకు కులమత వర్గాలకు అతీతంగా కలిసి పనిచేయాలి గ్రామం మనది బాధ్యత మనదే అనే ఉద్దేశంతో ప్రజలలో అవగాహన పెంచుతూ చైతన్యం పెంచవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆదర్శ గ్రామ నిర్మాణ పథకం సీనియర్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ వసంత చెప్పారని గ్రామ సర్పంచ్ బానోతు నిర్మల వెంకన్న అన్నారు. అలాగే బాలవికాస సమస్త మా గ్రామాన్ని దత్తత తీసుకున్నందుకు మాకు




సంతోషంగా ఉందని మా గ్రామంలోని ప్రతి వీధిలో నుండి ఈ పథకంలో భాగస్వాములు అయ్యేవిధంగా చూసుకుంటామని తెలిపారు గ్రామపంచాయతీ నుండి పూర్తి సహకారం అందజేస్తామని గ్రామ సభకు ప్రతి కుటుంబం కనీసం ఒక్కరైనా హాజరు కావడానికి ప్రయత్నం చేస్తామని ప్రజలందరినీ కలుపుకొని మార్పు దిశగా అడుగులు వేస్తామని తెలిపారు. అందరం కలిసి ఊరు కోసం పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. బాలవికాస ప్రతినిధులు వసంత, మరియు రాజ్ కుమార్ లకు సర్పంచ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో, ఉపసర్పంచ్ వల్లపు, మహేష్, వార్డు సభ్యులు, మాలోత్ శంకర్, కూరాకుల సురేష్, రామావత్ సంధ్య బిక్షపతి అన్ని పార్టీల నాయకులు, గ్రామ కార్యదర్శి, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, సంస్థ ప్రతినిధులు కుర్చపెల్లి వినయ్ కుమార్, పి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకుల భద్రతపై పోలీసుల ప్రత్యేక కొరడా

## పసర ఎస్సై తాజుద్దీన్

**గోవిందరావుపేట ప్రభాతవార్త** పస్రా గ్రామంలో బ్యాంకులు, ఏటీఎంల భద్రతపై పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. జిల్లా ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేకే ఆదేశాల మేరకు, డీఎస్పీ రవీందర్ సూచనలతో సీఐ దయాకర్ పర్య వేక్షణలో ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో మండలంలోని పలు బ్యాంకు లను సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకులలో ఉన్న



సెక్యూరిటీ గార్డులు, వాచ్మెన్‌ల విధి నిర్వహణను పరిశీలించారు. ఏటీఎంల వద్ద భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, అలారం సిస్టమ్‌లను సమీక్షించారు. ఎక్కడైనా లోపాలు ఉన్నాయా అన్న దానిపై ఆరా తీశారు.బ్యాంకు మరియు ఏటీఎం సిబ్బందికి పోలీసులు పలు సూచనలు చేశారు. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఇటీవల కరీంనగర్‌లో జరిగిన బంగారం దుకాణం దోపిడీ ఘటనను ఉదాహరణగా తీసుకుని, ఇలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. "మీ సమాచారం ఒక ప్రాణాన్ని కాపాడవచ్చు.. ఒక నేరాన్ని అడ్డుకోవచ్చు. మీ సహకారం సురక్షిత సమాజానికి మా బలం" అని పోలీసులు తెలిపారు. ఈ తనిఖీలతో ప్రాంతీయంగా భద్రతా చర్యలు మరింత బలపడతాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఆంజనేయ స్వామికి అభిషేకం.

## శ్రీ హేమాచల లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాలు.

**మంగపేట మే4, ప్రభాతవార్త** మంగపేట మండలంలోని మల్లూరు హేమాచల లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మొత్సవాలను వైభవంగా నిర్వాహిస్తున్నారు. అందులో బాగంగా 8రోజు సోమవారం. ఉదయం 9గంటలకు చతుస్థానార్చన. శ్రీ హైయగ్రీవ స్తోత్రం .ఎద్దు ముక్కు (గోముకం) ఆంజనేయ స్వామి వారికీ అభిషేకం నిర్వహించారు. మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మి నర్సింహా స్వామి గుట్టపై గత నెల 27నుండి మే 6వ తేది వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. అదే విధంగా బ్రహ్మోత్సవాల్లో భాగంగా గుట్టపై భక్తులకు స్వచ్చందంగా 8వరోజు కొత్త మల్లూరు గ్రామస్తులు చిలుకూరి శ్రీహరి స్వచ్చందంగా ముందుకు వచ్చి అన్నదానం నిర్వహించారు. గుట్టపై పూజా కార్యక్రమాలు భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అర్చకులు, శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల నిర్వాహక పూజారులు అమరవాది మురళీ కృష్ణమాచార్యులు, వారి బృందం, శ్రీహేమాచల లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర శర్మ, అర్చకులు కారంపూడి పవన కుమారాచార్యులు, యేడునూతల ఈశ్వర చంద్ శర్మ, ముక్కామల వేంకట నారాయణ శర్మ అనిపెద్ది రాజీవాచార్యులు తదితరుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.

# ఏటూరునాగారం వార్త

# ప్రజా ప్రభుత్వంలోనే నిరుపేదలకు ఇల్లు

ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం కు హాజరైన ప్రారంభించిన.

కాంగ్రెస్ సెక్రటరీ కుంజా సూర్య.

**మంగపేట మే4, ప్రభాతవార్త.** మంగపేట మండలం లోని రమణక్క పేట గ్రామం లో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు బోనుగు చంద్రమోహన్ రాణి దంపతుల నూతన గృహప్రవేశం కు హాజరై కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కుమారుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ, నియోజక వర్గం యువనాయకుడు కుంజా సూర్య హాజరయ్యారు. ఈ



సందర్భంగా అయన కు శాలువా తో సత్కరించారు. రాజుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల ముఖర్జీ సతీమణి ధనలక్ష్మి ఇటీవలే కాలంలో స్వర్గస్థులు అవ్వగా ఈరోజు ఆమె వర్ధంతి సందర్భంగా వారి నివాసం వద్ద కు వెళ్లి ఆమె చిత్ర పఠనికి వారి కుటుంబ సభ్యులతో కలిసి పూలమాల వేసి నివాళ్ల అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా... రాజుపేట గ్రామం లోని సర్కార్ స్కూల్ వద్ద గతం లో కట్టిన నిర్మాణం పనులు పూర్తి కానందున పూర్తి గా పరిశీలన చేసి స్కూల్ కు కాంపౌండ్ నిర్మాణం లేనందున మంత్రి దృష్టికి తీసుకెళ్లి మంజూరు అయ్యే విదంగా కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమం లో జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో రైతులు అప్రమత్తంగా ఉండాలి

## ఎస్సై చల్ల రాజు



**వెంకటాపూర్( రామప్ప ), ప్రభాతవార్త ::** వెంకటాపూర్ గ్రామంలో వరి ధాన్యం ఆరబోసిన రైతులతో ్ చల్ల రాజు సోమవారం రోజున పలకరించి మాట్లాడారు. పంట విధానం, ధాన్యం ఎంపిక, రైతుల కష్టాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ్ మాట్లాడుతూ వేసవికాలం ఎండల తీవ్రతతో ఉరుములు మెరుపులు, గాలి దుమారంతో అకాలంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ధాన్యం ఆరబోసిన రైతులు అప్రమత్తంగా ఉండాలని, ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం వర్షంలో తడవకుండా జాగ్రత్తలు పాటించాలని, పట్టాలు, తార్ఫలిన్ అందుబాటులో ఉంచుకోవాలని, జాగ్రత్తలు సూచించారు. వర్షంలో తడిసి ధాన్యం నాణ్యత తగ్గక ముందే ధాన్యాన్ని సకాలంలో మార్కెట్లకు ఐకెపి కేంద్రాలకు తరలించుకుని ప్రభుత్వం అందించే ధరను పొందాలని కోరారు. ధాన్యం ఆరబోసే క్రమంలో రోడ్లపై అరబోయవద్దని రోడ్లపై అరబోయడం వల్ల వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. నాణ్యమైన పంట దిగుబడి కోసం విత్తన రకాలను పెంచుకోవడం చాలా ముఖ్యమైన పద్ధతిని రైతులకు వివరించారు, వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలతో ఆధునిక వ్యవసాయం చేస్తూ ఎక్కువ దిగుబడి పొంది రైతు లాభాలు గడించాలని కోరారు. రైతులు నకిలీ విత్తనాల నుండి అప్రమత్తంగా ఉండాలని, వ్యవసాయ సీజన్, విత్తన సీజన్ ప్రారంభ దశలో దళారులు గ్రామాల్లోకి వచ్చి రైతులకు నకిలీ విత్తనాలను అంటగట్టే దళారులు ఉంటారని దీని నుండి విత్తనాలు ఎవరు కొనకూడదని తెలిపారు. నమ్మకమైన డీలర్లు లేదా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వ్యవసాయ కేంద్రాల నుండి విత్తనాలు కొనుగోలు చేయాలని కోరారు. ప్రభుత్వం గుర్తింపు పొంది, కంపిణి లేబుల్ ఉన్న విత్తనాలు కొనుగోలు చేయాలని, విడి విత్తనాలతో ప్రమాదం ఉన్నదని సూచించారు. నకిలీ విత్తనాలకు సంబంధించిన సమాచారం స్థానిక పోలీసులకు, డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## గూడూరులో ప్లాస్టిక్ నిషేధం

**కమలాపూర్: ప్రభాతవార్త.కమలాపూర్:**

పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించిన గూడూరు గ్రామ పంచాయతీ ప్లాస్టిక్ వాడకంపై ఉక్కుపాదం మోపింది. సోమవారం పంచాయతీ కార్యదర్శి జ్యోతి సమక్షంలో, గ్రామ సర్పంచ్ వనజ కళాధర్ అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధిస్తూ పాలక మండలి చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఎంపీఓ చేతన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన ఈ సమావేశంలో సభ్యులంతా ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించారు. గ్రామాభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించిన పాలకవర్గం తాగునీరు, పారిశుధ్యం, వీధిలైట్ల సమస్యల పరిష్కారంతో పాటు పలు అభివృద్ధి పనులకు కూడా పచ్చజెండా ఊపింది. ముఖ్యంగా ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టేందుకు వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసుల వాడకాన్ని పూర్తిగా నిషేధిస్తూ, వాటికి ప్రత్యామ్నాయంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో 2000 స్టీల్ ప్లేట్లు, 2000 స్టీల్ గ్లాసులను అందుబాటులో ఉంచాలని నిర్ణయించారు. గ్రామంలో జరిగే శుభకార్యాలు, విందులు, ఇతర ఫంక్షన్లకు ప్రజలు వీటిని ఒక



రూపాయి కిరాయి తో,వినియోగించుకోవాలని పాలకవర్గం విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా సర్పంచ్ వనజ కళాధర్ మాట్లాడుతూ, "ప్లాస్టిక్ వాడకం వల్ల భూమి, నీరు కలుషితమవుతున్నాయి. పశువులు ప్లాస్టిక్ తిని చనిపోతున్నాయి. మన భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గూడూరును అందించాలంటే ఇప్పుడే మనం మారాలి. ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ కాదు, తరతరాలు నిలిచే సంప్రదాయాన్ని పాటిద్దాం" అని పిలుపునిచ్చారు. ప్రజలంతా సహకరించి గూడూరును ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని కోరారు. పంచాయతీ తీసుకున్న ఈ నిర్ణయంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇట్టి కార్యక్రమంలో, ఉప సర్పంచ్ మమత నాగరాజు, వార్డు సభ్యులు, పిల్లల రాజు, బయగాని సుమంత్, పాక రాజు,గుడికందుల మధు, కుమ్మరి ప్రసాద్, నద్దునూరి శివ, నాగరాజు,గాజుల వనమాల నరేష్,బండి సుజాత నవీన్,పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవాలు

**కాజిపేట్ మండల్ మే4(ప్రభాతవార్త)**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవంలో భాగంగా రాంపూర్, కడిపికొండ,మడికొండ గ్రామాలలో రైతు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి మండల వ్యవసాయ అధికారి, ఎం.సంతోష్ మాట్లాడుతూ నేల పరీక్షలు, సేంద్రియ పదార్థాల వినియోగంపై అవగాహన. నేల ఆరోగ్య పరిరక్షణ, పంటల మార్పిడి సబ్సిడీల గురించి అవగాహన కల్పించారు.నేల యొక్క ఆరోగ్యాన్ని కాపాడడం ప్రకృతి వ్యవసాయం, నానో యూరియా,వాడకం,వరిపంటలో నాణ్యమైన రకాల ఎంపిక గురించి రైతు సోదరులకు తెలియజేశారు. మహిళా, యువ, కౌలు రైతులకు వ్యవసాయం, ఆధునిక సాంకేతికత (డ్రోన్లు),నేల ఆరోగ్య పరిరక్షణ,



పంటల మార్పిడి సబ్సిడీల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎన్.కిషోర్, రవళి, టీచింగ్ అసోసియేట్, కాజీపేట మండలం, వ్యవసాయ అధికారులు, భరత్, సంధ్య, శ్వేత, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అమ్మవారి సేవలో వంగపల్లి సర్పంచ్

**నకిర్త రాజు. రేణుక ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి రూ.50,116 విరాళం.**

**.కమలాపూర్: ప్రభాతవార్త.**

కమలాపూర్ మండలం మంగపల్లి గ్రామ సర్పంచ్ నకిర్త రాజు సోమవారం తన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కోసం వంగపల్లి గౌడ సంఘానికి రూ.50,116 విరాళంగా అందించారు. విరాళాన్ని స్వీకరించిన గౌడ సంఘం అధ్యక్షులు, కుల పెద్దలు సర్పంచ్ నకిర్త రాజు కుటుంబానికి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. సర్పంచ్ కుటుంబానికి తీర్థప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నకిర్త రాజు మాట్లాడుతూ, "గ్రామ దేవత ఎల్లమ్మ తల్లి చల్లని చూపు మనందరిపై ఉండాలి. గ్రామంలో



సుఖసంతోషాలు, పాడిపంటలు వెల్లివిరియాలని అమ్మవారిని వేడుకున్నాను. కుల సంఘం బలోపేతానికి, ఆలయ అభివృద్ధికి మా వంతుగా ఈ చిన్న సాయం చేస్తున్నాం. భవిష్యత్తులో కూడా ఆలయానికి, గౌడ సంఘానికి అండగా ఉంటాను. అమ్మవారి దయతో గ్రామం మరింత అభివృద్ధి చెందాలి" అని అన్నారు. కుల పెద్దల ఆశీర్వాదం తీసుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గౌడ సంఘ కులస్తులు, తదితరులు పాల్గొన్నారు

## వృద్ధాశ్రమం స్థలంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే

**కాజిపేట్ మండల్ మే4(ప్రభాతవార్త)**

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ శాఖ జిల్లా సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్మించనున్న వృద్ధాశ్రమం కోసం కాజీపేట్ మండలం సోమిడి గ్రామంలో 20 గుంటల భూమిని జిల్లా కలెక్టర్ కేటాయించారు. ఈ భూమి కేటాయింపులో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, రెడ్ క్రాస్ సొసైటీ ప్యాట్రన్,నాయిని.రాజేందర్ రెడ్డి సహకారంతో ఏర్పాటు జరిగింది. సోమవారం,ఆ,స్థలంలో,నిర్వహించిన మొక్కల నాటే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే,నాయిని.రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన,మాట్లాడుతూ,పర్యావరణ పరిరక్షణలో మొక్కల నాటకం ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే, ఈ స్థలంలో త్వరలోనే భవన నిర్మాణ పనులు ప్రారంభించి, వృద్ధాశ్రమాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తామని తెలిపారు.రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు మాట్లాడుతూ, హనుమకొండ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ శాఖ సహకారంతో వృద్ధాశ్రమ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు భూమి కేటాయించిన జిల్లా కలెక్టర్ కి, సహకరించిన,ఎమ్మెల్యే,నాయిని.రాజేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు



తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించి, పూల మొక్కను అందజేశారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ డా. పి. విజయచందర్ రెడ్డి, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, బిళ్ళ రమణారెడ్డి, రెడ్ క్రాస్ ప్యాట్రన్ పొన్నాల రామ్మోహన్, మహిళా, శిశు, దివ్యాంగుల,వయోవృద్ధుల సంక్షేమ అధికారి ఎం.విశ్వజ, కార్పొరేటర్, జక్కుల.రవీందర్ యాదవ్, ఆర్‌డీఓ రమేష్ రాథోడ్, ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ అధ్యక్షురాలు ఓరుగంటి లైలా, టీఎన్జీఓస్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, కార్యదర్శి బైరి సోమయ్య, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు సిబ్బంది, జీడబ్ల్యూఎంసీ సిబ్బంది రెడ్ క్రాస్ సభ్యులు పాల్గొన్నారు




## ఆవేదన కాదు ఆక్రందన అంటున్న ధర్మసాగర్ మక్క రైతులు

**ధర్మసాగర్, మే 4 (ప్రభాతవార్త):**



ఇది ఆవేదన కాదు ఆక్రందన అంటూ ధర్మసాగర్ మండలంలోని మక్క (మొక్కజొన్న) రైతులు తమ దుస్థితిని వ్యక్తం చేస్తున్నారు.వాతావరణ మార్పులు, అకాల వర్షాల భయంతో పంట చేతికి వస్తుందో లేదో అనే ఆందోళన మధ్య రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంట దిగుబడి ఉన్నప్పటికీ సరైన ధరలు లేకపోవడం రైతులను మరింత కుంగదీస్తోంది.ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర క్వింటాల్‌కు రూ.2400 ఉండగా,అప్పుల ఒత్తిడి కారణంగా కొంతమంది రైతులు రూ.1800కే విక్రయించాల్సి వస్తోంది. ధర్మసాగర్‌కు చెందిన రైతు లాల్ మహమ్మద్ 52 క్వింటాళ్ల మొక్కజొన్నలను తక్కువ ధరకే అమ్ముకోవడం ఈ పరిస్థితికి ఉదాహరణగా నిలిచింది.అప్పుల భారంతో రైతులు దళారులకు క్వింటాల్‌కు రూ.600 నష్టంతో పంటను విక్రయించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎద్దు ఏడ్చిన ఎవుసం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదని అడ్డికి పావు సేరు మొక్కజొన్నలు అమ్ముకునే పరిస్థితి తెలంగాణ ప్రభుత్వంలో ఏర్పడిందని ప్రభుత్వ మక్క కొనుగోలు కేంద్రాలలో సరైన సౌకర్యాలు కల్పించకపోవడం కూడా రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని వారు పేర్కొన్నారు.ఇదిలా ఉండగా, మక్కా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి దాదాపు 50 రోజులు గడిచినా రైతులకు డబ్బులు అందకపోవడం మరో సమస్యగా మారింది.చెల్లింపులు ఆలస్యమవడంతో అప్పులు తీర్చలేక రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మా బాధ చెప్పుకునే స్థితిలో లేం ఇది ఆవేదన కాదు,ఆక్రందనే అంటూ రైతులు వేదన వ్యక్తం చేస్తున్నారు.వెంటనే అధికారులు,ప్రభుత్వం స్పందించి వచ్చే 5 నుండి 6 రోజుల్లోపే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని మక్క రైతులు డిమాండ్ చేస్తున్నారు.రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు

## రైతు మహా సభ పోస్టర్ విడుదల

**హసన్ పర్తి, మే 4, ప్రభాతవార్త.**



వరంగల్ జిల్లా కేంద్రంగా మే 6 వ తేదీన నిర్వహించనున్న రైతుమహా సభ పోస్టర్ ఆర్ అండ్ బి శాఖ మాజీ చైర్మన్ (రోడ్లు భవనాల )మెట్టు శ్రీను సమక్షంలో సోమవారం ఎర్రగట్టుగుట్ట సమీపంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పాలనలో రైతులు ఎంతో సంతోషంగా ఉండేవారని నేడు ఎంతో గోస పడుతున్నారని అన్నాడు. రైతుల కష్టాలు కడ తేరాలంటే బిఆర్ఎస్ అధికారంలోకి రావాలని అన్నాడు.6 వ తేదీన జరిగే రైతు మహాసభ కు వివిధ గ్రామాల రైతులు , పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరాడు .ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు డా. బండి రజిని కుమార్,66వ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కందుకూరి చెంద్రమోహన్,పాక్స్ వైస్ చైర్మన్ పాడి మల్లా రెడ్డి, మాజీ డైరెక్టర్స్ భగవాన్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, కుమారస్వామి, మాజీ సర్పంచ్ అరుణ్, వివిధ గ్రామాల పార్టీ నాయకులు పాల్గొన్నారు

## పార్టీ పట్ల నిబద్ధతకు గుర్తింపు 30 ఏళ్ల సేవకు ఫలితం

### టీపీసీసీ హన్మకొండ జిల్లా కార్యదర్శిగా సదిరం పోచయ్య నియామకం

**దామెర, మే 4: ప్రభాత వార్త**

పార్టీని నమ్ముకుని కష్టకాలంలోనూ, విజయకాలంలోనూ అండగా నిలిచిన నాయకులకు గుర్తింపు తప్పక వస్తుందని మరోసారి నిరూపితమైంది. గత మూడు దశాబ్దాలుగా పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన దామెర మండలానికి చెందిన సదిరం పోచయ్యకు కీలక పదవి దక్కింది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) హన్మకొండ జిల్లా కార్యదర్శిగా సదిరం పోచయ్యను నియమించడం పట్ల పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ బలోపేతానికి పోచయ్య చేసిన సేవలు, క్రమశిక్షణతో కూడిన రాజకీయ ప్రయాణం ఈ గుర్తింపుకు కారణమయ్యాయని నాయకులు పేర్కొన్నారు. దామెర మండలానికి చెందిన ముద్దుబిడ్డగా పేరుగాంచిన సదిరం పోచయ్య నియామకం స్థానిక కాంగ్రెస్ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఆయన నాయకత్వంలో హన్మకొండ జిల్లాలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సదిరం పోచయ్య మాట్లాడుతూ, పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, కార్యకర్తల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తానని తెలిపారు. పార్టీ సిద్ధాంతాల ప్రచారం, ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని అన్నారు



# బొల్లికుంట రైతు వారోత్సవాల కార్యక్రమం

**ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ సంధ్యారాణి**

వరంగల్ సిటి మే4 ప్రభాతవార్త

ఖిలా వరంగల్ మండలం బొల్లికుంట క్లస్టర్‌లో శ్రీప్రజా పాలన ప్రగతి ప్రణాళికఖి కార్యక్రమం నిర్వహించారు. వరంగల్ అదనపు కలెక్టర్ సంధ్యారాణి పాల్గొని మాట్లాడారు.నేల ఆరోగ్యమే రైతు సౌభాగ్యంగా ఉంటుందని అన్నారు.వ్యవసాయంలో భూసార పరీక్షల ప్రాముఖ్యతను రైతులకు వివరించారు.పంటలు వేసే ముందు నేల స్వభావాన్ని తెలుసుకోవడం ద్వారా అనవసరపు ఎరువుల ఖర్చును తగ్గించుకోవచ్చని ఆమె సూచించారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి,ప్రకృతి సిద్ధమైన



సేంద్రియ సాగు వైపు రైతులు మళ్లాలని, తద్వారా నాణ్యమైన దిగుబడితో పాటు నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని పిలుపునిచ్చారు. మండల వ్యవసాయ అధికారి జి. విజ్ఞాన్ సాగుకు సంబంధించిన పలు కీలక అంశాలపై రైతులకు సుదీర్ఘంగా వివరించారు. అధిక లాభాలనిచ్చే ఆయిల్ పామ్ సాగు తో పాటు,వరికి బదులుగా ఇతర లాభదాయక పంటల సాగు పై అవగాహన కల్పించారు.నానో యూరియా వాడకం, ఎరువుల సమతుల్య వినియోగంపై అవగాహన కల్పించారు.పారాక్వాట్ వంటి నిషేధిత కలుపు నివారణ మందుల వల్ల కలిగే నష్టాలను వివరించారు.వరి కోతల అనంతరం చెత్తను తగులబెట్టకుండా భూమిలోనే కుళ్ళింపజేసే పద్ధతులపై అవగాహన కల్పించారు.సన్న రకపు వరి వంగడాల సాగు గురించి వివరించారు.పశువుల ఆరోగ్యంపై పశువైద్యాధికారి వెటర్నరీ డాక్టర్ శ్రీ కిరణ్ మాట్లాడుతూ పశుపోషణపై విలువైన సమాచారాన్ని అందించారు.ఈ కార్యక్రమం అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ఎఈఓ సత్యప్రకాష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ నోట్ల ముఠా అరెస్ట్

**ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

వరంగల్ క్రైం మే 4 ప్రభాతవార్త

నకిలీ నోట్లను తయారుచేసి మార్కెట్లో చలామణి చేస్తున్న ఎనిమిది మందిని కమిషనరేట్ పరిధిలో వరంగల్ టాస్క్‌ఫోర్స్ నర్సంపేట పోలీసులు సంయుక్తంగాఅరెస్టు




చేశారు. అరెస్టు చేసిన నిందితుల నుండి నకిలీ నోట్లను, అసలు 1,48,000 రూపాయలను సుమారు 28 లక్షల విలువగల ల్యాప్ టాప్ లు, ప్రింటర్స్, 13 సెల్‌ఫోన్లు రెండు కార్లులను స్వాధీన పరుచుకున్నారు. అరెస్టు చేసిన వారిలో నర్సంపేట కు చెందిన శాగంటి కిరణ్, నీరటి శివ, నీరటి రంజిత్, గుడికందుల రవి, ములుగు ఘన్ పూర్ కు చెందిన ములుగుపోరిక రాజ్‌కుమార్ !! రాజు, వేంసూరు, ఖమ్మం జిల్లా వేంసూరు కు చెందిన తనమాల రాజశేఖర్, భువనగిరి జిల్లా తాతానగర్ కు చెందిన ముదురుకోల యాకంబరం, కొత్తగూడెం జిల్లా కారకగూడెం మండలంకు చెందిన సాయికిరణ్ లుగా గుర్తించారు. ఈ అరెస్టుకు సంబంధించి వివరాలు ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ వెల్లడిస్తూ, నర్సంపేటకు చెందిన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగ వారు అసలు 100 రూపాయలు నోట్లను ల్యాప్ టాప్ ప్రింటర్ ద్వారా కలర్ ప్రింట్ తీసి మార్కెట్లో అసలు నోట్లుగా చలామణి చేస్తున్నారని తేలింది. వారు తెలంగాణ రాష్ట్రంలో తక్కువ డబ్బులకు, ఎక్కువ డబ్బులను 1:3లో తయారుచేసి ఇస్తామని చెప్పి బాధితులను నమ్మించడానికి, అసలైన 500 రూపాయల కరెన్సీ నోట్లను అయోడిన్ టింక్చర్ ద్రావణంలో ముంచడం ద్వారా వాటిని నల్లగా మార్చి, ఆపై ఖైపోపోఖి (సోడియం థయోసల్ఫేట్) ద్రావణంలో ముంచగ, రసాయన చర్య ఫలితంగా వాటి అసలు రూపాన్ని తిరిగి వచ్చేలా చేసి, వారి ప్రణాళిక ప్రకారం, వారు




నల్లటి రంగు కాగితాలను కట్టలుగా కట్టి, కోరినవారికి ఇచ్చి, వారు పైన చెప్పిన విధంగా చేసినట్లయితే, అవి అసలు నోట్లలాగా మారుతాయని నమ్మించి, వారి వద్ద నుండి అసలు నోట్లు తీసుకొని పరారు అయ్యారు. ఇదే విధంగా వారు గతంలో ఘనపూర్ (ములుగు), మోండా మార్కెట్ (సికింద్రాబాద్), వెంసూర్, కొత్తగూడెం, కెయుసి సుబేదారి పరిధిలో మోసం చేయగా వారిపై కేసులు నమోదు చేసి, జైల్ కు పంపడం జరిగింది. ఈ మధ్యకాలంలో వారు తెలంగాణలో చత్రినాక హైదరాబాద్ నర్సంపేటలో మోసం చేసినట్లు తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కబరిచిన టాస్క్‌ఫోర్స్ ఏసిపి మదుసూధన్, నర్సంపేట ఏసిపి రవీందర్ రెడ్డి, టాస్క్‌ఫోర్స్ ఇన్స్పెక్టర్ బాబులాల్, నర్సంపేట ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎఎ సల్మాన్ పాషా, టాస్క్‌ఫోర్స్ నర్సంపేట సిబ్బందిని సిపి అభినందించారు.

# రైతు వారోత్సవంలో రైతుల అభివృద్ధియే ప్రభుత్వ లక్ష్యం

**జిల్లా కలెక్టర్ డా.సత్యశారద**

గీసుగొండ ప్రభాతవార్త.

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యచరణలో భాగంగా గీసుగొండ మండల కోనాయిమాకుల రైతు వేదికలో 'రైతు వారోత్సవం' కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన "జిల్లా కలెక్టర్ డా: సత్య శారద" మాట్లాడుతూ, "రైతుల అభివృద్ధియే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని" స్పష్టం చేశారు. వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన సాంకేతిక పద్ధతులను రైతులు అందిపుచ్చుకోవాలని, తద్వారా అధిక దిగుబడులు సాధించాలని ఆమె సూచించారు. రైతు వేదికలు రైతులకు సమాచార వాహకాలుగా ఎల్లప్పుడూ ఉపయోగపడాలని ఆమె ఆకాంక్షి ంచారు. కలెక్టర్ భూసార పరీక్షల ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రతి



రైతు తప్పనిసరిగా భూసార పరీక్ష లు చేయించు కోవాలని వాటి ఆధారంగానే ఎరువుల వాడకం చేపట్టాలని సూచించారు. వ్యవసాయ ప్రధాన శాస్త్రవేత్త ఎ. వెంకట్ రెడ్డి రైతులు యూరియాను సిఫారసు మేరకె వాడాలని, పచ్చిరొట్ట ఎరువుల వినియోగాన్ని పెంచి భూమిని సంరక్షి ంచుకోవాలని కోరారు. శాస్త్రవేత్త బి. మాధవి ప్రసంగిస్తూ వరి రకాల ఎంపిక, సాగు నీటి పొదుపు పద్ధతులు, పంట మార్పిడి వల్ల కలిగే ప్రయోజనాలు రైతులకు వివరించారు. వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీమతి అనురాధ మాట్లాడుతూ, రసాయనిక ఎరువులు,పురుగు మందులను ఎక్కువ మోతాదులో వాడకుండా సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ భారీ అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక అధికారి డా ఎం. బాలకృష్ణ, జిల్లా ఉద్యాన అధికారి శ్రీనివాసరావు, జిల్లా మత్స్యశాఖ అధికారి పి. శ్రీపతి, డి సి ఓ. నీరజ, ఇరిగేషన్ ఈ. ఈ. ప్రశాంతి, తహసీల్దార్ రియాజుద్దీన్ లు తమ తమ శాఖల తరపున రైతులకు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి హరి ప్రసాద్ బాబు,వి ఎ ఎస్, శ్రీనివాస్,సర్పంచ్ లు వజ్ర రాజు, గంగాదేవి కూసం స్వరూప రమేష్, బి.ఎస్.సి అగ్రికల్చర్ విద్యార్థులు తన్మయి, షేక్ తస్లీమా అధిక సంఖ్యలో అభ్యుదయ రైతులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## వరంగల్ వార్త

# రైతు మేలు కోరుకునే ప్రభుత్వం కాదు

**మొక్కజొన్న రైతులకు తీవ్ర అన్యాయం**

**రైతు ఉత్సవాలు చేయడం కాదు**

**రైతుల సమస్యలు తీర్చండి**

**ఎనుమాముల మార్కెట్ లో రైతులతో మాట్లాడిన**

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,పల్లా రాజేశ్వర్ రెడ్డి,చల్లా ధర్మారెడ్డి,అరూరి రమేష్,నన్నపునేని నరేందర్, పెద్ది సుదర్శన్ రెడ్డి**

వరంగల్ సిటి మే4 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు తీవ్ర అన్యాయం చేస్తుందని,రైతుకు మేలు చేసే పని చేయడం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.సోమవారం ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ ను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే లు నన్నపునేని నరేందర్, అరూరి రమేష్,చల్లా ధర్మారెడ్డి, పెద్ది సుదర్శన్ రెడ్డి లు సందర్శించారు. ఎనుమాముల మార్కెట్ లో రైతులు పడుతున్న కష్టాలను,మక్క రైతుల ఇబ్బందుల ను స్వయం గా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న రైతులను తీరని బాధలు పెడుతున్నారని అన్నారు.రోజుల తరబడి మక్కలను కొనుగోలు చేయకుండా జాప్యం చేస్తుందని మండిపడ్డారు.మార్క్‌ఫెడ్ దళారులు ఒక్కటై రైతులను ముంచే పనిలో పడ్డారన్నారు.ఎం చేయాలేక ప్రైవేటు వ్యాపారస్తులకు అమ్ముకుంటున్నారని తెలిపారు.మక్కలకు మద్దతు దర 2400 ఉన్న 1800,1900లకు రైతులు మాత్రం ప్రైవేటు వ్యాపారస్తులకు ఎందుకు అమ్ముకుంటున్నారని ప్రశ్నించారు.రాష్ట్ర ప్రభుత్వానికి దమ్ముంటే కొనుగోలు కేంద్రాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉత్సవాలు చేయాలని సవాల్ విసిరారు.మార్కెట్లలో రైతు మేళాలు పెడితే రైతులే కాంగ్రెస్ నేతలకు బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు.6 గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి ఒక్క పథకం కూడా అమలు చేయలేదని విమర్శించారు.రైతు రుణమాఫీ పూర్తిగా కాలేదని అన్నారు.రైతు బంధు అమలు చేయకుండా రైతులను మోసం చేయడం ఒక్క కాంగ్రెస్ పార్టీ కి చెందుతుంది అన్నారు.రాష్ట్రంలో మొక్కజొన్న కొనుగోళ్ల ఎక్కడా జరగడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో అధికారం లో ఉంటే పంట కొనుగోలు సమీక్షలు నిర్వహించేవాళ్ళమని తెలిపారు.గన్నీ బ్యాగులు,లారీలు అందుబాటులో లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.దానితో పాటు మార్కెట్ లో వేలి ముద్రల కోసం కూడా లంచాలు తీసుకుంటున్నారని ఆరోపించారు.ఈ నెల 6లోపు పంట కొనుగోలు చేయకపోతే రైతులు క్యాంపు కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.రైతుల కష్టాల్లో ప్రభుత్వం ఉత్సవాలు జరపడం సరైంది కాదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు,మాజీ ఎమ్మెల్యేలు,కార్పొరేషన్ చైర్మన్లు,మాజీ కార్పొరేటర్లు, వరంగల్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాష్ట్రానికి దిక్సూచి..! జనగామ కలెక్టర్ సక్సెస్ స్టోరీ..!!

**- " డిజిటల్ " బాటలో రాష్ట్ర విద్యారంగం**

**- టీచర్లకు డిజిటల్ సౌలభ్యం**

**- జూన్ 12నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆన్‌లైన్ సేవలు**

**- మాన్యువల్ ఫైళ్లకు కాలంచెల్లినట్లే..!**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ జిల్లాలో విజయవంతమైన " డిజిటల్ మోడల్ " ఇప్పుడు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది.... ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు సంబంధించిన సర్వీస్ అంశాలను పూర్తిగా డిజిటలైజ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 12వతేదీ నుంచి ఉపాధ్యాయుల సెలవులు, ఎన్ఓసీలు, ఫిర్యాదుల ప్రక్రియ అంతాకూడా ఇక ఆన్‌లైన్ వేదికగానే సాగనుంది.

**- జనగామ సక్సెస్ స్టోరీ.. రాష్ట్రానికి దిక్సూచి..:**

జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ చొరవతో జనగామలో ఇప్పటికే ఈ విధానం సత్ఫలితాలను ఇస్తోంది. ఉపాధ్యాయులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, వారి సర్వీస్ పనులన్నీ డిజిటల్ పద్ధతిలోనే పూర్తవుతున్నాయి. ఈ పారదర్శకతను, వేగాన్ని గుర్తించిన ప్రభుత్వం, ఇదే జనగామ మోడల్‌ను రాష్ట్రమంతటా అమలు చేయాలని నిర్ణయించింది.

**- "టీజీ ఆన్‌లైన్"..:**
**వన్ క్లిక్ సొల్యూషన్**

ఉపాధ్యాయులకోసం ప్రత్యేకంగా రూపొందిస్తున్న "టీజీ ఆన్‌లైన్ " పోర్టల్ ద్వారా అన్నిసేవలు ఒకేచోట లభించనున్నాయి. ప్రత్యేక పోర్టల్ ద్వారా లీవ్ మాడ్యూల్, మెడికల్, ఎక్స్‌ట్రార్డినరీ లీవ్స్‌కోసం ఆన్‌లైన్ దరఖాస్తులతోపాటు (ఎన్‌వోసీలు) ఉన్నత చదువులు, విదేశీ ప్రయాణాలకు త్వరితగతిన అనుమతులు, (గ్రీవెన్స్ సెల్) సర్వీస్ పరమైన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వేదిక ఉంటుంది.

**- ప్రైవేట్ దోపిడీపై డిజిటల్ నిఘా..:**

కేవలం ప్రభుత్వ ఉపాధ్యాయులకే కాకుండా, ప్రైవేట్ పాఠశాలల్లో జరుగుతున్న ఫీజులదోపిడీ, నిబంధనల ఉల్లంఘనలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపనుంది. "తల్లిదండ్రులు లేదా ఎన్జీఓలు ఫిర్యాదు చేసేందుకు ప్రత్యేక ఆన్‌లైన్ వ్యవస్థను అందుబాటులోకి తెస్తున్నారు. చేసిన ఫిర్యాదుపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్నారో రియల్ టైమ్‌లో ట్రాక్‌చేసే వెసులుబాటు ఉంటుంది.

**- "బీటెక్ టీచర్ల మేధస్సుకు పని..:**

ఈ డిజిటల్ మాడ్యూల్స్ అభివృద్ధిలో వినూత్న ప్రయోగం చేస్తోంది ప్రభుత్వం. బీటెక్ అర్హత కలిగిన ఎస్జీటీ టీచర్లను ఎంపికచేసి, వారి సాంకేతిక నైపుణ్యాన్ని డైరెక్టరేట్‌స్థాయిలో సాఫ్ట్‌వేర్ అభివృద్ధికి వినియోగిస్తున్నారు. వీరి పర్యవేక్షణలోనే ప్రాజెక్ట్ వేగంగా రూపుదిద్దుకుంటోంది.

**- డెడ్‌లైన్ ఫిక్స్..: జూన్ 12**

ఈ ప్రాజెక్ట్ పురోగతిపై ప్రతీ శనివారం సాయంత్రం 4.30గంటలకు ఉన్నతాధికారులు సమీక్ష నిర్వహిస్తున్నారు. విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే నాటికి (జూన్ 12) వ్యవస్థను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చేలా యుద్ధప్రతిపాదికన పనులు జరుగుతున్నాయి. ఇకపై ఫైళ్ల కదలికకోసం నిరీక్షణలు, పైరవీలకు తావుండదని విద్యాశాఖ వర్గాలు స్పష్టంచేస్తున్నాయి.





## ఈనెల 7న ఉపముఖ్యమంత్రి భట్టి పర్యటన

**- విద్యుత్ ఉపకేంద్రాల ప్రారంభం - శంకుస్థాపనలు**

**- పల్లగుట్టలో బహిరంగసభ ఏర్పాటు**

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ఈనెల 7వ తేదీన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్టేషన్‌ఘనపూర్ పర్యటన నేపథ్యంలో అన్నిఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ లతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి నియోజకవర్గంలో ఉపముఖ్యమంత్రి పర్యటనపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ నియోజకవర్గంలోని వేలేరు మండలం పీచర గ్రామ పంచాయతీలో నూతనంగా నిర్మించిన 132/33 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని, చిల్పూర్ మండలం కొండాపూర్ గ్రామంలో 33/11 కేవీ ఉపకేంద్రం, జఫర్గడ్ మండలం సాగరం గ్రామంలో 33/11 కేవీ ఉపకేంద్రం, రఘునాథపల్లి మండలం కుర్చపల్లి గ్రామంలో 33/11 కేవీ ఉపకేంద్రాలను ప్రారంభించనున్నారన్నారు.అలాగే చిల్పూర్ మండలంలో 33/11 కేవీ లింగంపల్లి, పల్లగుట్ట, నష్కల్ ఉపకేంద్రాలకు శంకుస్థాపన చేయనున్నారన్నారు.ఈ మేరకు ఉపముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.డిప్యూటీ సీఎం పర్యటనకు సంబంధించి శిలాఫలకాలఏర్పాటు, విద్యుత్, తాగునీరు, సభా ఏర్పాట్లలో ఎటువంటిలోపం లేకుండా చూడాలన్నారు.పలుమోడల్ స్టాళ్లను ఏర్పాటుచేసి రైతులు, మహిళా సంఘాలు, స్వయం సహాయక బృందాలు తమ ఉత్పత్తులను ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తయిన వాటిని ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని, సంబంధిత లబ్ధిదారులు సిద్ధంగా ఉండేలా చూడాలని ఆదేశించారు.ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా అన్ని కార్యక్రమాలు సమయపాలనతో నిర్వహించాలన్నారు.అదే విధంగా కొనుగోలుకేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని త్వరగా మిల్లులకు తరలించాలన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యటనలో భాగంగా ఎటువంటి తప్పిదాలకు తావులేకుండా అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని స్పష్టంచేశారు.సమీక్ష సమావేశంలో ఘనపూర్ ఆర్డీవో వెంకన్న, డీఏఓ అంబికా సోనీ, జెడ్పీ సీఈవో రంగారావు, ఏబీసీడీఓ రవీందర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవిలత, ఎస్సీసంక్షేమశాఖ అధికారి విక్రమ్, విద్యుత్‌శాఖ అధికారి సంపత్‌రెడ్డి, ఇతర సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





జనగామ వార్త

## నేల పరిరక్షణ అతిముఖ్యమైనది

**- మట్టి పరీక్షలు తప్పనిసరి**

**- వరి పంట అనంతరం పప్పుధాన్యాలు పండించాలి**

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ**

*జనగామ టౌన్, మే 4 ప్రభాతవార్త :*

నేల పరిరక్షణ అతిముఖ్యమైనదని, పంటలు పండించే విధానంలో వరిపంట అనంతరం తప్పకుండా పప్పుధాన్యాలను పండించాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగాసోమవారం జనగామ మండలంలోని చౌడారం గ్రామపంచాయతీ పరిధిలోగల రైతువేదికలో ఏర్పాటు చేసిన రైతుసంక్షేమ వారోత్సవాల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ నేలపరిరక్షణ అతి ముఖ్యమని, వరిపంట తరువాత తప్పకుండా పప్పు ధాన్యాలను పండించాలన్నారు.ప్రతీరైతు తమ భూమిలో మట్టి పరీక్షలు చేయించుకోవాలన్నారు.రైతులు తమభూమి సారాన్ని తెలుసుకోవడానికి తప్పనిసరిగా నేలపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. నేల ఆరోగ్యకార్డుల ద్వారా భూమిలో నత్రజని, భాస్వరం, పొటాష్, సూక్ష్మ పోషకాల స్థితిని తెలుసుకుని, అవసరమైన ఎరువులను సరైన మోతాదులో వినియోగిస్తే సాగుఖర్చులు తగ్గడంతోపాటు దిగుబడులు పెరుగుతాయని తెలిపారు.భూసార పరిరక్షణలో భాగంగా సేంద్రీయ ఎరువులు, పచ్చిఎరువులు, బయో ఫర్టిలైజర్ల వినియోగాన్ని పెంచాలని రైతులకు పిలుపునిచ్చారు.నేలఆరోగ్య పరిరక్షణ, సమతుల్య ఎరువుల యాజమాన్యం, ప్రకృతి వ్యవసాయం మీద వ్యవసాయశాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించారు.వివిధ రైతులకు మట్టి హెల్త్‌కార్డును కలెక్టర్ చేతుల మీదుగా అందించారు.అనంతరం ఏఈఓలు రాజేష్, అనిల్ రైతుల సందేహాలకు సమాధానాలు ఇచ్చి సాంకేతిక సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని, డిప్యూటీ డైరెక్టర్ అఫ్ అగ్రికల్చర్ అనితా, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రమాకాంత్, చీటకోడూరు సర్పంచ్ యాదగిరి, చౌడారం ఉపసర్పంచ్ ప్రవీణ్, రైతులు పాల్గొన్నారు.



## రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు

**-మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పొన్నాల లక్ష్మయ్య**

*రఘునాథపల్లి, మే 4 ప్రభాతవార్త :*

రైతుఏడ్చిన రాజ్యం బాగుపడదని, కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు రైతులను మోసం చేస్తున్నారని, రైతు సమస్యలను పట్టించుకోవడంలేదని మాజీమంత్రి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పొన్నాల లక్ష్మయ్య ఆరోపించారు. సోమవారం రఘునాథపల్లి మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపట్ల ఇదేవిధంగా నిర్లక్ష్యం ప్రదర్శిస్తే రానున్న రోజుల్లో రైతులపక్షాన పెద్దఎత్తున ఆందోళన చేపడుతామని ఆయన తెలిపారు. ఈనెల 6న బుధవారం వరంగల్‌లో జరిగే రైతు బహిరంగ సభకు పెద్దఎత్తున ప్రజలు రైతులు తరలిరావాలని ఆయన కోరారు. ప్రజలను కాంగ్రెస్ బిజెపిలు మోసంచేస్తున్నాయని వాటికి భవిష్యత్తులేదని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో జరిగిన ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రజాపాలన పేరుతో కాలయాపన చేస్తున్నారని ఆయన అన్నారు. సమావేశంలో మాజీ ఎంపీపీ, స్టేషన్‌ఘనపురం నియోజవర్గ ఇన్‌చార్జి వై.కుమార్‌గౌడ్, మండల నాయకులు ముసిపట్ల విజయ్, జిల్లా నాయకులు గూడ కిరణ్‌కుమార్, ద్యావర యాకయ్య, లోకుంట్ల సుజన్‌కుమార్, బండికుమార్, పార్టీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.



# శంకర్‌గౌడ్ కుటుంబానికి 5లక్షల చెక్కులను అందించిన ఎమ్మెల్యే

**-ఇందిరమ్మ ఇల్లు మంజూరి పత్రం అందజేత**

నర్సంపేట, మే 4, ప్రభాతవార్త



ఇటీవల ఆర్టీసీ సమ్మె సమయంలో పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్న ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబానికి సోమవారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఎమ్మెల్యే తరపున వారి సోదరుడు అజయ్ రెడ్డి వారి కుటుంబానికి నేడు సంబంధిత నగదును అందించారు. అదే విధంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రం అందజేశారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ భాస్కర్ ,రాష్ట్ర యువ నాయకులు పడిదల నవీన్ రావు,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, కౌన్సిలర్ వీణ విజేందర్ రెడ్డి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బైరి మురళి, పట్టణ కార్యదర్శి నాంపల్లి వెంకటేశ్వర్లు గౌడ్,నల్లబెల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్,నర్సంపేట మండల ఉపాధ్యక్షులు గజ్జిరాజు, మధు,రాజు, నల్లబెల్లి మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్, పట్టణ నాయకులు మండల నాయకులు రాము,గాని శ్రీనివాస్,గిరిగాని రమేష్, జిజ్జుల కార్తీక్,ఆర్టీసీ ఉద్యోగులు రూపిక సుమన్,కే రంగయ్య, మోహన్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

## శంకర్‌గౌడ్‌కు నివాళ్లర్పించిన ఆర్టీసీ డ్రైవర్స్

నర్సంపేట, మే 4, ప్రభాతవార్త



నర్సంపేట ఆర్టీసీ డ్రైవర్ కొల శంకర్ గౌడ్ దశదినకర్మ ముత్తోజిపేటలో సోమవారం నిర్వహించగా కార్మికుల కోసం ప్రాణ త్యాగం చేసిన శంకర్‌కు ఆర్టీసీ స్టాప్ అండ్ వర్కర్స్ ఘన నివాళులు అర్పించారు. ఒరుగంటి కొమ్మాలు నర్సంపేట స్టాప్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిపో సెక్రటరీ, డిపో అధ్యక్షులు కొలిశెట్టి రంగన్న, బీసీ సంఘంనర్సంపేట డిపో అధ్యక్షుడు కందికొండ మోహన్ పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేక ప్రభుత్వానికి పతనం తప్పదు

చెన్నారావుపేట, మే 4, ప్రభాతవార్త



రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బాల్నె వెంకన్న అన్నారు. ఈ నెల ఆరున హన్మకొండ హంటర్‌రోడ్డులో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే రైతు హంగామ సదస్సు వాల్ పోస్టర్‌లను స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడుతున్న ఇబ్బందులు ప్రభుత్వ పట్టించుకోవడం లేదన్నారు. కాంటాల ఆలస్యంతో రైతులు కేంద్రాల వద్దే పడిగాపులు కాస్తున్నారన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చక ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. కాగా ఈ బహిరంగ సభకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వస్తున్నందున అన్ని గ్రామాల నుండి పార్టీ కార్యకర్తలు, నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో తరళిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్‌యాదవ్, సొసైటి మాజీ చైర్మన్ మురహరి రవి, మండల ప్రధాన లకార్యదర్శి మాదారపు శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు కుసుమ నరేందర్, సర్పంచ్ బుర్ర సుదర్శన్‌గౌడ్, మెడబోయిన కుమార్, మాజీ కోఆప్షన్ ఎండి. రఫి, కేశవరెడ్డి, గుర్రం రవి, ములుక సాంబయ్య, మూడు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## దళిత ముద్దుబిడ్డ విజయ్ గెలుపై సంబరాలు

నెక్కొండ, మే 4, ప్రభాతవార్త

తమిళనాడులో దళిత జాతి ముద్దుబిడ్డ విజయ్ పార్టీ తమిళగవెట్రి కళగం (టీవీకె) పార్టీ అత్యధిక ఎమ్మెల్యే సీట్లు గెలిచి విజయకేతనం ఎగిరేసిన సందర్భంగా నెక్కొండ మండల కేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో టపాసులు కాల్చి విజయకేతన సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈదునూరి యాకయ్య మాట్లాడుతూ విజయ్ దళపతి గెలుపు దళిత బహుజన గెలుపుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పెరియర్ రామస్వామి జ్యోతిరావు పూలే లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని మనువాదాన్ని చీల్చి చెండాడి విజయకేతనం ఎగరవేసిన విజయ్ దళపతిని ఆదర్శంగా తీసుకొని రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు చైతన్యవంతులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు కందిక చెన్నకేశవులు, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ అసోసియేషన్ ఈదునూరి మహేష్, ఎమ్మార్పీఎస్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి వడ్డు కుమారస్వామి, అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు ఈదునూరి శివాజీ, మాజీ వార్డు సభ్యులు ఈదునూరి దిలీప్, మాజీ వార్డు సభ్యులు కందిక వీరస్వామి, ఈదునూరి కృష్ణ, కందిక రాజు కందిక శ్రీనివాస్, బిక్షపతి, రామచందర్, ఈదునూరిరాజు వలందాసు నాగేష్, దంతాల వెంకన్న, హరీష్, కనుకం కృష్ణ బస్కే శ్రీను, ఈదినూరి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## మహిళలకు కుట్టుమిషన్లు, రుణాలు అందించాలి

నల్లబెల్లి, మే 4, ప్రభాతవార్త



మహిళలకు స్వయం ఉపాధి పథకం ద్వారా 100 సబ్సిడీతో ఆటోమేటిక్ కుట్టు మిషన్లు బీసీ సంక్షేమ శాఖ ద్వారా అందిస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోనీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఓసిలలోని పేద మహిళా టైలర్లందరికీ ఆటోమేటిక్ కుట్టు మిషన్లు అందించాలనీ కోరూతూ ఏఐటీయూసీ అనుబంధ చేతి వృత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక నల్లబెల్లి ఎంపీడీవో ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికీ మెమోరాండం పంపించారు. ఈ సందర్భంగా సంఘం గౌరవ అధ్యక్షులు ఓదెల కవిత, అధ్యక్షులు కత్తి రమా కార్యదర్శి దిండు మమతలు మాట్లాడుతూ కుట్టు మిషన్ శిక్షణలో సర్టిఫికెట్ పొందిన వారు, వితంతువులు నిరుపేదలకు నియోజకవర్గానికి పూర్తి సబ్సిడీతో 1000 ఆటోమెటిక్ కుట్టు మిషన్లు అందించనున్నట్టు ప్రభుత్వం నిర్ణయించిన దరిమిలా నియోజకవర్గానికి 1000మందికి కాకుండా ఎంతమంది లేడీ టైలర్ లు ఉంటే అంతమందికీ ఎస్సీ ఎస్టీ బీసీ ఓసిలలోని నిరుపేద మహిళలకు కుట్టు మిషన్ లు పంపిణీ చేసే విధంగా ఈ పథకాన్ని రూపొందించాలనీ అన్నారు.సర్టిఫికెట్ లు ఉన్నా లేకున్నా, స్టిచ్చింగ్ చేస్తున్న మహిళలందరికీ ఈ పథకం వర్తింపచేయాలన్నారు.మహిళా టైలర్లందరికీ క్లాత్ ,స్టిచ్చింగ్ మెటేరియల్ కోసం బ్యాంకుల ద్వారా లక్షరూపాయల వరకు సబ్సిడీ ఋణాలు అందించి మహిళా టైలర్ వృత్తిని బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి సునీత, మంద కళ్యాణి, కంపెల్లి భారత, జంపాల లావణ్య, కీసరి అనిత, యార రజిత, అడ్డగట్ల భవాని, వేముల నవ్య, కోడూరు సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్యదర్శికి ఘన సన్మానం

నెక్కొండ, మే 4, ప్రభాతవార్త



మండలం లోని అలంకానిపేట గ్రామ పంచా యతీ కార్యాలయంలో గత ఆరు సంవత్సరాలు గా కార్యదర్శిగా విధులు నిర్వహించిన మధు బదిలీపై సంగెం మండలం సాపూర్ గ్రామ పంచాయతీకి వెళ్తున్న సందర్భంగా సోమవారం గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం నూతనంగా వచ్చిన పంచాయతీ కార్యదర్శి సురేష్ కూడా ఆహ్వానం పలుకుతూ శాలవతో సత్కరించి బొకే అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చీకటి శ్రీనివాస్ సొల్లేటి రవికుమార్, మంగశెట్టి కొమ్మాలు, కోలసారంగం, సూరం రమేష్ రెడ్డి, మాదాసు వెంకటేష్, కోరుకొండ కుమార్, బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు లక్కాకుల సంతోష్ కుమార్, గ్రామ పంచాయతీ సిబ్బంది, నర్సయ్య ఆదాం, శ్రావణ్, సతీష్, శ్రీకాంత్, కర్ణాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, వెటర్నరీ, ఏఎన్ఎం, హైస్కూల్ అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామ యువకులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలి

దుగ్గొండి, మే 4, ప్రభాతవార్త




రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు సాధించాలని శాస్త్రవేత్త డా.ప్రశాంత్ ఏడీఏ శ్రీనివాస్ అన్నారు. మండల రైతు వేదికలో సోమవారం 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వ్యవసాయం సాగు చేసే ముందు భూసార పరీక్షలు చేసుకోవాలన్నారు. రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి ప్రకృతిలో లభించే ఆకు కశాయాలతో పంటలపై పిచికారి చేయాలన్నారు. ప్రకృతి వ్యవసాయంపై రైతులు దృష్టి సారించాలన్నారు. రైతులు జీవన ఎరువులను వాడాలన్నారు. విత్తనాలు విత్తేముందు విత్తన శుద్ధి చేసి విత్తితే మేలైన పంటలు వస్తాయన్నారు. ఈ కార్యక్రంలో శాస్త్రవేత్త మానస, మండల వ్యవసాయాధికారి శ్యామ్, పశువైద్యాధికారి సోమశేఖర్, శారద, ఏవో హనుమంతు రైతులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి

దుగ్గొండి, మే 4, ప్రభాతవార్త

గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే జన్మించే పసిపాపలు ఆరోగ్యంగా జన్మిస్తారని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు బీపీ, షుగర్ రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం రవాణా సౌకర్యం, మందులు అందిస్తారన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందేవిధంగా చేస్తామన్నారు. ఈ వేసవి కాలంలో ప్రజలు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డా.రాకేష్, సిహెచ్‌వో సలోమి, స్టాఫ్ నర్సు సమిత, జ్యోతి, హెచ్‌వి సంధ్యారాణి, ఎల్టీ స్వప్న, ఏఎన్ఎంలు సునిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# మక్క జొన్న పంటలు కోల్పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**దగ్ధమైన మక్క జొన్న పంటల పరిశీలన**

**రైతులను ఓదార్చిన ఎమ్మెలే**

**కంటతడి పెట్టిన రైతులు**

**చిట్యాల, మే 4 ప్రభాతవార్త:**

ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ రూపంలో మంటలకు ఆహుతి కావడంతో చేతికి అందిన పంటలు కోల్పోయి రైతన్నలు దుక్కసాగరంలో మునిగిపోయారు. మక్క జొన్న పంటలు కోల్పోయిన రైతులను ఓదార్చేందుకు సోమవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్వయంగా గ్రామానికి వచ్చారు. అగ్నికి ఆహుతి అయిన మొక్క జొన్న పంటలను పరిశీలించి, రైతులను ఓదార్చారు. పంటలు నష్టపోయిన రైతుల వివరాలను సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం తరఫున నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. తీవ్ర



ఉష్ణోగ్రతను లెక్కచేయకుండా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మొక్కజొన్న వంటలు దగ్ధమైన ప్రదేశాన్ని కలియతిరిగి పరిశీలించారు. గ్రామానికి చెందిన ఆరేల్లి కృష్ణమూర్తి 4 ఎకరాల మక్క జొన్న పంట, బొజ్జం సదయ్య 2 ఎకరాలు, గోపగాని చిన్న వెంకటేశ్వర్లు 4 ఎకరాలు, గోపగాని రవీందర్ 4 ఎకరాలు, గోపగాని ఆనందం కు సంబంధించిన 2 ఎకరాల మక్క జొన్న శనివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో కోసిన పంట దగ్ధమైన విషయం తెలిసిందే.. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పంటలు దగ్ధమైన ప్రదేశాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన మొక్కజొన్న పంటలు అగ్నికి ఆహుతి కావడం విచారకరమని అన్నారు. పంటలు కోల్పోయిన రైతులు మనోధైర్యంతో ఉండాలని కోరారు. ఎండలు తీవ్రంగా ఉన్న సమయంలో షార్ట్ సర్క్యూట్ ప్రమాదం జరగడం దురదృష్టకరమన్నారు. విద్యుత్ శాఖ అధికారులు వేసవికాలంలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారుల నిరక్ష ్యంల మూలంగా రైతులు తమ పంటలను కోల్పోవడం జరిగిందని మండిపడ్డారు. విద్యుత్ శాఖ అధికారులు దీనిపై సమగ్రమైన విచారణ జరిపి రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని అన్నారు. ప్రభుత్వం తరఫున నష్టపరిహారం చెల్లించి , ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా విద్యుత్ శాఖ అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిరక్ష ్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎమ్మెల్యే వెంటా మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి, తహసిల్దార్ వసంతరావు, ఎంపీడీవో జయశ్రీ, ఏవో శ్రీనివాస్ రెడ్డి, ట్రాన్స్ కో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు , రైతులు, గ్రామస్తులు ఉన్నారు.

# రేణుక ఎల్లమ్మ ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**ఆలయ వార్షిక వేడుకల్లో పాల్గొని**

**ప్రత్యేక పూజలు**

**భక్తి భావంతో పులకరించిన**

**ఆలయ ప్రాంగణం**

**ఘనంగా రేణుక ఎల్లమ్మ గుడి 5వ**

**వార్షికోత్సవ వేడుకలు**

**చిట్యాల, మే 4 ప్రభాతవార్త:**

రేణుక ఎల్లమ్మ , కంఠ మహారాజ్ ల ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన రేణుక ఎల్లమ్మ 5వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. గౌడ కులస్తులంతా గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న వేడుకలు అంబరాన్ని అంటాయి. ఊరేగింపులు, హోమాది కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం అంతా భక్తి భావంతో పూలకరిస్తోంది.



కార్యక్రమానికి సోమవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. గౌడ కులస్తులంతా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే రేణుక ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గీత వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న గౌడ కులస్తులను రేణుక ఎల్లమ్మ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సహిస్తూ, జీవనోపాధిని కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. గౌడ కులస్తుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఇందులో భాగంగా గౌడ న్నలకు సేఫ్టీ మోకులను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు ఆలయ ప్రహరీ నిర్మాణానికి, దారి కోసం కల్వర్టు నిర్మాణానికి సహకరించాలని కోరారు స్పందించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వాటి నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిసింది. అనంతరం గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర లక్ష ్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. వేడుకల సందర్భంగా స్థానిక సర్పంచ్ తౌటం లక్షి ్మ అంతయ్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, మార్కెట్ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ,గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష ్మణ్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, గౌడ సంఘం ఉపాధ్యక్షుడు పెరుమాండ్ల రాజు, డైరెక్టర్లు గుర్రపు రాజు, బుర్ర రాజ్ కుమార్, ఆమదాలపల్లి శ్రీనివాస్ గౌడ్, బుర్ర నరేష్ గౌడ్, గౌడ కులస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గోదాంలో వడ్ల నిల్వలను తనిఖీ చేసిన తహశీల్దార్ సునీత

**మొగుళ్లపల్లి, మే4, ప్రభాత వార్త,:**



మండల కేంద్రంలోని మొక్కజొన్న నిల్వ గోదాంను సోమవారం తహశీల్దార్ జె. సునీత ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాంలో నిల్వ ఉంచిన ధాన్యం బస్తాలను ఆమె పరిశీలించారు. ప్రస్తుతం ఈ గోదాంలో 7000 వడ్ల బస్తాలు నిల్వ ఉన్నాయని, గోదాం సామర్థం ఎక్కువగా ఉన్నందున మరిన్ని బస్తాలను నిల్వ చేసేందుకు అవకాశం ఉందని ఆమె పేర్కొన్నారు.ధాన్యం నిల్వ విషయంలో నిబంధనలు పాటించాలని, రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి సురెందేర్, పీఏసీఎస్ (పీఎసీఎస్) చైర్మన్, సివిల్ సప్లయ్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ

**మొగుళ్ళపల్లి, మే 4, ప్రభాత వార్త:**

మండల కేంద్రంలో ఉపాధి హామీ కూలీలకు సర్పంచ్ చాట్ల విజయ మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిడిఓ సురేందర్ హాజరై పనులను పరిశీలించారు.కూలీలు కొలతల ప్రకారం పనిచేసి పూర్తి వేతనం పొందాలని సూచించారు.పని ప్రదేశంలో చలువ పందిళ్లు, తాగునీరు, ఓఆర్ఎస్ కిట్లను తనిఖీ చేశారు.కార్యక్రమంలో ఏపీవో మాధవి, సెక్రటరీ నరేష్, ఉప సర్పంచ్ హిమబిందు మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు.






## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నేతలు

**చిట్యాల, మే 4 ప్రభాతవార్త :**



మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన మూల రాజమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. మృతురాలి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ లు పరామర్శించి, ఓదార్చారు. మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. వారి వెంట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్లకొండ కుమార్, యువజన కాంగ్రెస్ నాయకుడు అల్లం రాజు తదితరులు ఉన్నారు.

## పీసీసీ అధ్యక్షుడిని కలిసిన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మధు వంశీకృష్ణ

**చిట్యాల, మే 4 ప్రభాతవార్త:**



జిల్లా పర్యటన కోసం వచ్చిన పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా పర్యటన సందర్భంగా పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ వచ్చి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కార్యకర్తలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మధు వంశీకృష్ణ జిల్లా పర్యటనకు వచ్చిన పిసిసి అధ్యక్షుడికి స్వాగతం పలికారు. మధువంశివంట యూత్ కాంగ్రెస్ మండల అల్ల కొండ కుమార్, యువజన సంఘం నాయకుడు అల్లం రాజు తదితరులు ఉన్నారు.

## మొగుళ్లపల్లిలో రైతు వారోత్సవాలు ప్రారంభం

**మొగుళ్లపల్లి, మే4, ప్రభాత వార్త, :**

మండల కేంద్రంతో పాటు ముల్కలపల్లి, రంగాపూర్, వేములపల్లి, పర్లపల్లి రైతు వేదికల్లో సోమవారం 'రైతు వారోత్సవాలు' ఘనంగా ప్రారంభమయ్యాయి. 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ సదస్సులో ఏఓ సురేందర్ రెడ్డి, తహశీల్దార్ సునీత, ఎంపీడీఓ సురేందర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు భూసార పరీక్షల కార్డులు పంపిణీ చేసి, మట్టి నమూనాల సేకరణ, నానో ఎరువుల వాడకం, సేంద్రియ సాగుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈఓలు మాళవిక, భవాని, శ్రీకాంత్, నూతన్ ప్రసాద్, అభినయ్, సర్పంచ్ విజయ, ఉపసర్పంచ్ హిమబిందు పాల్గొన్నారు



# అకాల వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

**-వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర మంత్రులు**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**



అకాల వర్షాలతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర మంత్రులు అన్నారు. సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్‌లతో మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, అట్లూరి లక్ష్మణ్‌లు మాట్లాడారు. అకాల వర్షంతో దాన్యం తడిచే పరిస్థితుల నేపథ్యంలో రైతులు నష్టపోకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. వాతావరణ సూచనలు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ వర్ష సూచన సమయంలో రైతులను అప్రమత్తం చేయాలన్నారు. జిల్లాల కలెక్టర్లు దాన్యం కొనుగోలు ప్రక్రియను అత్యంత బాధ్యతతో, సమన్వయంతో నిర్వహించాలన్నారు. ఈ సీజన్‌లో అధిక దాన్యం ఉత్పత్తి నమోదైనందున కొనుగోలు ప్రక్రియ మరింత సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. ధాన్యం రవాణాలో ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే స్పందించి పరిష్కారించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేయాలని, టార్పలిన్‌ల కొరత లేకుండా చూసుకోవాలని, రైతుమిల్లర్లతో సమన్వయంగా ఉంటూ అవసరమైన గోదాం, మార్కెట్ యార్డుషెడ్డుల్లో దాన్యం భద్రపరుచాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మహబూబాబాద్ ఐడిఓసి నుండి కలెక్టర్ స్నేహశబరీస్, అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్‌లు పాల్గొన్నారు. ఈ మేరకు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో దాన్యం కొనుగోలును వేగవంతం చేయాలన్నారు. కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. దాన్యం కొనుగోలు అయిన 24గంటల్లోపే ట్యాబ్ ఎంట్రీ పూర్తిచేయాలని, ఎక్కడైనా సమస్య తలెత్తినా వెంటనే పరిష్కరించాలని, కొనుగోలు చేసిన వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ అయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## రైతులకు సాయిల్ హెల్త్‌కార్డుల పంపిణీ

**-మండల వ్యవసాయ అధికారి రాజు**

**బయ్యారం,మే4,ప్రభాతవార్త:**



బయ్యారం మండలంలోని అన్ని రైతువేధికల్లో 99రోజుల ప్రజాపాలనలో భాగంగా రైతు వారోత్స వాలు ఘనంగా నిర్వహించారు. కొత్తపేట రైతువేధికలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి నామాలపాడు సర్పంచ్ వర్స దీప హాజరై సుస్థిర వ్యవసాయ ప్రాముఖ్యతపై రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఏవో రాజు రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. మట్టి పరీక్షల ప్రాముఖ్యత, సమగ్ర పోషక నిర్వహణ, సహజ వ్యవసాయం, పంట అవశేషాల దహనం నివారణ, యాసంగి పంటకు అనుకూలమైన వరి రకాలు, నానో యూరియా, నానో డీఏపీ, నీమ్ ఆయిల్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్‌తో కలసి రైతులకు సాయిల్ హెల్త్‌కార్డులు పంపిణీ చేశారు. అలాగే రైతులతో కలసి మట్టి ఆరోగ్య పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. డ్రోన్ ద్వారా నానో యూరియా ప్రయోగాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయిల్‌ఫామ్ రైతు బానోత్ వీర్య మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్ సాగు ద్వారా లాభాల గురించి రైతులను ప్రొత్సహించారు. ఏఈవో నాగరాజు, ఆయిల్‌ఫామ్ కోఆర్డినేటర్ జగదీష్ పాల్గొన్నారు.

## ప్రజావాణి ధరఖాస్తులు పరిష్కరించాలి

**మహబూబాబాద్ టౌన్,మే4,ప్రభాతవార్త:**



ప్రజావాణిలో ప్రజలు అందించిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మండలంలోని పర్వతగిరి గ్రామానికి చెందిన యాకమ్మ తనకు గ్రామంలో ఉన్న వ్యవసాయ భూమిలో గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంలో కొంతభాగం పోయిందని దానికి నష్టపరిహారం చెల్లించాలని కోరారు. పట్టణంలోని సిద్దార్ధమెస్ యాజమాని ఎంఎల్‌సీ ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటనలో భోజనాలు సప్లై చేసిన ఖర్చులు ఇప్పించాలని కోరారు. కురవి మండలం అయ్యగారిపల్లి గ్రామానికి చెందిన కందయ్య తనకు ముగ్గురు కుమారులని భూమిని ముగ్గురికి పట్టాచేసి ఇచ్చానని ఇప్పుడు తన ఆరోగ్యం సహకరించడంలేదని తనను ఎవరు పట్టించుకోవడం లేదని న్యాయం చేయాలని కోరారు. ప్రజావాణిలో మొత్తం 110ధరఖాస్తులు రాగా పరిష్కార నిమిత్తం ఆయా శాఖల అధికారులకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అకాల వర్షంతో రైతులకు నష్టం

**-రైతులకు ప్రభుత్వ సహాయం అందిస్తాం**

**-ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్**

**మరిపెడ,మే4,ప్రభాతవార్త:**

మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం గ్రామంలోని దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ సందర్శించారు. ఆదివారం కురిసిన అకాల వర్షానికి నష్టపోయిన రైతులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని ప్రభుత్వం తరుపున అవసరమైన సహాయం అందజేస్తామని హామి ఇచ్చారు. అకాల వర్షాల వలన పంటనష్టపోయిన రైతులకు తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నూకల అభినవ్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ సునీతరవీందర్‌రెడ్డి, తాజుద్దిన్, అంబరీష్, అఫ్జల్, వెన్నెల నాగరాజు, పటేల్ దుర్గయ్య, పానుగోత్ రాంలాల్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రాజకీయాలు చెయ్యకండి

**-ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**బయ్యారం,మే4,ప్రభాతవార్త:**



ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోసిన రైతులందరి దాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాల్లో రాజకీయం చెయొద్దని ఎమ్మెల్యే అన్నారు. సోమవారం మండలంలోని గంధంపల్లి, బయ్యారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. గన్ని బస్తాల కొరత, కాంటాల నిర్వహణ, లారీల్లో దాన్యం తరలింపుపై వర్షం వస్తే దాన్యం తడిసిపోతుందని రైతులు ఎమ్మెల్యేకు పిర్యాదు చేశారు. స్పందించిన ఎమ్మెల్యే గన్నిబస్తాల కాంట్రాక్టర్‌కు ఫోన్ చేసి గన్ని బస్తాలు వెంటనే కొనుగోలు కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో కొంతమంది నాయకులు రాజకీయం చేస్తున్నారని రైతులకు ధైర్యం చెప్పవలసిన నాయకులే వారిని పక్కదారిపట్టించే విధంగా రైతులతో ప్రభుత్వంపై ఉసిగొలుపుతున్నారని మండిపడ్డారు. ఎప్పటికప్పుడు రైతుల దాన్యం వివరాలను నమోదు చేయాలని ఏవో రాజును ఆదేశించారు. రైతుల పట్ల అశ్రద్ధ వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతుల దాన్యం తడువకుండా గిడ్డంగులలో నిలువచేసే విధంగా చర్యలు తీసుకుంటామని రైతులకు ఎమ్మెల్యే హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు నాగరాజు, సీఐ రవీందర్, ఏవో రాజు, సొసైటి మాజీ ఛైర్మన్ మధుకర్ రెడ్డి, కొత్తపేట సర్పంచ్ ప్రవీణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కోయగూడెంలో చలివేంద్రం ఏర్పాటు

**బయ్యారం,మే4,ప్రభాతవార్త:**



బయ్యారం మండలం కోయగూడెం పంచాయతీలో సర్పంచ్ లింగానాయక్, ఉప సర్పంచ్ గొంది రాంబాబు ప్రత్యేక చొరవతో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతం నుండి సొంత పనుల కోసం బయ్యారం మండల కేంద్రానికి వచ్చిపోయే వారికి వేసవి కాలంలో దాహార్తిని తీర్చుట కొరకు చల్లని మంచినీటిని ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తెలిపారు. చలివేంద్రం ఏర్పాటుతో ప్రజలు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ పూసం నాగేంద్రబాబు, సూర్నపాక శ్రీను, పూసం వెంకటేశ్వర్లు, కాయం రామాదేవి, గుంట లక్ష్మి, యూత్‌కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్వీయ గణనలో వివరాలు నమోదు చేసుకున్న కొత్తపేట సర్పంచ్



**బయ్యారం,మే4,ప్రభాతవార్త:**

మండలంలో ఏప్రిల్ 26నుండి ప్రారంభమైన స్వీయ జగగణన కార్యక్రమంలో భాగంగా కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్ తన వివరాలను ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకున్నారు. మొత్తం 33ప్రశ్నలతో కూడిన ఈ సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియను పిఆర్‌టియు మండల అధ్యక్షుడు మోహన్, సత్యనారాయణ సర్పంచ్‌కు వివరించారు. ఈ నెల 10వ తేదీ వరకు ప్రజలు స్వయంగా ఆన్‌లైన్‌లో తమ వివరాలను నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పౌరులందరికి సమానంగా సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందించాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. దీనికోసం కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకొని అభివృద్ధి ప్రణాళికల్ని రూపొందించడం అవసరమని ఈ లక్ష్యసాధనలో జగగణన కార్యక్రమం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ఈ జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సర్పంచ్ ప్రవీణ్‌నాయక్ పిలుపునిచ్చారు.

## తడిసిన దాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**గార్ల,మే4,ప్రభాతవార్త:**



ఎలాంటి నిబంధనలు లేకుండా అకాల వర్షానికి తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని బిఆర్‌ఎస్ పార్టీ మండల నాయకులు, మాజీ ఎంపిటిసి శీలంశెట్టి రమేష్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కొనుగోలు చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం సకాలంలో కొనుగోలు కేంద్రాలు తెరిచి ఉంటే అకాల వర్షానికి దాన్యం తడిసి ముద్దయ్యేవి కావని, ఇది ప్రకృతి వైపరిత్యం కాదని ముమ్మాటికి ప్రభుత్వ నిర్లక్ష్యమేనని ఆరోపించారు. పంటనష్టపోయిన రైతులకు ఏకరాకు రూ.40వేల చొప్పున తక్షణమే పరిహారం చెల్లించాలని దాన్యం సేకరణలో జాప్యం చేసిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇప్పటికైనా ప్రభుత్వం నిద్రమత్తు వదిలి యుద్ధప్రాతిపదికన కొనుగోలు ప్రక్రియను పూర్తిచేయాలని లేనియెడల ప్రభుత్వం రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

## బీజేపీ విజయంపట్ల హర్షం..

### - కొడకండ్ల చౌరస్తాలో బీజేపీ నాయకుల సంబరాలు

*కొడకండ్ల, మే 4 ప్రభాతవార్త :*

భారతీయ జనతాపార్టీ మండలఅధ్యక్షులు పులిగిల్ల ఉపేందర్ ఆధ్వర్యంలో మూడు రాష్ట్రాల్లో బిజెపి అద్భుతమైన విజయం సాధించడంపట్ల హర్షంవ్యక్తం చేస్తూ కొడకండ్ల చౌరస్తాలో సోమవారం పెద్దఎత్తున బాణసంచా కాల్చి, సీట్లు పంచి విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకుర్తి అసెంబ్లీ కో కన్వీనర్ కోటేశ్వర్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఐదురాష్ట్ర ఎన్నికలు జరిగితే భారతీయ జనతాపార్టీ మూడురాష్ట్రాల్లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా మిగిలిన రాష్ట్రాలలో ఓటింగ్‌శాతం పెంచుకుని బలమైన పార్టీగా ఎదిగిందన్నారు. ముఖ్యంగా పశ్చిమబెంగాల్లో మమతా బెనర్జీ ప్రభుత్వంలో హిందువులపై జరిగిన దాడులదృష్ట్యా ఈసారి ఖచ్చితంగా భారతీయ జనతాపార్టీ ఏర్పాటుకై చేసిన సంకల్పం తీసుకొని నరేంద్రమోడీ, అమిత్ షా చరిష్మాతో పశ్చిమబెంగాల్లో నేడు కాషాయజెండా ఎగురవేసిందన్నారు. ఇదే ఉత్సాహంతో తెలంగాణ రాష్ట్రంలో కూడా భారతీయ జనతాపార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మోడపల్లి సోమన్న, రాయరపు కన్నయ్య, ముంజాల శ్రీనివాస్, బెల్లంకొండ ఉపేందర్, మేటి శ్రీనివాస్, మండలప్రధాన కార్యదర్శులు దామెర ఆంజనేయులు, ఉప్పులమహేష్, మండల నాయకులు సాయి దుర్గ, రామకృష్ణ, బోయిని కమలాకర్, రాపోలు ఉమేష్, మసరం ఉపేందర్, అజయ్ నాయక్ వల్లపు మహేష్, నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి అండగా వార్డు సభ్యుడు

### గోపందాస్ కృష్ణ తక్షణ సహాయంగా 50 కేజీల బియ్యం అందజేత

*ఇనుగుర్తి, మే 4, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో ఇటీవల తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన గుండెబోయిన లక్షి ్మ నర్సు కుటుంబానికి స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు అండగా నిలిచారు. లక్షి ్మ నర్సు మరణంతో తీవ్ర విషాదంలో ఉన్న ఆయన కుటుంబాన్ని



పరామర్శించి, వారికి మనోధైర్యాన్ని కల్పించే ఉద్దేశ్యంతో 8వ వార్డు సభ్యులు గోపం దాసు కృష్ణ ముందుకొచ్చారు. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబానికి తక్షణ అవసరాల నిమిత్తం తన వంతు హార్దిక సహాయంగా 50 కేజీల బియ్యాన్ని ఆయన స్వయంగా అందజేశారు. కష్టకాలంలో ఉన్న పేద కుటుంబాలను ఆదుకోవడం సాటి మనిషిగా మనందరి బాధ్యత అని, భవిష్యత్తులోనూ ఆ కుటుంబానికి అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక బిఆర్ఎస్ నాయకులు గాడుదుల రాజన్న, గుండెబోయిన అశోక్ తదితరులు బాధిత కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆపద సమయంలో స్పందించి సాయం చేసిన వార్డు సభ్యులు కృష్ణకు మరియు నాయకులకు మృతుని కుటుంబ సభ్యులు మంద వెంకన్న తదితరులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




## పండించిన పంటలు అమ్మడానికి ఇన్ని కష్టాల నాన్నా?

### "ఐకేపీ సెంటర్ నుండి తరలించి మధ్యదళారులకు అమ్ముకుంటున్న రైతు'

*నర్సింహులపేట, మే4 ప్రభాతవార్త*

!పండించిన పంటలు అమ్మడానికి ఇంత కష్టమా నాన్నా అని నరసింహులపేట మండలం ముంగిమడుగు గ్రామానికి చెందిన రైతు కుమారుడు శ్రీకాంత్ తన తండ్రి కష్టాన్ని చూసి చెలించిపోయి ప్రభుత్వం ప్రకటించే మద్దతు ధర కోసం ఇన్ని కష్టాలు పడడం ఎందుకు నాన్న అంటూ సోమవారం మండల కేంద్రంలోని ఐకెపి సెంటర్లో గత 20 రోజుల క్రితం పోసిన మొక్కజొన్న పంటను అమ్మలేక విసుగుచెంది సెంటర్ నుండి తోలుక వెళ్లి 1800 రూపాయల ధరతో తన పంటను అమ్ముకోవడం జరిగిందని ఐకెపి సెంటర్లో ఈ రోజు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కష్టపడి పండించి చేతికంది వచ్చిన పంటను ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరకు అమ్ముకుందామని కొనుగోలు కేంద్రాలకు వెళ్తే దోపిడీ చేస్తూ నిర్వాహకులు నిండా ముంచుతున్నారని ఆ రైతు ఆవేదన వ్యక్తం చేస్తూ, తిరిగి దళారుల వద్దనే అమ్ముకుంటానని కొనుగోలు కేంద్రంలో పోసిన మక్కలను తిరిగి తీసుకువెళ్లి దళారులకే విక్రయించిన సంఘటన మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలోని పీఏసీఎస్ కొనుగోలు కేంద్రంలో సోమవారం జరిగింది. మండలంలోని ముంగిమడుగు గ్రామానికి చెందిన



రైతు దొంతు శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం..తనకు ఉన్న ఎకరం భూమిలో మొక్క జొన్న పంటను సాగు చేశాడు. చేతికొచ్చిన పంటను ప్రభుత్వం కల్పించిన మద్దతు ధర ఆశతో నర్సింహులపేట మండల కేంద్రంలోని పీఏసీఎస్ మక్కల కొనుగోలు కేంద్రంలో 20 రోజుల క్రితం 35 బస్తాల మక్కలను పోశాడు. జాప్యం చేస్తూ కాంటాల్లో తరుగు పేరుతో బస్తా కింద కిలో అదనంగా 300 గ్రాములు తీస్తున్నారని బస్తాలను లారీలకు ఎక్కించాక డ్రైవర్లకు బేటా ఇవ్వాలని బస్తాకు రెండు రూపాయలు వసూలు చేస్తూ నిండా ముంచుతున్నారని వాపోతూ ఆవేదన వ్యక్తం చేశాడు. బయట దళారుల బెడదను నుంచి రైతులను ఆదుకోవాలనే ప్రభుత్వ లక్ష్యానికి ఇక్కడ ఉన్న నిర్వాహకులు తూట్లు పొడుస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆ రైతు ఆవేదన వ్యక్తం చేస్తూ సంబంధించిన ఉన్నతాధికారులు చొరవ తీసుకొని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాడు. దీనిపై సీఈఓ వివరణ కోరగా సెంటర్లో ఇలాంటివి జరుగుతున్నదని తన దృష్టికి రాలేదని ఆయన పేర్కొన్నారు.

# గడప లోపలే కులం.. గడప దాటితే హిందువులం

## భక్తిశ్రద్ధలతో హనుమాన్ స్వాముల శోభాయాత్ర

### ఇనుగుర్తిలో ఘనంగా హిందూ సమ్మేళనం

*ఇనుగుర్తి, మే 4, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని లక్షీ ్మనరసింహ స్వామి గుడి ప్రాంగణంలో గల పెద్ద వినాయక వేదిక వద్ద సోమవారం సాయంత్రం హిందూ సమ్మేళనం కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సమ్మేళనానికి సభాధ్యక్షులుగా ఆలయ పూజారి తిరునహరి కృష్ణమాచార్యులు వ్యవహరించగా, ముఖ్య అతిథిగా వెలికట్టెలోని జగద్గురు గీతా ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీ శ్రీ శ్రీ జ్ఞాన చైతన్యానంద స్వామీజీ విచ్చేసి భక్తులకు మార్గనిర్దేశం చేశారు. ప్రధాన వక్తగా మానుకోట జిల్లా కార్యవాహ పింగిలి శ్రీనివాస్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. గడప లోపల కులం.. గడప దాటితే హిందువులం.. ప్రియ బంధువులం అనే నినాదంతో హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేయాలని, సనాతన ధర్మ రక్షణ కోసం హిందూ బంధువులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. అంతకంటే ముందు ఉదయం సమయంలో గ్రామ ప్రధాన వీధులలో హనుమాన్ స్వాములు డీజే పాటలు, డప్పు చప్పుల్లతో నిర్వహించిన శోభాయాత్ర భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. శోభాయాత్ర అనంతరం స్వాములకు అల్పాహారం, భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో కమిటీ ప్రతినిధులు, సభ్యులు కీలక పాత్ర పోషించి అన్నీ తానై వ్యవహరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తమ్మడపల్లి కుమార్, కమిటీ బాధ్యులు విద్యాపురం నాగేశ్వరరావు, వద్దిరాజు దేవేందర్, వద్దిరాజు వెంకటేశ్వర్లు, గాయపు జయపాల్ రెడ్డి, కాలేరు నేతాజీ, గాజుల శ్రీను, గండు నాగన్న, పొన్నం కవిత, రాయిలి కవిత, పోలోజు సుధాకర్, శాల్వ నవీన్, కముటం హైమ, పింగిలి శ్రీనివాస్, కాల్సాని ప్రభాకర్ రెడ్డి, హనుమాండ్ల అంజిరెడ్డి, పల్ల వీరేశ్, పోలెపల్లి వెంకటేశ్వర్లు, పరుపాటి నర్సింహా రెడ్డి, గాడుదుల గణేష్, వల్లంల రాజేందర్, ఓరుగంటి శంకరయ్య, చిన్నాల కట్టయ్య, వల్లంల మురళి, దుంపల సందీప్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి పరిసర ప్రాంతాల హిందూ బంధువులు తమ కుటుంబ సమేతంగా భారీ సంఖ్యలో పాల్గొన్నారు.









## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

*నరసింహుల పేట మే 4 ప్రభాతవార్త*

మండలంలోని పెద్దనాగారం అజ్మీర తండా గ్రామపంచాయతీ పరిధిలోని బుడ్డ తండకు చెందిన బానోతు వెంకన్న రాజి లక్షి ్మ కుమారుడు శీను అనిత రిసెప్షన్కు మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ సోమవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## రైతుల పొలాల్లో భూసార పరీక్షలు తప్పనిసరి

**- జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోనీ**

దేవరుప్పుల, మే 4 (ప్రభాతవార్త) : రైతులు తమపొలాల్లో భూసార పరీక్షలు చేయించుకోవడం తప్పనిసరని, దీనివల్ల పోషకాలలోపాలను గుర్తించి తద్వారా సమగ్ర పోషక యాజమాన్యాన్ని పాటించవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం



దేవరుప్పుల మండలకేంద్రంలోని రైతువేదికలో రైతువారోత్సవాలు నిర్వహించగా ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమెరైతులకు సాయిల్ హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం నానో ఎరువులు, మట్టి నమూనా పరీక్షలు, ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సమావేశం జరుగగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం రెవెన్యూ గ్రామానికి ఒక సాయిల్ వాలెంటర్ ను నియమించిందని, రైతులంతా భూసార పరీక్షలు చేయించుకుని రిపోర్టు ఆధారంగా నేలఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ, జీవన ఎరువుల వైపు రైతులు దృష్టి సారించాలన్నారు. దీనివల్ల రైతులకు పెట్టుబడి తగ్గి దిగుబడి పెరగడంతో లాభదాయకంగా ఉంటుందన్నారు. సాంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియాలో ఎంతోలాభదాయకంగా ఉంటుందన్నారు. నానో యూరియా వాడటంవల్ల నేరుగా పత్రాలపైపడి పత్రరంధ్రాల ద్వారా అమోనికల్ నైట్రేట్ రూపం నుంచి నైట్రేట్ రూపంలోకి మారుతుందన్నారు. నానో యూరియా వాడటంవల్ల వాతావరణానికి హానికరం కాదని వివరించారు. కార్యక్రమంలో డిడిఏ స్పెషల్ ఆఫీసర్ అనిత, టెక్నికల్ ఏవో నిర్మల, మండల వ్యవసాయ అధికారి దివ్య, ఏఈఓ సాగర్, ఇతరగ్రామాల ఏఈవోలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

నర్మెట, మే 4 (ప్రభాతవార్త) : ప్రభుత్వం అందిస్తున్న పథకాలను, సబ్సిడీ వ్యవసాయ పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అక్కిరెడ్డి కరుణాకర్‌రెడ్డి తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నర్మెట మండలకేంద్రంతోపాటు వెల్దండ, మచ్చుపాడు రైతువేదికలలో రైతు వారోత్సవాలను సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ భూపరీక్షల యొక్క ఆవశ్యకత మట్టినమూనా, తీయు పద్ధతి, సమగ్ర ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ప్రకృతి వ్యవసాయం, రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకం, నూతన వరివంగడాలతో అధిక దిగుబడుల గురించి సభలలో అధికారులు వివరించారు. కార్యక్రమంలో ఎంఈఓ మడిపల్లి ఐలయ్య, గ్రామ సర్పంచులు గోపగోని శ్రీధర్‌గౌడ్, ఆంజనేయులు, లింగాల హైమా, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు ఖాజా నసిరుద్దీన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి నాయకుల సంబరాలు

కొత్తగూడ మే 04 (ప్రభాత వార్త) : పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి మూడు రాష్ట్రాలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించినందుకు క మండల కేంద్రం లో బాణాసంచా కాల్చి విజయోత్సవ సంబరాలు నిర్వహించడం జరిగిందని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర కన్వీనర్ బోడ నవీన్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యాదగిరి మురళి, ప్రవీణ్ చారి, తోటకూరి మధు, వజ్జ రవి, హరిలాల్, యాకయ్య, బిక్షపతి, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

గూడూరు, మే 4, ప్రభాతవార్త : మండలంలోని మట్టెవాడ, శ్రీహనుమాన్‌తండా ఉమ్మడి గ్రామపంచాయతి



పరిధిలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించినట్లు హనుమాన్‌తండా సర్పంచ్ అజ్మీర రమేష్‌నాయక్ తెలిపారు. ఈ ప్రాంత రైతులు ఈ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దివాకర్, పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ యాకుబ్‌పాషా, మాజీ సర్పంచ్ వాసం సమ్మయ్య, కాంగ్రెస్‌పార్టీ గ్రామ అధ్యక్షుడు వాసం వీరస్వామి, పొట్టయ్య, సోనియా, నరసయ్య, లింగేశ్వర్, బాలు, శ్రీనివాస్, లచ్చ, లింగ్య, సెంటర్ ఇంచార్జిలు నరేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నట్లు సర్పంచ్ తెలిపారు.

## రైతు కుటుంబానికి పరామర్శ

కేసముద్రం, మే 4, ప్రభాతవార్త



మండలంలోని తాళ్లపూస పల్లి గ్రామంలో ఆదివారం పిడుగు పడి బత్తుల సమ్మయ్య అనే రైతుకు చెందిన మూడు పశువులు మృతి చెందడంతో ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఆ రైతును పరామర్శించి రూ. 5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం మండలంలోని పలు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల దగ్గరకు వెళ్లి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారులతో మాట్లాడి వెంటనే మొక్కజొన్నలను కాంటాలు అయ్యేటట్లుగా చూడాలని రైతులకు బస్తాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రావుల రవిచంద్ర రెడ్డి, సర్పంచ్ కందుకూరు ఉప్పలయ్య శ్రీనివాస్ కొమురయ్య వెంకన్న సుధాకర్ దశరథం పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

కొత్తగూడ, మే 4, ప్రభాత వార్త



మండలంలోని వెలుబెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ వజ్జ అక్షయ్ వర్మ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బొజ్జ సునీల్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వజ్జ సారయ్య, రాజు, రైతులు పాల్గొన్నారు.

## పీడి యాక్ట్ నమోదు చేయాలి

కొత్తగూడ, మే 4, ప్రభాత వార్త : మండలంలోని పోగులపల్లి గ్రామ శివార్లలో వున్న ఓ యువకుని ఇంటీ ఆవరణలో తెల్లవారుజామున గోవులను కబేళాకు తరలిస్తున్న వాహనాన్ని గమనించిన యువకులు, సినిమా ఫక్కీలో వెంబడించి పట్టుకున్నారు. విషయం తెలుసుకున్న వెంటనే బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర కన్వీనర్ బోడ నవీన్ నాయక్, మండల అధ్యక్షులు యాదగిరి మురళి తమ బృందంతో ఘటనా స్థలానికి చేరుకొని గోవుల దీనస్థితిని చూసి అక్రమార్కుల తీరుపై నిప్పులు చెరిగారు. గోమాత రక్తాన్ని వ్యాపారంగా మార్చుకున్న ముఠాపై పోలీసులు తక్షణమే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలన్నారు. నిందితులను కఠినంగా శిక్షి చే వరకు బీజేపీ విశ్రమించదన్నారు. అధికారులు తక్షణమే స్పందించి అక్రమ రవాణాకు సహకరించిన వారిపై కూడా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ



జిల్లా కౌన్సిల్ మెంబర్ వాసం సారయ్య, జిల్లా నాయకుడు గుగులోత్ స్వామి నాయక్, మండల నాయకులు మామిడి యాకయ్య, భూక్య నంద, ధర్మజాగారణ కార్యకర్త ఉపేంద్ర చారి పాల్గొన్నారు.




## రైతు వారోత్సవాన్ని సద్వినియోగం చేసుకోవాలి

గూడూరు, మే 4, ప్రభాతవార్త : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం నుండి నిర్వహిస్తున్న రైతు



వారోత్సవాలలో వ్యవసాయశాఖ ద్వారా పలు సాగు పద్ధతులను తెలుసుకుంటూ ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి అబ్దుల్ మాలిక్ విజ్ఞప్తి చేసారు. గూడూరు శివారు వడ్డెరగూడెంలోని రైతువేదికలో సోమవారం రైతు వారోత్సవాలను ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నేల ఆరోగ్య పరిరక్షణ, సమతుల ఎరువుల వినియోగం, సహజ వ్యవసాయ పద్ధతులు, నాణ్యమైన విత్తనాల ఎంపిక, పంట రుణాలు, వ్యవసాయ యంత్రీకరణ వంటి అంశాలపై వివరించారు. రైతులు తాము సాగుచేస్తున్న పంటల్లో అధిక దిగుబడులు సాధించే దిశగా అవసరమైన సలహాలు, సూచనలను వ్యవసాయశాఖ నుండి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో గూడూరు, మచ్చర్ల, బొల్లెపెల్లి సర్పంచ్‌లు వాంకుడోతు సునితకొమ్మాలునాయక్, కొట్టెం వసంత, బానోతు మహేష్, ఎఎంసివిసి నరేష్‌రెడ్డి, ఎఇఒలు పాల్గొన్నారు.

## పంట నష్ట పరిహారం చెల్లించాలి

**పిడుగుపాటు మృతుడికి రూ.కోటి చెల్లించాలి**

గూడూరు, మే 4, ప్రభాతవార్త : అకాల వర్షాలు, ఈదురు గాలులతో పలు జిల్లాల్లో మక్కజొన్నలు, ధాన్యం నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకుడు జోగ రణధీర్



డిమాండ్ చేసారు. గూడూరులోని పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 3న మహబూబాబాద్ జిల్లాతో పాటు వరంగల్, సూర్యాపేట, భద్రాద్రికొత్తగూడెం, సిద్దిపేట జిల్లాల్లో సంభవించిన వడగళ్లవాన భీభత్సానికి చేతికొచ్చిన పంటలు తీరా అమ్ముకునే సమయంలో తడిచి ముద్దయి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేసారు. జరిగిన నష్టంపై అధికారులతో వెంటనే అంచనా వేయించి ప్రభుత్వం భాధిత రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. తడిచిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. అదే విధంగా జిల్లాలోని కురవి మండలం సూదనపల్లి గ్రామంలోనొ కొనుగోలు కేంద్రం వద్ద పిడుగుపడి మృతి చెందిన రైతు కుటుంబానికి ప్రభుత్వం రూ.1 కోటి నష్టపరిహారం కింద చెల్లించి ఆ రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో ఎన్డీ నాయకులు మధు, శ్రీను, నారాయణ, అశోక్ పాల్గొన్నారు.

# కాళ్లు మొక్కుతం సార్...కనికరించండి

## మక్క రైతుల ఆక్రోషం, ఆవేదన

## గూడూరులో రోడ్డెక్కి ఆందోళన

**గూడూరు, మే 4, ప్రభాతవార్త**





రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద నిరీక్షణ. తేమశాతం కోసం ఆరబెట్టి కాంటాకు సిద్ధం చేసిన మక్కలు కాంటాలు కాక కొంతమంది, కాంటాలు పెట్టి లోడింగ్‌కు సిద్ధం చేసిన బస్తాలు తరలించడానికి లారీలు రాక కొంతమంది మొక్కజొన్న రైతులు నానా అవస్థలు పడుతున్నారు. తమ దుస్థితి గురించి పట్టించుకునే వారు లేరంటూ ఆవేదన చెందుతున్నారు. అసహనానికి గురవుతూ ఆగ్రహానికి లోనవుతున్నారు. రోడ్డెక్కి ఆందోళనకు దిగుతున్నారు. లారీల కోసం కొనుగోలు కేంద్రం వద్ద పడిగాపులు పడుతున్న పలువురు రైతులు సోమవారం బస్టాండ్ సెంటర్‌లో బైఠాయించి గంటపాటు రాస్తారోకో చేసి తమ నిరసన వ్యక్తం చేసారు. వారికి నచ్చజెప్పి ఆందోళన విరమింపజేసేందుకు వచ్చిన పోలీస్ అధికారుల ముందు తమ గోడు వెళ్లబోసుకున్న రైతులు తమను కనికరించాలంటూ కాళ్ల మీద పడ్డారు. అకాల వర్షాలు పడి మక్కలు తడిచి తాము తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉన్నందున త్వరగా కాంటాలు పెట్టించాలని, లారీలు తెప్పించి బస్తాలు షిఫ్ట్ చేయించాలని వేడుకున్నారు. గడచిన పది రోజుల్లో గూడూరులో మొక్కజొన్న రైతులు రోడ్డెక్కి నిరసనకు దిగడం ఇది రెండోసారి. ఇక్కడ మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించిన నాటి నుండి రైతులు ఏదో రకంగా ఇబ్బందులకు గురవుతూనే ఉన్నారు. కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిన చోట స్థలం సరిపోక మరో చోట ఉన్న ఖాళీ స్థలంలో మక్కలు పోసిన రైతులు తొలుత కాంటాలు నత్తనడకన నడవడంతో ఇబ్బంది పడ్డారు. ఆ తర్వాత గన్నీ బ్యాగుల పంపిణిలో గోల్‌మాల్ జరిగి సరైన రీతిలో అందకపోవడంతో ఆగ్రహించిన రైతులు గత నెల 22న బస్టాండ్ సెంటర్‌లో ఆందోళనకు దిగారు. ఆ తర్వాత మళ్లీ సోమవారం ఉదయమే మక్క రైతులు రోడ్డెక్కి రాస్తారోకో చేపట్టారు. మార్క్‌ఫెడ్ అధికారుల పట్టింపులేని ధోరణి కారణంగా తమకు గన్నీ బ్యాగులు దొరకక బయట మార్కెట్‌లో బస్తా ఒక్కంటికి రూ.26 పెట్టి ఖరీదు చేసుకుంటున్నామని, మక్కలు నింపి కాంటాలైన తర్వాత లారీలు రావడం లేదని, ప్రైవేటుగా లారీలు పెట్టి రైతుల దగ్గరే డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. కొనుగోలు కేంద్రానికి మక్కలు తరలించి దాదాపు నెల రోజుల నుండి పడిగాపులు పడుతున్న రైతులు కూడా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేసారు. రైతుల గోడు విన్న సిఐ వినయ్‌కుమార్, ఎస్ఐ గిరిధర్‌రెడ్డిలు అక్కడి నుండే మొబైల్ ద్వారా మార్క్‌ఫెడ్ అధికారులతో మాట్లాడి పరిస్థితి వివరించారు. ఎలాగోలా రైతులకు నచ్చజెప్పి ఆందోళన విరమింపజేసారు. కొనుగలు కేంద్రానికి వెళ్లి మక్కల నిల్వలను పరిశీలించి పిఎసిఎస్ వారితో మాట్లాడారు. లారీలు తెప్పించే ప్రయత్నం చేస్తామని, రైతులెవరు అందోళన చెందవద్దని చెప్పి వెళ్లిపోయారు. అధికారులు మాట్లాడినపుడు సోమవారం ఆరు లారీల పంపిస్తామని ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ చెప్పినప్పటికీ ఆరోజు రాత్రి వరకు ఒక్క లారీ కూడా పంపించలేదని రైతులు ఆరోపించారు. చివరకు రైతులే ప్రైవేటుగా రెండు లారీల మాట్లాడుకొని లోడింగ్ చేయించుకున్నట్లు తెలిసింది. రైతులు చేపట్టిన ఆందోళనకు మాజీ జెడ్పిటీసి ఎండి కాసింతో పాటు బిఆర్ఎస్ నాయకులు నూకల సురేందర్, కటార్‌సింగ్, బెజ్జం రమేష్, చీదురు వెంకన్న తదితరులు తమ సంఘీభావం తెలిపారు. మక్క రైతులు రాస్తారోకో కారణంగా రోడ్డుకు రెండు వైపులా భారీగా వాహనాలు నిలిచిపోగా గంటపాటు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.

# టెక్నాలజీ మార్పులతో రూపురేఖలు మారుతున్నాయ్

**ఎడ్యుకేషన్ కేయూ, మే 4 ప్రభాతవార్త :**



టెక్నాలజీలో జరుగుతున్న వేగవంతమైన మార్పుల కారణంగా లైబ్రరీసేవల రూపురేఖలు పూర్తిగా మారుతున్నాయి" అని ప్రొ.దేవిక మడల్లి పేర్కొన్నారు. గుజరాత్ రాష్ట్రం గాంధీనగర్‌లోని ఇన్‌ఫ్లిబినెట్ సెంటర్ సంచాలకురాలైన ఆమె సోమవారం విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో నిర్వహించిన 5రోజుల ఇన్‌ఫ్లిబినెట్ రీజినల్ ట్రైనింగ్ ప్రోగ్రాం ఆన్ లైబ్రరీ ఆటోమేషన్" ప్రారంభ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి వైస్ ఛాన్సలర్ ప్రొ.కె.ప్రతాప్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూఇన్‌ఫ్లిబినెట్ సేవలపై అవగాహన కల్పించడం, అలాగే సోల్ 3.0 సాఫ్ట్‌వేర్‌పై నిపుణులు, శాస్త్రవేత్తలు శిక్షణ అందించడం అభినందనీయమన్నారు. " వన్ నేషన్ వన్ సబ్‌స్క్రిప్షన్ " కార్యక్రమం కింద సుమారు 6500సంస్థలు నమోదు చేసుకున్నాయని, 13వేలకుపైగా జర్నల్స్ అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కేయూలో ఈ రీజినల్ ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తంచేశారు. సభాధ్యక్షులు వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయ గ్రంథాలయాన్ని మరింత బలోపేతం చేసేందుకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. తరగతి గది, ప్రయోగశాల, గ్రంథాలయం విశ్వవిద్యాలయానికి మూడు మూల స్తంభాలని, గ్రంథాలయాలు జ్ఞానాభివృద్ధి కేంద్రాలని పేర్కొన్నారు. రూసానిధుల కింద రూ.2కోట్లు, ప్రాజెక్ట్‌కింద రూ.49లక్షలు, సాధారణ బడ్జెట్‌లో రూ.1కోటి మంజూరు చేసినట్లు తెలిపారు. కృత్రిమ మేధస్సు (ఏఐ) నేపథ్యంలో లైబ్రరీలు సన్నద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమానికి హాజరైన బెంగళూరుకు చెందిన విశ్రాంత ఆచార్యులు ప్రొ.ఎ.ఆర్‌డి.ప్రసాద్ మాట్లాడుతూ ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్‌పై అవగాహన కలిగి ఉండాలని, లైబ్రరీసైన్ కు మల్టీడిసిప్లినరీ దృక్పథం అవసరమన్నారు. ఎన్.ఐ.టి. లైబ్రేరియన్ ప్రొ.వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతీవ్యవహారం డిజిటలైజేషన్ వైపు సాగుతోందని, గ్రంథపాలకులు సోల్‌వంటి సాఫ్ట్‌వేర్‌లపై అవగాహన కలిగి ఉండాలని, డిజిటల్ అంతరాన్ని తగ్గించడం అవసరమన్నారు. డీన్ ప్రొ.బి.సురేష్‌లాల్ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానకేంద్రాలుగా అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తున్న విభాగాధిపతి డా.బి.రాధికారాణి మాట్లాడుతూ 50మందికిపైగా లైబ్రరీ అసిస్టెంట్లు ఈ శిక్షణకు నమోదు చేసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో విశ్రాంత ఆచార్యులు ఆచార్య రమణయ్యతోపాటు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం యొక్క కేంద్ర గ్రంథాలయంలో ఒక కొత్త ఇన్‌ఫ్లిబినెట్ కార్నర్ ప్రారంభించారు. ఇది విశ్వవిద్యాలయ ప్రాంగణంలో విద్యాపరమైన వనరులు పరిశోధన మద్దతుకు అందుబాటును మరింత మెరుగుపరుస్తుంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి గౌరవ ఉపకులపతి ప్రొఫెసర్ కె.ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం, ఇన్‌ఫ్లిబినెట్ డైరెక్టర్ ప్రొఫెసర్ దేవిక మడల్లి, విశ్వవిద్యాలయ గ్రంథాలయ బాధ్యత సభ్యురాలు డాక్టర్ బి.రాధికారాణి హాజరయ్యారు.

## ప్రాంగణ నియామకాల నిర్వహణపై గోడపత్రిక ఆవిష్కరణ

**ఎడ్యుకేషన్ కేయూ, మే 4 ప్రభాతవార్త :**



కాకతీయ విశ్వవిద్యాలయ ప్లేస్‌మెంట్‌సెల్ ఆధ్వర్యంలో ఈనెల 6వ తేదీ (బుధవారం) ఉదయం విశ్వవిద్యాలయ కెమిస్ట్రీ విభాగంలో హైదరాబాద్‌కు చెందిన అనలిస్ ల్యాబ్ ఆధ్వర్యంలో ప్రాంగణ నియామకాలు నిర్వహించనున్నట్లు ప్లేస్‌మెంట్ సెల్ సంచాలకులు డాక్టర్ చిర్రా రాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నియామకాలకు పీజీ బయోటెక్నాలజీ, పీజీ మైక్రోబయాలజీ, డిగ్రీ బయోటెక్నాలజీ, మైక్రోబయాలజీ, పీజీ కెమిస్ట్రీ, బి.ఫార్మసీ విభాగాల ఫ్రెషర్స్ అర్హులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను వైస్‌ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం చేతులమీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో కెమిస్ట్రీ విభాగాధిపతి ఆచార్య ఎన్. వాసుదేవరెడ్డి, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల, డాక్టర్ పి.వెంకటయ్య, డాక్టర్ టి.శాస్త్రి, డాక్టర్ కే.సుజాత పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులకు అధికారులు చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి టౌన్, మే 04, ప్రభాతవార్త:**



సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి 55 దరఖాస్తులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు నుండి సమస్యలను నేరుగా కలెక్టర్ స్వీకరించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును అధికారులు వ్యక్తిగతంగా పరిశీలించాలని సంబంధిత శాఖలకు వెంటనే ఎండార్స్మెంట్ చేశారు. ప్రజలకు సమయపాలనతో సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష ్యమని ఆయన తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అందిన ప్రతి దరఖాస్తును ప్రజావాణి పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తుదారునికి వెంటనే రశీదు అందజేయాలని, తద్వారా వారి సమస్యపై పారదర్శకత నెలకొల్పాలని ఆదేశించారు. అదేవిధంగా, దరఖాస్తు పరిష్కారానికి సంబంధించి తీసుకున్న చర్యల వివరాలను కూడా పోర్టల్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి వినతిని ప్రాధాన్యంగా తీసుకుని, నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎటువంటి నిరక్ష ్యం లేదా ఆలస్యం జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, శ్రీమతి విజయలక్ష్మి ్మ, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 6న ఎస్సీ కార్పొరేషన్ రుణాల వెరిఫికేషన్

**మొగుళ్లపల్లి, మే4, ప్రభాత వార్త,:**

ఎస్సీ కార్పొరేషన్ 202526 రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఈనెల 6న బుధవారం వెరిఫికేషన్ నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ జి సురేందర్ గౌడ్ తెలిపారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉదయం 11 గంటలకు దరఖాస్తుదారులు తమ ఆధార్, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు మరియు ఆన్‌లైన్లో అప్ లోడ్ చేసిన అన్ని ప్రతులతో హాజరుకావాలని కోరారు. అర్హత గల వారందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు.

# సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహణ

**ప్రజావాణిలో 11 ఫిర్యాదుల స్వీకరణ**

**అర్జీలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు**

**ఇంచార్జ్ సబ్ కలెక్టర్ ఆదేశం**

కాటారం, మే 4, ప్రభాతవార్తకాటారం



సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ఫిర్యాదుల విభాగం (గ్రీవెన్స్ సెల్) కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఇంచార్జ్ సబ్ కలెక్టర్ హరికృష్ణ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుండి మొత్తం 11 అర్జీలు అందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని, క్షేత్రస్థాయి అధికారులు ఫిర్యాదులపై తక్షణమే స్పందించి పరిష్కారం చూపాలని ఆదేశించారు. అందిన 11 ఫిర్యాదులను సంబంధిత విభాగాలకు కేటాయిస్తూ వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్లు, ఎంపీడీఓలు, కాటారం ఎస్సై , డి.ఎల్.పి.ఓతో పాటు అటవీ శాఖ, వైద్య శాఖ, పశుసంవర్ధక శాఖ, ఆర్.డబ్ల్యూ.ఎస్, పంచాయతీ రాజ్ , ఎన్.పి.డి.సి.ఎల్ తదితర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పదో తరగతి మండల టాపర్లకు పాఠశాలలో ఘనంగా గౌరవం

కాటారం, మే 4, ప్రభాతవార్త



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాటారంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో మండల టాపర్లుగా నిలిచిన ప్రతిభావంతులైన విద్యార్థులకు సోమవారం ఘన సన్మానం జరిగింది. గత నెలలో జరిగిన పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించి మండల స్థాయిలో మొదటి స్థానాలను స్వాధీనం చేసుకున్న విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు గౌరవించారు. టాపర్ల మార్కులు ఆకట్టుకున్నాయి...పదో తరగతి పరీక్షల్లో మండల టాపర్లుగా నిలిచిన విద్యార్థులు బి. సుస్మిత (539 మార్కులు), ఆడవాల పావని (533), డి. సజనేస్వరి (526), పూతల సిద్దు (523), తోట శేషు (510), డి. మానస (500) మార్కులు సాధించారు. వీరి గొప్ప విజయం పాఠశాలలో ఉత్సవ సంఘటనకు దారి తీసింది.ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు సన్మానం...ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోమలింగం, సర్పంచ్ పంతకాని సడవలి, ఉపసర్పంచ్ కొండగొర్ల బానయ్య, వార్డు మెంబర్లు, ఉపాధ్యాయులు విద్యార్థులకు సన్మానాలు ప్రదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులు కొండ రాము, బీరెల్లి మహేష్, కొండ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత యువకుడి పై పోలీసుల అమానుషం...!?

కాటారం, మే 4, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం పోలీస్ స్టేషన్లో ఒక దళిత యువకుడిపై ఎస్సై, కానిస్టేబుల్ చేతితో విచక్షణారహిత దాడి జరిగిందని బాధితుని సోదరుడు రామిల్ల రాజబాపు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. కాటారం గ్రామానికి చెందిన రామిళ్ల అంజి అనే యువకుడిని ఈనెల 1వ తేదీ రాత్రి ఒక కేసు విచారణ పేరుతో స్టేషన్కు పిలిచి, బట్టలు విప్పించి తీవ్రంగా కొట్టి, బూతులు తిడుతూ బలవంతంగా కాళ్లు మొక్కించుకుని వెళ్లిపోయేలా హింసించారని బాధితుడి సోదరుడు రాజబాబు ఆరోపించాడు. దెబ్బల తీవ్రత వల్ల అంజి నడవలేని స్థితి ఉండడంతో అతడిని మహదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని, వైద్యులు శరీరంపై లాఠీ దెబ్బలు మాత్రమే ఉన్నట్లు నిర్ధారించినట్లు సమాచారం. ఈ అమానుష ఘటనపై రాజబాబు సోమవారం జిల్లా కలెక్టర్కు లిఖితపూర్వక ఫిర్యాదు చేసి, దాడి చేసిన ఎస్సై, కానిస్టేబుల్పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.

# కాటారం ఆర్టీసీ భూముల పరిరక్షణకు చర్యలు చేపట్టాలి

**ఆర్ఎం భవాని ప్రసాద్కు కాంగ్రెస్ నాయకుల వినతి**

**మంత్రి శ్రీధర్ బాబు చొరవతో త్వరలోనే**

**నూతన బస్ స్టేషన్ నిర్మాణం**

కాటారం, మే 4, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని కోట్ల రూపాయల విలువైన ఆర్టీసీ బస్టాండ్ భూములను అన్యాక్రాంతం కాకుండా పరిరక్షి ంచాలని, వెంటనే నూతన బస్ స్టేషన్ నిర్మాణ పనులు ప్రారంభించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. సోమవారం వరంగల్లో ఆర్టీసీ రీజనల్ మేనేజర్ (ఆర్ఎం) భవాని ప్రసాద్ను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు.. డిసిసి జిల్లా అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్య నేతృత్వంలోని ప్రతినిధి బృందం ఆర్ఎం భవాని ప్రసాద్, భూపాలపల్లి డిఎం తదితర అధికారులతో కాటారం ప్రయాణ ప్రాంగణ స్థలం, నిర్మాణ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

**కోర్టు కేసుల పరిష్కారానికి కృషి...**

ప్రస్తుతం బస్ స్టేషన్ స్థలానికి సంబంధించి కోర్టులో వివాదం నడుస్తున్నందున, రాష్ట్ర లీగల్ సెల్ను అప్రమత్తం చేసి త్వరితగతిన క్లియరెన్స్ తీసుకోవాలని నాయకులు అధికారులను కోరారు. కోర్టు క్లియరెన్స్ రాగానే మంత్రి శ్రీధర్ బాబు బస్ స్టేషన్ నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నారని వారు అధికారులకు వివరించారు.

**త్వరలో టెండర్ ప్రక్రియ...**

బస్ స్టేషన్ నిర్మాణంతో పాటు స్థలం చుట్టూ కంపౌండ్ వాల్ ఏర్పాటుకు సంబంధించి లీగల్ సెల్ ద్వారా ధృవీకరణ పత్రాలు పొంది, వెంటనే టెండర్ ప్రక్రియ ప్రారంభించాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం ఆధునిక హంగులతో బస్ స్టేషన్ నిర్మించడమే లక్ష ్యమని వారు పేర్కొన్నారు. ఆర్ఎంను కలిసిన వారిలో ధన్వాడ మాజీ ఎంపీటీసీ కుమ్మరి అశోక్, కాంగ్రెస్ నాయకులు ఆత్మకూరి కుమార్, యాదవ్, తదితరులు ఉన్నారు.

# కొయ్యూరు రైతు వేదికలో ఘనంగా రైతు వారోత్సవాలు

**పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి బాపు రావు**

**జిల్లా సివిల్ సప్లై అధికారి కిరణ్**

మల్హర్ రావు, మే 4, ప్రభాతవార్త



మండలంలోని కొయ్యూరు రైతు వేదికలో సోమవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతు వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. వారం రోజులపాటు నిర్వహించే రైతు వారోత్సవాలలో మొదటిరోజు జిల్లా వ్యవసాయ అధికారి జే. బాబురావు మరియు జిల్లా సివిల్ సప్లై అధికారి కిరణ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు రైతులకు నేల ఆరోగ్య పరిరక్షణ, సమతుల్య ఎరువుల యాజమాన్యం,ప్రకృతి వ్యవసాయం, వచ్చే వాన కాలంలో సాగు చేసే సన్న వరి రకాల సాగు పై అవగాహన మరియు నానో యూరియా గురించి రైతులకి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులకు సాయిల్ హెల్త్ కార్డ్ లను పంపిణీ చేయడం జరిగింది. రైతులతో నేల ఆరోగ్యాన్ని పరిరక్షి స్తానని ప్రతిజ్ఞ తీసుకోవడం జరిగింది. అనంతరం కొయ్యూరు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డి ఏ ఓ, డి సి ఎస్ ఓ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు కొండ రాజమ్మ, బొమ్మ రజిత , జంగిడి శ్రీనివాస్ , బెల్లంకొండ జోత్స్న , అబ్బినవేణి లింగస్వామి ఓదెలు, ఉప సర్పంచ్ శనిగరం శ్రీకాంత్ ,తీలీద డైరెక్టర్ గడ్డం పోచయ్య మరియు ఏఈఓ అనూష, రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


# దళిత యువకుడి పై పోలీసుల అమానుషం...!?

కాటారం, మే 4, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం పోలీస్ స్టేషన్లో ఒక దళిత యువకుడిపై ఎస్సై, కానిస్టేబుల్ చేతితో విచక్షణారహిత దాడి జరిగిందని బాధితుని సోదరుడు రామిల్ల రాజబాపు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. కాటారం గ్రామానికి చెందిన రామిళ్ల అంజి అనే యువకుడిని ఈనెల 1వ తేదీ రాత్రి ఒక కేసు విచారణ పేరుతో స్టేషన్కు పిలిచి, బట్టలు విప్పించి తీవ్రంగా కొట్టి, బూతులు తిడుతూ బలవంతంగా కాళ్లు మొక్కించుకుని వెళ్లిపోయేలా హింసించారని బాధితుడి సోదరుడు రాజబాబు ఆరోపించాడు. దెబ్బల తీవ్రత వల్ల అంజి నడవలేని స్థితి ఉండడంతో అతడిని మహదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని, వైద్యులు శరీరంపై లాఠీ దెబ్బలు మాత్రమే ఉన్నట్లు నిర్ధారించినట్లు సమాచారం. ఈ అమానుష ఘటనపై రాజబాబు సోమవారం జిల్లా కలెక్టర్కు లిఖితపూర్వక ఫిర్యాదు చేసి, దాడి చేసిన ఎస్సై, కానిస్టేబుల్పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.


# త్రివేణి సంగమంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సైకత లింగ పూజలు

**మర్యాదపూర్వక స్వాగతం పలికిన**

**ఈఓ మహేష్ అర్చకులు**

**స్వామివార్లకు ప్రత్యేక పూజలు**

**నిర్వహించిన మహేష్ కుమార్ గౌడ్..**

మహాదేవపూర్, మే 4, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీకాళేశ్వర ముక్తీశ్వర స్వామివారిని తెలంగాణ పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ముందుగా కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించి, సైకత లింగాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంగళ వాయిద్యాలతో దేవస్థానం ఈఓ ఎస్ మహేష్, దేవస్థానం చైర్మన్ అవధాని మోహన్ శర్మ, అర్చకులు వారికి మర్యాదపూర్వక స్వాగతం పలికారు. స్వామివారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుభానందాదేవి ఆలయంలో కుంకుమార్చన పూజలు చేశారు. వారికి అర్చకులు వేద మంత్రోచ్ఛరణలతో ఆశీర్వచనం చేసి పట్టు వస్త్రాలతో సన్మానం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. వారి వెంట టీ పిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు, డీసీసి అధ్యక్షులు బట్టు కర్ణాకర్, కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, దేవస్థానం ధర్మకర్తలు గంధసిరి సత్యనారాయణ, సుంకరి సీతయ్య, సీతారాం, కుంభం పద్మ, దొడ్ల అశోక్, మంచినీళ్ల దుర్గయ్య, బీసుల నర్సయ్య, ఉన్నారు.

# ఉపాధి హామీ పనులకు తరలిరండి

**గ్రామ సర్పంచ్ కొండగోర్ల బాపు పిలుపు...**

మహాముత్తారం, మే 4, ప్రభాతవార్త




మహాముత్తారం గ్రామ పంచాయతీ పరిధిలోని ఉపాధి హామీ కూలీలు, ప్రజలు ప్రభుత్వం కల్పిస్తున్న పని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ కొండగోర్ల బాపు కోరారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో తీసుకువచ్చిన నూతన నిబంధనల దృష్ట్యా, గ్రామస్తులందరూ అధిక సంఖ్యలో పనులకు హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పథకంలో వచ్చిన కీలక మార్పులను ఆయన వివరించారు. మన గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడానికి, గ్రామస్తులందరూ సమష్టిగా ఉపాధి హామీ పనుల్లో పాల్గొనాలని సర్పంచ్ కోరారు.

## కాటారం రోడ్డు పనులపై ఫైర్...

**3 కోట్ల రోడ్డు పని 30 నెలలైనా పూర్తి చేయని దుద్దిళ్ల శ్రీధర్**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ తీవ్ర విమర్శ**

కాటారం, మే 4, ప్రభాతవార్త



మంథని నియోజకవర్గంలోని కాటారం మండల పరిధిలో నిర్మాణంలో ఉన్న మంథని–కాటారం రహదారి పనులు 30 నెలలైనా పూర్తి కాకపోవడంపై మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మూడు కోట్లతో ప్రారంభించిన ఈ రోడ్డు పనులు ఇప్పటికీ అసంపూర్తిగా ఉండడమే ప్రస్తుత పాలనపై నిలువెత్తు సాక్ష్యంగా ఆయన వ్యాఖ్యానించారు. కాటారం ప్రజలు ఇచ్చిన ఓట్లకు తగిన ప్రతిఫలం లేకుండా ప్రజలను ఇబ్బందులు పెట్టే విధానమే కొనసాగుతోందని ఆయన విమర్శించారు.

**మూడు ఓట్ల కుటుంబంపై మండిపడిన మాజీ ఎమ్మెల్యే...**

ఈ ప్రాంతంలో మూడు ఓట్లు ఉన్న కుటుంబం 40 ఏళ్లుగా అధికారంలో ఉంటున్నదని మధూకర్ ఘాటుగా విమర్శించారు. మూడు కోట్ల రోడ్డు పనిని పూర్తి చేయకుండా ప్రజలను చెల్లింపులకు గురిచేస్తున్నదని, ఓటు అనే ఆయుధాన్ని సక్రమంగా వినియోగించుకోకపోవడం వల్లనే ఇలాంటి కుటుంబ పాలన కొనసాగుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. ఓట్లు వస్తే నోట్ల సంచులతో గెలుస్తమనే అహంకారం వారిలో ఉందని, ఎన్నికలు వచ్చినపుడు కాకుండా పదేండ్లలో కూడా జరగని బహిరంగసభలు లేవని ఆయన ఆరోపించారు.

**రోడ్డు ద్వారే ప్రజాస్వామ్య పాఠం...**

మూడు ఏళ్లలో నియోజకవర్గానికి మూడు వేల గృహాలు ఇచ్చామని చెప్పుకున్నా వాటిలో చాలా పూర్తి కాకపోవడం, ప్రజల కనీస అవసరాలు కూడా తీర్చకపోవడం వంటి విషయాలను మధూకర్ గుర్తు చేశారు. ఓటు అనే ఆయుధం తెలిసిన ప్రజలు కళ్లు తెరవాలని, శాశ్వతంగా బానిసలైపోకుండా తమ ఓటును సక్రమంగా వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. యువత ప్రజాస్వామ్య బాధ్యతను అవగాహన చేసుకోవాలని ఆయన హితవు పలికారు.

**ఐదుసార్లు గెలిచిన అసమర్థుడు....!**

కాటారం రోడ్డు పరిస్థితిని చూసైనా రాష్ట్రంలోని ఇతర నాయకులు దుద్దిళ్ల పనితీరును అర్థం చేసుకోవాలని మధూకర్ డిమాండ్ చేశారు. ఐదు సార్లు గెలిచినా లోకల్ ప్రాజెక్టులను సమర్థంగా నిర్వహించలేని "అసమర్థ నాయకం" అని ఆయన దుద్దిళ్లశ్రీధర్‌ను ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ పార్టీ శిశిర నాయకులు కూడా ప్రజల ముందు ఈ విషయాన్ని చాటి చెప్పాల్సిన బాధ్యత ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మాజీ జెడ్పి చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్, బిఆర్ఎస్ కాటారం మండల అధ్యక్షులు జోడు శ్రీనివాస్, కాటారం, ప్రతాపగిరి సర్పంచులు పంతకాని సడవలి, ఊర వెంకటేశ్వరరావు, కాటారం మాజీ ఎంపీటీసీ తోట జనార్ధన్, జక్కు శ్రవణ్, సీనియర్ మహిళా నాయకురాలు శ్రీలక్ష్మి ౖ చౌదరి, కాటారం సబ్ డివిజన్ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవ తరగతి టాపర్స్ కు నగదు బహుమతి అందజేత

మల్హార్ రావు, మే 4, ప్రభాతవార్త

మండల కేంద్రమైన తాడిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పదవ తరగతి పరీక్ష ఫలితాలలో జిల్లా స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు జ్యోతిశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు యాంటీ కరప్షన్ బ్యూరో జాతీయ అధ్యక్షుడు వీరమనేని సంపత్ రావు సూచనలతో మండల విద్యార్థులు మేనం ప్రణవి,లాస్య,ఆశ్రిత లకు వారి తల్లిదండ్రులకు శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంపత్ రావు మాట్లాడుతూ నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ జిల్లాలోని మల్హార్ రావు ,చిట్యాల,టేకుమట్ల మండలాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు రూపంలో మొదటి మరియు రెండవ బహుమతి అందిస్తామని తెలపడం జరిగిందని అట్టి హామీ ప్రకారం మండల స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన వారికి మొదటి బహుమతిగా 2500 రెండవ బహుమతి గా 1000 రూపాయలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు తిర్రి అశోక్,రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ జల్లరాపు ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు కుడుదుల రాజు,జిల్లా జాయింట్ సెక్రెటరీ రాగం కుమార్,సుదర్శన్,శ్రీనాథ్, జిల్లా పరిషత్ హెడ్ మాస్టర్ తిరుపతి,ఉపాధ్యాయులు కుమార స్వామి,మహేశ్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సరస్వతి అంత్య పుష్కరాలలో భాగమవుతాం

**34 కోట్లతో అభివృద్ధి పనులు**

**పుష్కరాలకు వచ్చే భక్తులకు మెరుగైన సేవలు**

**కాళేశ్వరం దేవస్థాన చైర్మన్ అవధాని మోహన్ శర్మ**

మహాదేవపూర్, మే 4, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో మే 21 నుండి జూన్ 1 వరకు కాళేశ్వరంలో జరగబోయే సరస్వతి అంత్యపుష్కరాలను రాష్ట్ర ప్రభుత్వం అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తుందని, అందులో భాగమవడానికి దేవస్థానం పాలకవర్గం సిద్ధమవుతుందని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర దేవస్థానం చైర్మన్ అవధాని మోహన్ శర్మ విలేకరుల సమావేశంలో అన్నారు. రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, 34 కోట్లతో సరస్వతి అంత్య పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా క్యూ లైన్లు, చలువ పందిళ్ళు, తాగునీటి చలివేంద్రాలు కాశి పండితులచే నదిహారతి అన్నదానం, నాట్య ప్రదర్శనలు తెప్పోత్సవం లాంటి కార్యక్రమాలు ఏర్పాట్లు చేస్తున్నట్లు, భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని మోహన్ శర్మ తెలిపారు. కార్యక్రమంలో ఈఓ ఎస్ మహేష్, ఉప ప్రధాన అర్చకులు పనకంటి పనింద్ర శర్మ, ధర్మకర్తలు గంధసిరి సత్యనారాయణ, సుంకరి సీతయ్య, బీసుల నర్సయ్య, మంచినీళ్ల దుర్గయ్య, దొడ్ల అశోక్, కుంభం పద్మ, సీతారాం, శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు.

## బోర్లగూడంలో రైతు వేదికలో నేల ఆరోగ్య కార్డులు, ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో వ్యవసాయ శాఖ కార్యక్రమం**




మహముత్తారం, మే 4, ప్రభాతవార్త

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదికలో జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు మట్టి నమూనా పరీక్షలు, నేల ఆరోగ్య కార్డులు, ప్రకృతి వ్యవసాయం, సమగ్ర పోషక నిర్వహణ, వ్యవసాయ యాంత్రీకరణ, సమీకృత పోషక నిర్వహణ, సన్న వరి రకాల గురించి వివరణాత్మక అవగాహన కల్పించారు. అంతేకాకుండా, నేల ఆరోగ్య కార్డుల పంపిణీ కూడా జరిగింది.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి. అనూష, ఎఈఓ శశివర్ధన్, ఉప సర్పంచ్ వెనపురెడ్డి సాంభ శివరెడ్డి తదితరులు పాల్గొన్నారు. రైతులు హాజరై, వ్యవసాయ సాంకేతికతలపై స్పష్టమైన అవగాహన పొందారు. మండల వ్యవసాయ అధికారి జి. అనూష మాట్లాడుతూ..నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ద్వారా రైతులు లాభాలు పొందగలరన్నారు. ప్రకృతి వ్యవసాయం, సమగ్ర పోషక నిర్వహణ వంటి పద్ధతులు ప్రస్తుత ఆవశ్యకత అని తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ, సన్న వరి రకాలపై చర్చలు జరిగాయి. ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాలు రైతుల సంక్షేమానికి, పొదుపు పెంపొందించడానికి దోహదపడతాయని అధికారులు అభిప్రాయపడ్డారు.

## ప్రభుత్వ ఆస్తులకు అక్రమ గండి...

**పాఠశాల సామాగ్రి దొంగచాటుగా విక్రయం..!**

**నిబంధనలకు విరుద్ధంగా టేకు కలప, ఇనుప సామాగ్రి విక్రయించిన వైనం**

**మహాదేవపూర్ బాలుర ఉన్నత పాఠశాలలో వెలుగు చూసిన అక్రమాలు...!**

**కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నియోజకవర్గ మహిళా ఇంచార్జ్ కేదారి గీత**

కాటారం, మే 4, ప్రభాత వార్త



జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో భాగంగా చేపట్టిన పాత గదుల కూల్చివేత ప్రక్రియ అక్రమార్కులకు కాసులు కురిపించే వనరుగా మారింది. మహాదేవపూర్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ సామాగ్రిని విక్రయించిన ఘటన కలకలం రేపుతోందని, ఈ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ మహిళా ఇంచార్జ్ కేదారి గీత సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. బహిరంగ వేలం లేకుండానే విక్రయాలు..?జిల్లావ్యాప్తంగా శిథిలావస్థకు చేరిన 24 పాఠశాల భవనాలను కూల్చివేసేందుకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. ఇందులో భాగంగా మహాదేవపూర్ బాలుర ఉన్నత పాఠశాలలోని 8 గదులను డిమాలిష్ చేస్తున్నారు. నిబంధనల ప్రకారం.. కూల్చివేత అనంతరం వచ్చే విలువైన టేకు కలప, ఇనుము, ఇతర నిర్మాణ సామాగ్రిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, బహిరంగ వేలం ద్వారా విక్రయించాలి. కానీ, ఇక్కడ కొందరు పాఠశాల సిబ్బంది, ఇంజనీరింగ్ అధికారులు మరియు గ్రామ పంచాయతీ పాలకవర్గం కుమ్మక్కై, ఎలాంటి నోటీసులు లేదా వేలం లేకుండానే లక్షల రూపాయల విలువైన ప్రభుత్వ సామాగ్రిని అక్రమంగా విక్రయించినట్లు ఆరోపణలు వస్తున్నాయన్నారు. కలెక్టర్ జోక్యం చేసుకోవాలి... కేదారి గీత మాట్లాడుతూ... ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన అధికారులే స్వార్థ ప్రయోజనాల కోసం నిబంధనలను తుంగలో తొక్కడం దారుణమన్నారు. అక్రమంగా విక్రయించిన సామాగ్రిని వెంటనే స్వాధీనం చేసుకోవాలని, బాధ్యులైన అధికారులపై మరియు పంచాయతీ ప్రతినిధులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. పారదర్శకంగా బహిరంగ వేలం నిర్వహించి వచ్చిన ఆదాయాన్ని ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని కోరారు.

## పదవ తరగతిలో ప్రతిభా పాటవాలు కనబరిచిన విద్యార్థులకు ఘన సన్మానం...

**విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి...**

**పెద్దంపేట సర్పంచ్ బీసుల లావణ్య రాజేష్**

**విద్యార్థులను, తల్లిదండ్రులను సత్కరించిన గ్రామ పంచాయతీ పాలకవర్గం**

మహాదేవపూర్, మే 4, ప్రభాతవార్త

ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించి, గ్రామానికి పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చిన విద్యార్థులను పెద్దంపేట్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమతి బీసుల లావణ్య రాజేష్ ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రతిభ చాటిన విద్యార్థులను వారి తల్లిదండ్రులతో సహా శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులు గ్రామానికి గర్వకారణమని కొనియాడారు. పదవ తరగతి అనేది విద్యార్థి జీవితంలో కీలకమైన మలుపు అని, ఇదే పట్టుదలతో భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె ఆకాంక్షి ంచారు. విద్యార్థుల విజయంలో తల్లిదండ్రుల కృషి ఎంతో ఉందని, వారి ప్రోత్సాహంతోనే పిల్లలు ఈ స్థాయికి చేరుకున్నారని పేర్కొన్నారు. ఉపసర్పంచ్ గడ్డం రాజు గౌడ్ మాట్లాడుతూ.. గ్రామంలోని విద్యార్థులందరికీ ఈ విజేతలు స్ఫూర్తిగా నిలవాలన్నారు. విద్యా రంగంలో పెద్దంపేట్ గ్రామాన్ని ఆదర్శంగా నిలిపేందుకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. తమను గుర్తించి సన్మానించినందుకు విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు గ్రామ పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు చిడం సంజీవ్, తడండ్ల మాళవిక, గౌరవేని మల్లీశ్వరి, దుర్గం సమ్మక్క , కుర్సం లక్ష్మణ్ , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆధునిక సాగుతోనే అధిక లాభాలు

**ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకట్య**

వర్ధన్నపేట/మే 04 ప్రభాత వార్త



క్షత్రియాల రైతు వేదికలో సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు మట్టి పరీక్షల ఆధారంగా ఎరువులు వాడుతూ భూసారాన్ని కాపాడుకోవాలని సూచించారు. ముఖ్యంగా నానో యూరియా వాడకం, పంటల విభిన్నీకరణ (పంట మార్పిడి) , సన్న బియ్యం రకాల సాగు వల్ల పెట్టుబడి తగ్గి దిగుబడి పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏడీఎం నర్సింగము, సర్పంచ్ రాయపురం రమ్య, వ్యవసాయ అధికారి శరత్, హార్టికల్చర్ అధికారి ఋషి, ఉప సర్పంచ్ రవీందర్, మాజీ సర్పంచ్ లక్షీ ్మనారాయణ, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు సతీష్ గౌడ్ , రైతులు పాల్గొన్నారు.

## గడపగడపకు నారసింహమ్

**కొమ్మల నారసింహుని దర్శించిన**

**శ్రీమాన్ డా: కృష్ణ చైతన్య స్వామి".**

గీసుగొండ ప్రభాతవార్త.

గీసుగొండ మండల సుప్రసిద్ధ శ్రీ కొమ్ముల లక్షీ ్మ నరసింహ స్వామి



దేవాలయాన్ని భద్రాచలం కు చెందిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త గోవింద కల్పవృక్ష నరసింహ సాల గ్రామ ఆశ్రమ నిర్వాహకుడు శ్రీమాన్ డా: కృష్ణ చైతన్య స్వామి నేడు శ్రీ కొమ్మాల లక్షీ ్మనరసింహ స్వామిని దర్శించారు. వీరిని ఆలయ కార్యనిర్వహణ అధికారి పి. ప్రసాద్, ఆలయ ఫౌండర్ చక్రవర్తుల శ్రీనివాసాచార్యులు, ప్రధాన అర్చకులు రామాచార్యులు, అర్చకులు విష్ణు, ఫణీంద్ర ఆచార్యులు దేవాలయ కమిటీ వారిని ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికి, ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆధ్యాత్మిక గురువు మాట్లాడుతూ శ్రీ లక్షీ ్మనరసింహస్వామి దేవాలయము దినదిన ప్రవర్తమానంగా అభివృద్ధి చెందుతూ భక్తుల యొక్క కోరికలను తీర్చే కొంగు బంగారంగా పూర్వపు వైభవాన్నిపొందాలనిఅన్నారు. నిరంతరం భక్తులు స్వామి వారిని దర్శించుకోవాలని దైవ కృప, అనుగ్రహాలను పొందాలని అన్నారు. ఆధ్యాత్మిక గురువును తిలకించుటకు, నరసింహ స్వామి వారిని దర్శించుటకు దేవాలయానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని దేవాలయ కార్య నిర్వహణ అధికారి ప్రసాద్ అన్నారు.

## కొత్తపల్లిలో ఘనంగా పోచమ్మ తల్లి శాంతి హోమం

వర్ధన్నపేట/మే 04 ప్రభాత వార్త



మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో పోచమ్మ తల్లి శాంతి హోమం, ఉద్వాసన కార్యక్రమాలు సోమవారం వైభవంగా జరిగాయి. ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగొని సుధాకర్ గౌడ్, సర్పంచ్ కౌడగాని సునీత రాజేష్ కన్నా నేతృత్వంలో ఈ పూజలు నిర్వహించారు. నూతన ఆలయ నిర్మాణ సంకల్పంతో గత మూడు రోజులుగా గ్రామంలో శాంతి బోనాలు, హోమాలు నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. త్వరలోనే గ్రామస్తుల సహకారంతో నూతన ఆలయాన్ని నిర్మించి, అమ్మవారి పునఃప్రతిష్ఠాపన చేస్తామని సుధాకర్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు అత్తలూరి బాల శంకర శాస్త్రి, ప్రదీప్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ రాజేష్ కన్నా, వార్డు సభ్యులు , గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వర్ధన్నపేటలో ఘనంగా రైతు వారోత్సవం

వర్ధన్నపేట/మే 04 ప్రభాత వార్త



ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా వర్ధన్నపేట మండలంలోని రైతు వేదికలలో రైతు వారోత్సవం నిర్వహించారు. వర్ధన్నపేటలో జరిగిన కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి ముఖ్య అతిథిగా హాజరై రైతులకు సాయిల్ హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూసార పరీక్షల ద్వారా నేలలోని పోషకాలను తెలుసుకుని తగిన ఎరువులు వాడాలని, అప్పుడే పెట్టుబడి తగ్గి దిగుబడి పెరుగుతుందని సూచించారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి ముగ్గురు సాయిల్ శాంపిల్ వాలంటీర్లను ప్రభుత్వం నియమించిందని, వారు మట్టి నమూనాల సేకరణలో రైతులకు తోడ్పడతారని అధికారులు తెలిపారు. రైతుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష ్యమని సారంగపాణి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ విజయ్ కుమార్, కౌన్సిలర్ మాలోతు దేవేందర్, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా వడుప్సా కమిటీ ఎన్నిక

వరంగల్ సిటి మే4 ప్రభాతవార్త





వడుప్సా (ట్రస్మా) వరంగల్ జిల్లా నూతన అధ్యక్షునిగా చల్లా నాగార్జున రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బాశెట్టి వెంకటేశ్వర్లు, కోశాధికారిగా మచ్చిక వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. నగరంలోని రంగశాయిపేటలో గల విజ్ డమ్ హైస్కూల్ లో జిల్లా అధ్యక్షుడు చల్లా నాగార్జున రెడ్డి అధ్యక్షతన ఆదివారం సాయంత్రం వడుప్సా వరంగల్ జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అనంతరం ఎన్నికల పరిశీలకులు ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నెమురుగొమ్ముల రమేష్ రావు సమక్షంలో ఎన్నికల కన్వీనర్ ఎస్ కొమురయ్య, కోకన్వీనర్ పి వెంకట్ రెడ్డి లు 2026 నుండి 28 సంవత్సరానికి గాను ఎన్నికలను నిర్వహించారు. అధ్యక్ష పదవికి 3, ప్రధాన కార్యదర్శి పదవికి 2, కోశాధికారి పదవికి 3 నామినేషన్లు వేశారు. పోలింగ్ జరిగిన తర్వాత పోలైన ఓట్లను లెక్కించగా వెలవడిన ఫలితాలలో నూతన కమిటీకి జిల్లా అధ్యక్షునిగా చల్లా నాగార్జున రెడ్డి (విద్యోదయ హై స్కూల్, నెక్కొండ), ప్రధాన కార్యదర్శిగా బాషెట్టి వెంకటేశ్వర్లు (సన్ రైజ్ గ్రామర్ స్కూల్, వరంగల్), కోశాధికారిగా మచ్చిక వెంకటేశ్వర్లు (శ్రీ రత్న విద్యాలయం,మొండ్రాయి) విజయం సాధించారు. అనంతరం వారిచే ఎన్నికల అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఎన్నికైన నూతన అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారులు మాట్లాడుతూ మాపై నమ్మకముతో మాకు ఓట్లు వేసి గెలిపించిన కరస్పాండెంట్లకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా గెలుపొందిన నూతన కమిటీ పిఎస్టీలకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర నాయకులు భూపాల్ రావు,సమ్మిరెడ్డి,ఎంక్యూఏ బేగ్ కమలాకర్ రావు,జిల్లా నాయకులు చంద్రారెడ్డి, రాంపెల్లి రవి, సూర్యనారాయణ, రాజేందర్,రాధాకృష్ణ, అశోక్,డివిజన్ అధ్యక్షులు పాశికంటి రమేష్, సింగారపు రాజు,ఎర్రబెల్లి హరి కుమార్,వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 120 మంది కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

వరంగల్ సిటి మే4 ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ పరిధిలోని బొల్లికుంట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఇల్లందుల బిక్షపతి అనారోగ్యంతో ఇటీవల మృతిచెందారు.ఈ నేపథ్యంలో సోమవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి లు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా బిక్షపతి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని, కుటుంబ సభ్యులను ఓదార్చారు.అనంతరం బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కందిక సమ్మయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. సమ్మయ్య ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొన్నారు.కార్యకర్తలకు అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా బీజేపీ విజయకేతనం

## వర్ధన్నపేటలో కాషాయ శ్రేణుల సంబరాలు

వర్ధన్నపేట/మే 4 ప్రభాత వార్త



ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ అద్భుత విజయాన్ని నమోదు చేయడంపై వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. అస్సాం, పశ్చిమ బెంగాల్, పుదుచ్చేరి రాష్ట్రాల్లో బీజేపీ సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేస్తుండటంతో కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ సమర్థవంతమైన నాయకత్వం, పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సారథ్యంలో దేశం ప్రగతి పథంలో పయనిస్తోందని, ఈ ఫలితాలే దానికి నిదర్శనమని కొనియాడారు. ఈ వేడుకల్లో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు అడుప రాజు, జిల్లా కార్యదర్శి రాయపురం కుమారస్వామి, నాయకులు సుంకరి బాబు, సంపత్, బీజేవైఎం మండల అధ్యక్షుడు పెండోట పవన్ (మహంత్), సుల్తాన్ రాజు, కుమార్ రాజా పట్టణ నాయకులు పెద్దూరి రాజుకుమార్, మల్లెపాక అనిల్, దేవేందర్ రావు, శ్రీరాముల రాజు , జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు నాంపెల్లి యాకయ్య, ఇల్లంద 13వ వార్డు మెంబర్ చీపురు వెంకటస్వామి, దూడయ్య, కొట్టూరి రవి తదితరులు పాల్గొన్నారు.

## గౌడ కులస్తులంతా ఐక్యంగా ఉండాలి

**గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పల్లె లక్ష్మణరావు గౌడ్.**

**రేణుక ఎల్లమ్మ తల్లి ఐదో వార్షికోత్సవ నికి హాజరు**

. చిట్యాల, మే 4 ప్రభాతవార్త;

గౌడ కులస్తులంతా ఐకమత్యంగా ఉంటూ సమస్యల సాధనకు కృషి చేయాలని గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పల్లె లక్ష ్మణరావు గౌడ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో జరుగుతున్న 5 వ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై రేణుక ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన కుల దైవం రేణుక ఎల్లమ్మ తల్లి దీవెనలు గౌడ కుటుంబాలపై ఉండాలని ఆకాంక్షి ంచారు. కాంగ్రెస్ ప్రభుత్వం గౌడ కులస్తులపై సానుకూలంగా ఉన్నట్లు చెప్పారు. ఇప్పటికే హైదరాబాదులో మూడు గౌడ హాస్టళ్ళు నడిపిస్తున్నామని నిరుపేద విద్యార్థులకు సగం డబ్బులకే హాస్టల్ వసతి కల్పిస్తున్నట్లు స్పష్టం చేశారు. యాదగిరి లో గౌడల కొరకు మూడు కోట్లతో గౌడ సత్రాన్ని నిర్మించామని , కొమురవెల్లి లో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో గౌడ సత్రం నిర్మించడం జరుగుతుందని తెలియజేశారు . ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడిన బాధితులకు చెల్లించే ఎక్స్ గ్రేసియా గురించి ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి తో చర్చిస్తున్నామని అన్నారు. ఇక్కడ జరుగుతున్న వార్షికోత్సవంలో గౌడ కులస్తుల ఐక్యత కనిపించిందని, భవిష్యత్తులో ఇలాగే కొనసాగాంచాలని సూచించారు. తనను ఆహ్వానించిన ప్రతి ఒక్క గౌడ అన్నలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు గౌడ్ తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, గౌరవ అధ్యక్షుడు ఏరుకొండ సంపత్ కుమార్ గౌడ్ , రాష్ట్ర ఉపాధ్యక్షుడు పట్టాపురం ఏకాంతం గౌడ్ , మాజీ జెడ్పిటిసి కంకటి రాజవీర్ గౌడ్ , తెలంగాణ గౌడ సంఘం జిల్లా కార్యదర్శి మామిండ్ల శ్రీనివాస్ గౌడ్ ,జిల్లా ఉపాధ్యక్షులు తదుక సుధాకర్ గౌడ్ ,బుర్ర రమేష్ గౌడ్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు శ్రీపతి గోపి గౌడ్ ,పెరుమాండ్ల తిరుపతి గౌడ్, జిల్లా నాయకులు ముత్యాల రాజబాబు, గౌడ్, జిల్లా నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ , గట్టు రమేష్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జనగాం వెంకటేశ్వర్లు గౌడ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి చెక్కర్ల శ్రీనివాస్ గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు జేరి పోతుల వెంకన్న గౌడ్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గడ్డరాజుగౌడ్, జనగాం జిల్లా అధ్యక్షులు తోటకూరి శ్రీనివాస్ గౌడ్, ములుగు జిల్లా అధ్యక్షులుచిట్యాల సొసైటీ అధ్యక్షులు బుర్ర లక్ష ్మణ్ గౌడ్ , సొసైటీ ఉపాధ్యక్షులు పెరుమాండ్ల రాజు గౌడ్ , డైరెక్టర్లుఉపసర్పచ్ బుర్ర వెంకటేశం గౌడ్ ,మాజీ ఎంపీటీసీ గుర్రం సునీత తిరుపతి గౌడ్, మాజీ అధ్యక్షుడుబుర్ర శ్రీధర్ గౌడ్,జి ల్లా,నాయకులు పెరుమాండ్ల రవీందర్ గౌడ్ , గౌడ కులస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి చిన్ననాటి మిత్రులు అండగా

మంగపేట మే4, ప్రభాతవార్త.



మంగపేట మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన ల్యాగల భూపాల్ రెడ్డి(41) ఇటీవలే ఏటూరునాగారం లో ఇటుకల తయారీ కేంద్రంలో పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి గత కొన్ని రోజుల క్రితం మృతిచేందాడు. ఈ విషయం తెలిసుకున్న తనతో కలిసి పదో తరగతి 20002001 సంవత్సరంలో కమలాపురం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో కలిసి చదువుకున్న మిత్రుడి కుటుంబానికి అండగా ఉండాలని స్నేహితుని కుటుంబానికి పూర్వ విద్యార్థులు చిన్ననాటి మిత్రులు భూపాల్ రెడ్డి కుటుంబానికి సోమవారం రూపాయలు 33,500, రూపాయల ఆర్థిక సహాయాన్ని అతని కూతురు పేరు మీద ఫిక్సడ్ డిపాజిట్ చేసి ఆయన భార్యకు అందజేశారు. భూపాల్ రెడ్డి కుటుంబ సభ్యులకు భవిష్యత్తులో అండగా ఉంటామని స్నేహితులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారి చిన్న నాటి స్నేహితుడు భూపాల్ రెడ్డి జ్ఞాపకాలను కుటుంబ సభ్యులతో కలిసి పంచుకున్నారు. భూపాల్ రెడ్డి మృతి పట్ల స్పందించి రూపాయలు 33,500 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన మిత్రులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో గూడూరు రంజిత్ ఈర్ల రాజేష్, ఆళ్ల సుధాకర్, చంద్రమోళి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రామిక శక్తి అవార్డు గ్రహీతలకు మంత్రి సీతక్క సత్కారం

**నేతలు రామచంద్రయ్య, వేణుకు అభినందనల వెల్లువ.**



**గోవిందరావుపేట ప్రభాతవార్త.**అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో శ్రామిక శక్తి అవార్డులు అందుకున్న గోవిందరావుపేట మండల విద్యుత్ శాఖ కార్మిక నాయకులను రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క సోమవారం ఘనంగా సత్కరించారు. ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్మిక శాఖ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. మేడే రోజున గాంధీభవన్‌లో శ్రామిక శక్తి అవార్డులు అందుకున్న టి ఎస్ ఈ ఈ యు,ఐ ఎన్ టి యు సి 327 కార్మిక నాయకులు రామచంద్రయ్య, వేణులను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న నాయకులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి గౌరవించడం హర్షణీయమన్నారు. కార్మిక సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, వారి సమస్యల పరిష్కారానికి అన్ని విధాలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ అవార్డు మా బాధ్యతను మరింత పెంచింది. కార్మికుల సంక్షేమం కోసం ఇకపై మరింత కష్టపడతాం" అని అవార్డు గ్రహీతలు రామచంద్రయ్య, వేణు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు,ఐఎన్ టి యుసి, టిఎస్ ఈఈయు ప్రతినిధులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పే దింటి ఆణిముత్యం నాగలక్ష్మీ

**పేదరికం చదువుకు అడ్డు కాదని లక్ష్యం ఉంటే ఏదైనా సాధించవచ్చు**

**అని నిరూపపేదరికాన్ని జయించి ఎంబిబిఎస్ పూర్తి**




**ప్రభాతవార్త ఏ టూర్ నాగారం మే 4:** పేదరికం చదువుకు అడ్డు కాదని, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అనే లక్ష్యంతో మారుమూల ప్రాంతానికి చెందిన పేదింటి ఆణిముత్యం గాదె నాగలక్ష్మి హైదరాబాదులోని మహేశ్వర మెడికల్ కాలేజీ లో 202021విద్యా సంవత్సరం లో ఎంబీబీఎస్ సీటు సాధించి, ఎంబీబీఎస్ పూర్తి చేసి సోమవారం గ్రాడ్యుయేషన్ పట్టా అందుకోవడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు . ఏటూరునాగారం గ్రామానికి చెందిన గాదె శ్రీదేవి ఆదినారాయణల కుమార్తె గాదె నాగలక్ష్మి నీట్ లో 597 మార్కులు తెచ్చుకొని ఆల్ ఇండియా లో 95064 ర్యాంకు సాధించింది. ఖమ్మం శ్రీ చైతన్య కళాశాలలో ఇంటర్ లో 985 మార్కులు సాధించారు. నాగలక్ష్మి అమ్మమ్మ గారి ఊరైన ఏడూళ్లబయ్యారంలో ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్యను అభ్యసించి , ఆ తర్వాత వివిధ ప్రైవేట్ పాఠశాలల్లో చదివి. ఖమ్మం శ్రీ చైతన్య కళాశాలలో ఇంటర్ పూర్తి చేసింది. పేదరికంలో ఉండి, తండ్రి మతిస్థిమితం కోల్పోయి ఉన్నపప్పటికీ తల్లి శ్రీదేవి ప్రోత్సాహంతో పేదరికంతో నిరుత్సాహపడకుండా ,పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునే లక్ష్యంతో ఎంబీబీఎస్ పూర్తి చేసేసింది ఈమేరకు నాగలక్ష్మి మాట్లాడుతూ మా నాన్న మానసిక స్థితి బాగా లేకున్నా, మా అమ్మ శ్రీదేవి అన్ని తానై నా వెన్నంటే ఉండి ప్రోత్సహించడంతో తాను ఈరోజు ఎంబీబీఎస్ పూర్తి చేయగలిగానని, మారుమూల ప్రాంతంలో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ కర్తవ్యం అని , పోస్ట్ గ్రాడ్యుయేషన్ తన లక్ష్యమని నాగలక్ష్మి తెలిపారు. తన కుమార్తె మెడిసిన్ పూర్తి చేసుకోవడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

**పసర ఎస్.ఐ. తాజుద్దీన్**



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** మండలంలోని పసర గ్రామంలో సోమవారం ఉదయం పోలీసులు స్నైపర్ డాగ్ సహాయంతో ముమ్మర తనిఖీలు చేపట్టారు. జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకే ఐపీఎస్ ఆదేశాల మేరకు, డీఎస్పీ రవీందర్ సూచనలతో పసర సీఐ దయాకర్ పర్యవేక్షణలో ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. కిరాణా షాపులు, మెడికల్ షాపులు, హోటళ్లతో పాటు ఇతర వ్యాపార సముదాయాలను ప్రత్యేక శిక్షణ పొందిన స్నైపర్ డాగ్ సహాయంతో క్షుణ్ణంగా సోదా చేశారు. నిషేధిత గుట్కాలు, సిగరెట్లు, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల విక్రయం జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని వ్యాపారులకు గట్టిగా సూచించారు. గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై తాజుద్దీన్ హెచ్చరించారు. ప్రజల సహకారంతోనే నేరాలను అరికట్టగలం. మీ అప్రమత్తతే సమాజ భద్రతకు బలం అని పోలీసులు పేర్కొన్నారు. ఈ తనిఖీలతో గ్రామంలో భద్రతా చర్యలు మరింత బలోపేతం అవుతాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యత

**ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**



**చిట్యాల రూరల్, మే 4, ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యతనిస్తున్నామని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం క్యాంప్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల పర్యటన సందర్భంగా ప్రజలు అందజేసిన వినతిపత్రాలను పరిశీలించి, సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యలకు సత్వర పరిష్కారం చూపి బాధితులకు న్యాయం చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య ప్రజలకు న్యాయం జరిగేలా చూడటమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. ఏ సమస్యనైనా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించి పరిష్కారం చూపేలా అధికారులు కట్టుబడి పనిచేయాలని సూచించారు.

## నకిలీ విత్తనాలు, ఎరువుల దుర్వినియోగం అరికట్టేందుకు కమిటీలు

**జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రావణ్ కుమార్**



**చిట్యాల రూరల్, మే 4, ప్రభాతవార్త :**నకిలీ విత్తనాలు, ఎరువుల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు గ్రామస్థాయిలో నిఘా కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రావణ్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం చిట్యాల మండలం లోని చిన్నకాపర్తి గ్రామంలో నిర్వహించిన రైతు వారం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా గ్రామంలోని రైతువేదిక సమీపంలో ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే సీజన్ నుండి నకిలీ విత్తనాలు, ఎరువుల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు నిఘా కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కమిటీల్లో గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ముగ్గురు అభ్యుదయ రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారి సభ్యులుగా ఉంటారని చెప్పారు. రైతుల అవసరాలు, సమస్యలను సంబంధిత అధికారులకు చేరవేసే బాధ్యత వీరిపై ఉంటుందని వివరించారు. ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయించినా, ఎరువులను అధికంగా వినియోగించినా వెంటనే అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ సీజన్ నుండి ప్రతి రైతు పొలంలో మట్టి నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపించి రిపోర్టులు అందజేస్తామని తెలిపారు. రైతులు ఆ రిపోర్టుల ఆధారంగానే ఎరువులను వినియోగించాలని సూచించారు. అలాగే వరి పంటపై ఆధారపడటం తగ్గించి ఇతర పంటలపై దృష్టి సారించాలని, పచ్చిరొట్ట ఎరువుల వినియోగంతో భూమి సారాన్ని పెంచుకోవాలని సూచించారు. మండలంలోని రైతులందరికీ పచ్చిరొట్ట ఎరువులు అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చిన్నకాపర్తి సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్, ఇఫ్కో ఎరువుల ప్రతినిధి వెంకటేష్, మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు, వ్యవసాయ విస్తరణ అధికారి వాసుదేవరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## పదవితో బాధ్యతలు మరింత పెరిగాయి

**నడికుడ,మే 04(ప్రభత వార్త):**



జిల్లా కాంగ్రెస్ కమిటీలో ప్రధాన కార్యదర్శిగా నియమించడంపై డీసీసీ ప్రధాన కార్యదర్శి బుర్ర దేవేందర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇనగాల వెంకటరామిరెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు కష్టపడి పనిచేసే నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇస్తుందని పేర్కొన్నారు. పార్టీ బలోపేతం కోసం నిబద్ధతతో పనిచేసిన వారిని ప్రోత్సహించే సంప్రదాయం కాంగ్రెస్‌కే సాధ్యమని అన్నారు. తనకు అప్పగించిన ఈ బాధ్యతను గౌరవంగా స్వీకరిస్తూ పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని స్పష్టం చేశారు.జిల్లాలో కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ వేదికగా నిరంతరం పోరాడతానని తెలిపారు. పార్టీ ఆశయాలు, సంక్షేమ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎల్లప్పుడూ తనకు అండగా నిలిచారని, వారి సహకారంతోనే ఈ స్థాయికి చేరుకున్నానని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో అందరినీ కలుపుకొని పార్టీ విజయానికి కృషి చేస్తానని బుర్ర దేవేందర్ గౌడ్ తెలిపారు.

## బోరింగ్ మరమ్మత్తులు

**ఆత్మకూరు ప్రభాత వార్త మే 4**



మండలంలోని నీరుకుళ్ళ గ్రామంలో రెండో వార్డులో తాగునీటి కొరత నెలకొంది. నీటి కోసం గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతుండగా, ఈ సమస్యను సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన సర్పంచ్ నీరజ శ్రీనివాస్ గౌడ్ వెంటనే చర్యలు తీసుకుని బోరింగ్‌కు మరమ్మత్తులు చేయించారు. ఎండాకాలంలో నీటి అవసరం అధికంగా ఉండటంతో అత్యవసరంగా పనులు పూర్తి చేయించి నీటి సరఫరాను పునరుద్ధరించారు

## ఉపాధి కూలీలకు ప్రతిరోజూ మజ్జిగ పంపిణీ

**కధర్మసాగర్, మే 4 (ప్రభాతవార్త):**

మండుటెండల్లో కష్టపడి పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు ఉపశమనం కలిగించేందుకు ముప్పారం గ్రామపంచాయతీ వినూత్న చర్యలు చేపట్టింది.గ్రామ సర్పంచ్ గుంటిపల్లి రేణుక ఆధ్వర్యంలో కూలీలకు ప్రతిరోజూ చల్లటి మజ్జిగ పంపిణీ చేస్తున్నారు.గ్రామపంచాయతీ పాలకవర్గం తీసుకున్న నిర్ణయం మేరకు, పని దినాల్లో ఉపాధి కూలీలందరికీ మజ్జిగ అందజేస్తున్నారు. సోమవారం గ్రామంలోని ఉపాధి హామీ పనుల ప్రదేశాన్ని సందర్శించిన సర్పంచ్ రేణుక సుమారు 100 మంది కూలీలకు చల్లటి మజ్జిగతో పాటు అరటిపండ్లు పంపిణీ చేశారు.అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి అక్కడ పనిచేస్తున్న కూలీలకు కూడా మజ్జిగ, అరటిపండ్లు అందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రేణుక మాట్లాడుతూ,వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో కూలీలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.ఎండల తీవ్రత ఉన్నప్పటికీ పనిదినాల్లో మస్టర్ సంఖ్య పెరుగుతుండటం గమనార్హమని తెలిపారు. మే నెల ముగిసే వరకు ప్రతిరోజూ కూలీలకు చల్లటి మజ్జిగ పంపిణీ కొనసాగిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాళ్లపల్లి కుమారస్వామి గౌడ్,గ్రామ కార్యదర్శి ఆకారపు సురేష్,వార్డు సభ్యులు సునీత బాలస్వామి, ముంజ కృష్ణవేణి,వేములకొండ యాదగిరి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు



## బీజేపీ విజయం పై ముల్కనూర్ లో బీజేపీ శ్రేణుల సంబరాలు

**భీమదేవరపల్లి: మే 4 (ప్రభాతవార్త)**

మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా లో ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల ఫలితాల్లో తీరిశి, విదీతి కూటమి గెలుపు సంబరాలు భీమదేవరపల్లి బిజెపి మండల అధ్యక్షులు శ్రీ రామోజీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో అధికారం చేపట్టడంతో పాటు, అస్సాం , పుదుచ్చేరి రాష్ట్రాలలో అధికారాన్ని సాధించడం పై భాజపా నాయకులు, కార్యకర్తలు ప్రజలకు మిఠాయిలు పంచి, బాణాసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు బీజేపీ నాయకులు తెలంగాణలో రాబోయే రోజుల్లో బిజెపి అధికారం రావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, చిదురాల రమేష్, సర్పంచులు మాచర్ల కుమారస్వామి, బోయిన మహేష్, మండల రజిని మహేష్ ,జిల్లా నాయకులు ఊస కోయిల కిషన్, దొంగల వేణు, దొంగల రాణా ప్రతాప్, బొజ్జపురి పృథ్వీరాజ్, అయిత సాయి తేజ, కంకల సదానందం, పయ్యావుల రాజు, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర ప్రభుత్వ విప్

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

: సిరిసిల్ల పట్టణానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు కుటుంబ సభ్యులు ఇటీవల హైదరాబాద్ ఓఆర్ఆర్ పై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా సోమవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు బొల్లి రాజు, బొల్లి రామ్మోహన్ లను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు . వీరి వెంట జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, నాయకులు బొప్ప దేవయ్య, నాయకులు తదితరులు ఉన్నారు

## గోశాలకు వరి గడ్డి కట్టల వితరణ

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని శ్రీకృష్ణ గోశాలకు రైతులు వరి గడ్డి కట్టలు అందించినట్లు ట్రస్ట్ చైర్మన్ హరికృష్ణారెడ్డి సోమవారం తెలిపారు.అనంతారం గ్రామానికి చెందిన జక్కుల స్వామి 30 గడ్డి కట్టలు,వెంకట్రావుపల్లె గ్రామానికి చెందిన మీసాల మీనయ్య 30 కట్టలు,వంతడుపుల గ్రామానికి చెందిన చింతలపల్లి రాజిరెడ్డి 50 కట్టలు,హన్మాండ్ల చెలుమా రెడ్డి 32 గడ్డి కట్టల పశుగ్రాసాన్ని స్వంత ఖర్చులతో గోశాలకు తీసుకురావడం జరిగిందన్నారు.నారెడ్డి మహేందర్ రెడ్డి ట్రస్ట్ సభ్యులు ఉన్నారు.

## మండలములో రైతు వారోత్సవాలు



**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండల కేంద్రముతో పాటు వల్లం పట్ల,రే పాక,గాలిపల్లి,పెద్దలింగాపూర్,పొత్తూరు,దాచారం క్లస్టర్ గ్రామాల రైతు వేదికల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం రైతు వారోత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ప్రవీణ్ మాట్లాడుతూ సాంకేతిక అవగాహన,భూసార పరీక్షలు,ఎరువుల యాజమాన్యం,పచ్చి రొట్ట ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు.ఖర్చు తగ్గింపు,సాగులో పెట్టుబడి తగ్గించి, దిగుబడి పెంచే పద్ధతులను వివరించారు.నాణ్యమైన విత్తనాల ఎంపిక మరియు వివిధ రకాల వరి వంగడాల గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు,వార్డు సభ్యులు,వ్యవసాయ అధికారి ప్రవీణ్, వ్యవసాయ విస్తరణ అధికారులు,ఉద్యాన అధికారి,ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్,సాయిల్ వాలంటీర్స్ స్థానిక ప్రజాప్రతినిధులు, మరియు రైతులు పాల్గొన్నారు

## పదిలో పాసైన విద్యార్థులకు సన్మానం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలములోని పెద్దలింగాపూర్ పాఠశాల విద్యార్థులు పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించగా సర్పంచ్ గన్నెర వసంత నర్సయ్య సోమవారం విద్యార్థులను సన్మానించారు.ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మరియు గ్రామానికి మంచి పేరు తీసుకురావడం గర్వంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలోవిద్యా కమిటీ చైర్మన్ కొట్టె రజిత,ప్రధానోపాధ్యాయులు బోయిని తిరుపతి,వార్డు సభ్యులు బండారి రాని రవి,లింగంపల్లి అనిల్ కుమార్,ఉపాధ్యాయులు కొమ్ము రమేష్,జగన్మోహన్ రెడ్డి,మంద పద్మలత, కొండ రమేష్,జోగుల పూర్ణిమ పాల్గొన్నారు

## బీజేపీ గెలుపుతో కార్యకర్తల సంబరాలు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



దేశములోని పలు రాష్ట్రాల్లో జరిగిన ఉప ఎన్నికల్లో బీజేపీ విజయాన్ని సాధించడముతో నాయకులు, కార్యకర్తలు సోమవారం సంబరాలు జరుపుకున్నారు.మండల కేంద్రములోని బస్ స్టాండ్ ఆవరణలో బాణా సంచా కాల్చారు.మండల అధ్యక్షులు అనిల్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బీజేపీ మరిన్ని రాష్ట్రాల్లో అధికారం చేపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్,సాయ గౌడ్,స్వామి,మల్లేశం,మహేష్,చంద్రం తదితరులు ఉన్నారు

## 30 నెలలైనా ఏ ఒక్క పథకం అమలు కాలేదు



**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 30 నెలలు అయినా ఏ ఒక్క సంక్షేమ పథకం అమలు చేయలేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు . పదో వార్డు కౌన్సిలర్ బోలగం వైష్ణవి నాగరాజ్ సోమవారం తెలంగాణ భవన్ లో కేటీఆర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు 420 హామీలు ఇచ్చిండు కానీ ఏ ఒక్క పథకం అమలు చేయడం లేదని అన్నారు.గ్రామాలలో రేవంత్ రెడ్డి చేయబట్టి అత్తా కోడళ్ళ పంచాయతీ మొదలైంది అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి కాకముందు సిరిసిల్లలో భూముల ధర ఎంత ఉండే, కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత విలువ ఎలా ఉంది మీకు తెలుసన్నారు.100 రోజులలో ఆరు గ్యారెంటీలు ఏమైందన్నారు.రైతులకు ఈ రోజు వరకు రైతుబంధు ఇవ్వలేదన్నారు. కెసిఆర్ సిరిసిల్లను జిల్లాను చేశాడన్నారు.సిరిసిల్ల ప్రాంతంలో మిడ్ మానేరు ద్వారా భూగర్భ జలాలను పెంచి సస్యశ్యామలం చేశామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంకు క్యాన్సర్, ఎయిడ్స్ పేషెంట్ లా ఉందన్నారు .రాష్ట్రంలో ఒక్క వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించలేదన్నారు. జొన్నలు, వరి ఏది కొనడం లేదన్నారు.రైతులు రోడ్లపై కుప్పలు పోసుకుని ఎదురు చూస్తున్నారు అన్నారు.రాష్ట్రంలో పంటలు కొనడం లేదు మద్దతు ధర ఇవ్వడం లేదు అన్నారు . యూరియా కూడా అందించడం లేదు, కరెంటు కూడా అందడం లేదు అన్నారు.రెండున్నర ఏళ్లుగా రైతులను రాసి రంపాన పెడుతున్నారు .12000 ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. పోలీసులు, వ్యవసాయ అధికారులు ఎవరూ పనిచేయడం లేదు రేవంత్ రెడ్డి హైదరాబాదులో దోచుకుంటున్నాడు,అధికారులు మనలను దోచుకుంటున్నారు .మళ్లీ తిరిగి కెసిఆర్ వస్తేనే మన బతుకులు బాగుపడతాయన్నారు. బీసీ, ఎస్సీ, మైనార్టీ లతోపాటు మహిళలను మోసం చేశారని పేర్కొన్నారు. కరీంనగర్ లో జువెలరీ షాపులో దుండగులు కాల్పులు జరిపి దొంగతనాలు చేసిన పోలీసులు పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వ శాఖ కూడా సరిగా పనిచేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ జెడ్పి చైర్ పర్సన్ తుల ఉమా, రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, కొండూరి రవీందర్, జిందం చక్రపాణి, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, వైస్ చైర్మన్ దార్ల సందీప్, కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు